

యశ్వంత్ మహేంద్ర కుమార్ (ఫైల్)

బతకడం ఇష్టంలేకే చనిపోతున్నా..


భవిష్యత్తులో రోగులకు ధైర్యం చెప్పాల్సిన వాడే మానసికంగా కుంగిపోయాడు.. ఎందరో బతుకులకు భరోసా ఇవ్వాల్సిన వాడే పరీక్షలకు భయపడ్డాడు. ప్రాణం పోయాల్సిన వాడే.. ఊపిరి తీసుకున్నాడు. నేనున్నానంటూ ఆశాకిరణం కావాల్సిన వాడు నిరాశతో నీరుగారిపోయాడు. అనంతపురం వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థి జి. యశ్వంత్ మహేంద్ర కుమార్ గురువారం ఉదయం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ప్రపంచంలో బతకడం ఇష్టం లేకనే చనిపోతున్నానని, నా చావుకు ఎవరూ బాధ్యులు కారని సూసైడ్ నోట్ రాసి పెట్టాడు. పరీక్ష సరిగా రాయలేదని మానసిక ఒత్తిడికి గురై.. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చాడు. ప్రజలకు వైద్య సేవలందిస్తాడని ఆశించిన కన్నవారి కలలను తుడిచేశాడు.

7లో

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16 అనంతపురం

శుక్రవారం 18 ఆగస్టు 2017

కోనసీమ కాదు.. రాయలసీమే

వర్షాభావంతో ఎటు చూసినా బీడుభూములే కనిపించేవి. అడుగంటిన భూగర్భ జలాలతో బావులు, బోర్లు ఎండిపోయాయి. తాగునీటి కోసం కూడా గ్రామస్థులు తల్లడిల్లుతున్న పరిస్థితి. వర్షం కోసం ఆకాశం వైపు చూసి చూసి విసిగిపోయిన రైతన్న వలసబాట పట్టడానికి సిద్ధంగా ఉన్న సందర్భమది. కరువు కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న రైతు ముగింటకు కలలో కూడా ఊహించని రీతిలో జలం వచ్చి చేరింది. పారుతున్న నీటిని చూసి, ఉబికి వస్తున్న గంగమ్మను చూసి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మూడున్నర దశాబ్దాలుగా నిండని చెరువు, నిండుకుండలా నీటితో తొణికిసలాడింది. కృష్ణమ్మ పరవళ్లతో చెరువు నిండి, మరవ పారడంతో పండుగ చేసుకుంది చెన్నేకొత్తపల్లి మండలం లోని పులేటిపల్లి గ్రామం.



బోరు బావి నుంచి దూకుతున్న నీరు..



కళకళలాడుతున్న వరి పైరు

పచ్చాని రంగేసినట్టు!

కృష్ణమ్మ వచ్చింది.. కన్నీళ్లు తుడిచింది.. హంద్రీనీవా నీటితో మారిన పల్లెల రూపురేఖలు.. అమాంతం పెరిగిన భూగర్భ జలాలు.. 15 ఏళ్లుగా ఎండిన బావులు సైతం నీటితో తొణికిసలాడుతున్న వైనం.. 100కిపైగా ఎకరాల్లో పంటల సాగు.. కూలీలకు చేతినిండా పని.. 35 ఏళ్ల తరువాత పులేటిపల్లి చెరువుకు జలకళ

సెంటర్‌స్ప్రెడ్‌లో

ప్రత్యామ్నాయ విత్తన

పంపిణీ వాయిదా!

- ప్రత్యేక యాప్ తయారుకాకపోవడమే కారణం
- కలెక్టర్ స్పందిస్తేనే కొలిక్కి వచ్చే అవకాశం

6

ఇదేనా అప్రమత్తం..?

అగ్నిమాపక అధికారుల డెమో విఫలం..



మంటలార్పేలోపే నమూనా కొట్టం బూడిదైన వైనం

ఉన్నతాధికారి మెప్పు కోసం డెమో డ్రామా..

అధికారుల తీరుపై విమర్శలు


క్షేత్రస్థాయిలో ఇలా అయితే ఎలా..?

6

చీకటిమయం

బుక్కపట్నం మండలం గసికవారిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ట్రాన్స్‌ఫార్మర్ కోసం మూడేళ్ల క్రితం దరఖాస్తు చేసుకున్నారు. ఏడాది క్రితం ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేశారు. ఆరు నెలల క్రితం పోల్స్ ఇచ్చారు. వైరు, ఇతర సామగ్రి సరఫరా చేయడంలో ఇప్పటికీ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తూనే ఉన్నారు. ఏఈ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా వారు ఏమాత్రం స్పందించడం లేదు. దీంతో తాము సాగు చేసిన పంటలు వాడిపోతున్నాయని ఆ గ్రామ రైతులు వాపోతున్నారు.

అనంతపురం నగర శివారులోని బాలాజీ నగర్‌లో నివాసముంటున్న ఓ ఉపాధ్యాయుడు తన ఇల్లు నిర్మాణ దశలో ఉన్నప్పుడు ఎలక్ట్రికల్ పోల్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. రూ. 3 వేలు డీడీ కూడా తీశాడు. ఇదంతా జరిగి ఆరేళ్లకుపైనే అయింది. అయినా సంబంధిత అధికారులు పోల్ ఏర్పాటు చేయలేదు. వారికి ఆయన ఫోన్ చేయడం.. కార్యాలయానికి వెళ్లిరావడం జరుగుతూనే ఉంది.



వినియోగదారుల సమస్యలపై దృష్టి ఏదీ..?

అటకెక్కిన పరిష్కార వేదిక

8 నెలలుగా ఇదే పరిస్థితి

పట్టించుకోని విద్యుత్ ఉన్నతాధికారులు

వివరాలు 12లో

కరువు భత్యంతో ఉద్యోగులకు ఊరట

ఉద్యోగపర్వం

రాయదుర్గం: ధరల సూచికకు అనుగుణంగా ఉద్యోగులకు అదనపు భత్యం అం దించడమే డియర్‌నెస్ అలవెన్స్(డీఏ). కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు సార్లు వివిధ నిత్యావసర వస్తువులు, ధాన్యం ధరలను సమీక్షించి ఉద్యోగులపై అదనపు భారం పడకుండా భత్యాన్ని డీఏల రూపంలో అందజేస్తుంది. కేంద్ర విధానాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా డీఏలు ప్రకటిస్తుంది. ఈ మేరకు ఇటీవల 2016 జూలై 1 నుంచి 3.668 శాతం మేరకు కరువు భత్యం పెంచుతూ మంత్రివర్గం తీర్మానించింది. ఇప్పటివరకు 18.34 శాతం డీఏ తీసుకుంటున్న ఉద్యోగులు ఇకనుంచి 22.008 శాతం తీసుకోనున్నారు. దీనివల్ల ఒక్కొక్క ఉద్యోగికీ వారి వేతనాన్ని బట్టి కనిష్ఠంగా రూ. 551 నుంచి గరిష్ఠంగా రూ. 4,251 వరకు లబ్ధి చేకూరనుంది. పెరిగిన ధరల నేపథ్యంలో ఈ పెంపుదల ఉద్యోగులకు కొంత ఊరట కలిగించే అంశం. దీనికి సంబంధించిన జీవో నెం 140ని ఈనెల 11న ప్రభుత్వం విడుదల చేయడం హర్షణీయం. సెప్టెంబర్ నెలలో డీఏని కలిపి వేతనం తీసుకునే విధంగా ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. 14 నెలల ప్రావిడెంట్ ఫండ్ కూడా అక్టోబర్ నెల వేతనంతో పాటు జమ కానుంది. సీపీఎస్ ఉద్యోగులకు నగదుగా అందనుంది.

డీఏ ప్రకటన సంతోషకరం: కెంచె లక్ష్మీనారాయణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, ఏపీఎన్జీవోల సంఘం



రాష్ట్ర ప్రభుత్వం డీఏ ప్రకటించడం ఉద్యోగులకు సంతోషకరం. ధరాఘా తం నుంచి ఉపశమనం పొందేందుకు డీఏ విడుదల ఎంతో ఉపయోగపడుతుంది. జనవరి 17 నుంచి రావాల్సిన మరో డీఏ చెల్లిస్తే ఉద్యోగులకు మరింత ఉపయోగపడుతుంది.

ప్రభుత్వం ప్రకటించిన కరువు భత్యం (డీఏ) - ఉద్యోగుల లబ్ధి వివరాలు

మూల వేతనం రూ.లలో..	లబ్ధినెలకు రూ. లలో..	మూలవేతనం రూ. లలో..	లబ్ధి నెలకు రూ. లలో	మూల వేతనం రూ. లలో	లబ్ధి నెలకు రూ. లలో
15,030	551	15,460	567	15,930	584
16,400	601	16,870	619	17,380	638
17,890	656	18,400	674	18,950	696
19,500	716	20,050	736	20,640	757
21,230	778	21,820	800	22,460	824
23,100	847	23,740	871	24,440	897
25,140	922	25,840	948	26,600	976
27,360	1,003	28,120	1,032	28,940	1,061
29,760	1,092	30,580	1,122	31,460	1,154
32,340	1,186	33,220	1,218	34,170	1,253
35,120	1,288	36,070	1,323	37,100	1,361
38,130	1,399	39,160	1,436	40,270	1,477
41,380	1,518	42,490	1,558	43,680	1,602
44,870	1,646	46,060	1,690	47,330	1,736
48,600	1,783	49,870	1,829	51,230	1,879
52,590	1,929	53,950	1,979	55,410	2,033
56,870	2,086	58,330	2,139	59,890	2,197
61,450	2,254	63,010	2,311	64,670	2,373
66,330	2,433	67,990	2,494	69,750	2,559
71,510	2,623	73,270	2,687	75,150	2,756
77,030	2,826	78,910	2,895	80,930	2,968
82,950	3,043	84,970	3,117	87,130	3,196
89,290	3,275	91,450	3,354	93,780	3,440
96,110	3,525	98,440	3,611	1,00,770	3,696
1,03,290	3,789	1,05,810	3,881	1,08,330	3,973
1,10,850	4,066	1,13,370	4,158	1,15,890	4,251

నిరక్షరాస్యులకు ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సులు కలేనా..?

ఎల్ఎల్ఆర్ మేళాకు కానరాని స్పందన

నేటితో ముగియనున్న దరఖాస్తు గడువు

అనంతపురం టౌన్: నిరక్షరాస్యులైన వాహనదారులకు ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సు పొం దడం కలగానే మిగిలిపోతోంది. ప్రభుత్వ నిబంధనలతో వాహనదారులకు చుక్క లు కనిపిస్తున్నాయి. జిల్లాలో పంటలు పండక, కుటుంబ పరిస్థితులు బాగులేక చాలామంది తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించలేని పరిస్థితుల్లో ఉన్నారు. అలా విద్యకు నోచుకోలేని యువత వేలాది సంఖ్యలో రవాణారంగంపై ఆధారపడి ఆటోలు, కార్లు, లారీల డ్రైవర్లుగా మారి పొట్టపోసుకుంటున్నారు. ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సు పొందడానికి ప్రభుత్వం విధించిన విద్యార్హత నిబంధన వారి కడుపు కొడుతోంది. ప్రస్తుతం రవాణా, పోలీసు శాఖలు సంయుక్తంగా రాష్ట్రమంతటా వాహనతనిఖీలు నిర్వహించి లైసెన్సులు లేనివారిపై కేసులు నమోదు చేస్తున్నాయి. దీంతో ఇన్నేళ్లుగా లైసెన్సు లేకపోయినా ఎలాగోలా డ్రైవర్లుగా బతుకు బండి లాగిస్తూ వచ్చినవారికి ప్రస్తుతం ఆ వృత్తికూడా దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఏదోవిధంగా లైసెన్సు పొందుదామన్నా విద్యార్హత లేనికారణంగా రవాణా అధికారులు వీరి దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. కాగా, కొంత కాలంగా అప్పుడప్పుడూ ఆటో డ్రైవర్లకు మాత్రం విద్యార్హత లేకపోయినా ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సు ఇచ్చేలా ఎల్ఎల్ఆర్ మేళాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే ఇందులోనూ ఓ తిరకాసు పెట్టారు. నాన్‌ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సు పొంది ఏడాదికిపైగా అనుభవమున్నవారికి మాత్రమే అనుమతి ఇస్తున్నారు. ఇక ఆటోడ్రైవర్లకు మాత్రమే విద్యార్హత మినహాయింపు ఇచ్చి ట్రాన్స్‌పోర్ట్ లైసెన్సులు ఇస్తుంటే తమలాంటివారి పరిస్థితేమిటని కారు, లారీ, ఇతర పెద్దవాహనాల డ్రైవర్లు ప్రశ్నిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 8వేలకు పైగా ఆటోలుండగా వారిలో 2వేల మందికి మాత్రమే లైసెన్సులుండేవి. 4నెలల క్రితం రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్ఎల్ఆర్ మేళాలో రోజుకు 150 నుంచి 300 మంది వరకు వచ్చి సుమారు 3వేల మంది నాన్‌ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ పొం దారు. ప్రస్తుతం ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ పొం దాలన్నా ఇంకా ఏడాది కాలేదు కాబట్టి వీరంతా కూడా అనర్హులే. ఈ కారణంగా ఈనెల 16 నుంచి రెండవ విడత నిర్వహిస్తున్న ఎల్ఎల్ఆర్ మేళా కు స్పందన కనిపించడం లేదు. రోజు కు 10కి మించి దరఖాస్తులు రాకపోవడమే ఇందుకు నిదర్శనం. శుక్రవారంతో మేళా ముగియనుంది. ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని రకాల ట్రాన్స్‌పోర్ట్ వాహన డ్రైవర్లకూ ట్రాన్స్‌పోర్ట్ లై సెన్సులు మంజూరు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



వినతులు వస్తున్నాయ్: డాక్టర్ సుందర్ వద్ది, డీటీసీ



ఆటో డ్రైవర్లకు మాత్రమే ట్రాన్స్‌పోర్ట్ లైసెన్స్ ఇచ్చేలా పై అధికారుల ఆదేశాలున్నాయి. ఇతర ట్రాన్స్‌పోర్ట్ వాహన డ్రైవర్లూ విద్యార్హత మినహాయింపుతో ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ ఇవ్వాలని కోరుతున్నారు. డ్రైవర్స్ యూనియన్ల నాయకులు వినతులు చేస్తున్నారు. రాష్ట్ర అధికారుల ఆదేశానుసారం చర్యలు చేపడతాం.

విద్యార్థి గణన సర్వేపై ఎస్పీడీ అసంతృప్తి

అందరి సమాచారం సేకరించాల్సిందే

ఎస్ఎస్ఏ అధికారులకు గుర్రం శ్రీనివాస్ ఆదేశం

అనంతపురం అర్బన్: విద్యార్థి గణన సర్వేపై ఎస్పీడీ గుర్రం శ్రీనివాస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్నిమండలాల్లో సర్వే చాలాపూర్‌గా ఉందన్నారు. గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది విద్యార్థుల సమాచారం సేకరించారు..?, సర్వేలో ఎంతమందిని గుర్తించారు..?, యాప్‌లో ఎంతమేరకు అప్‌లోడ్ చేశా రు..? అని ప్రశ్నించారు. ఇందుకు అలెస్కో బాలమురళి సమాధానమిస్తూ.. జిల్లాలో 88,134 మంది సమాచారం సేకరించాల్సి ఉండగా 33,105 మందిని గుర్తించి ఏపీజీఈఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. మిగిలిన 43,253 మం దిని గుర్తించి.. వారి వివరాలు ప్రొఫార్మాలో పొందుపరిచామన్నారు. ఇంకా 11,776 మంది వివరాలు సేకరించాల్సి ఉందన్నారు. దీనిపై ఎస్పీడీ మాట్లాడుతూ.. అగళి, అమరాపురం, మడకశిర, గుడిబండ, రొళ్ల, కుందుర్పి, పరిగి మం డలాల్లో తక్కువగా సర్వే జరిగిందని, కారణమేమిటని ప్రశ్నించారు. కర్ణాటక సరిహద్దు మండలాలు కావడంవల్ల వలస కూలీలు అధికంగా ఉన్నారని, దీంతో సర్వే ముందుకు సాగడం లేదని ఎస్ఎస్ఏ సిబ్బంది వివరించారు. 'ఈ కథలన్నీ వద్దు.. నిబంధనల ప్రకారం ఎక్కడున్నారో ప్రతి విద్యార్థి సమాచారం సేకరించాల్సిందే'నని ఎస్పీడీ ఆదేశించారు. అలాగే ఎస్ఎస్ఏ ఇతర పథకాల గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. బాధ్యతగా పనిచేయాలని, లేదంటే తగిన శిక్ష అనుభవిస్తారని హెచ్చరించారు. కార్యాలయంలో సెక్టోరల్స్ చెన్నక్రిష్ణారెడ్డి, రవినాయక్, ఆనంద్‌బాబు, గోవింద్‌నాయక్, ఎఫ్ఏఓ విమలాదేవి, అసిస్టెంట్ సెక్టోరల్స్ కిష్టప్ప, ఆనందభాస్కరరెడ్డి, కమలాక్షి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం తెల్లవారుజామున శ్రీసీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులకు ఊంజల సేవ నిర్వహిస్తారు. 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 18 న శుక్రవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు కళ్యాణోత్సవం ఉంటుంది.



మినీ లోకం



నువ్వే నిలువెత్తు బంగారానివి డియర్... నీకు బంగారంతో పనేంటి...!

22న ఐఏబీ సమావేశం

అధికారులందరూ హాజరుకావాలి: కలెక్టర్

అనంతపురం వైద్యం: కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఈనెల 22వ తేదీ ఉద యం 11గంటలకు ఇరిగేషన్ అడ్వజరీ బోర్డు(ఐఏబీ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, ఐఏబీ ఛైర్మన్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో 2017-18 సంవత్సరానికి సంబంధించి తుంగభద్ర ఎగువకాలువ(హెచ్చెల్సీ) ద్వా రా తాగునీటి అవసరాలు, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(సీబీఆర్)కు నీటి విడుదల, మిడ్ పెన్నార్‌డ్యాం(ఎంపీఆర్)నింపడం తదితర అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఆయా విభాగాలకు చెందిన అధికారులందరూ తమకు సంబంధించిన నివేదికలతో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాలు సరఫరా చేయండి

జేడీఏ శ్రీరామమూర్తి

అనంతపురం కలెక్టరేట్: జిల్లాకు ప్రత్యామ్నాయ విత్తనాలు తక్షణమే సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని జేడీఏ శ్రీరామమూర్తి ఆదేశించారు. స్థానిక జేడీఏ కార్యాలయంలోని తన చాంబర్‌లో డీడీఏ శ్రీనివాసులు, ఏడీఏ పీపీ విద్యావతితో కలిసి ఏపీ సీడ్స్ మేనేజర్, పలు విత్తన కంపెనీల ప్రతినిధులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయవిత్తనాలకు ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. ఏడురకాల విత్తనాలను ప్రభు త్వం వందశాతం సబ్సిడీతో అందిస్తోందన్నారు. వాటిని ఏపీసీడ్స్ సరఫరా చే యాలన్నారు. మిగిలిన విత్తనాలను నిర్దేశించిన మండలాలకు ఆయా కంపెనీలు సరఫరా చేసేలా చొరవ చూపాలన్నారు. ఈవిషయంలో నిర్లక్ష్యం చేయకుండా అ ప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ వెంకటేశ్వరప్రసాద్, ఏపీ సీడ్స్ మేనేజర్ రెడ్డెప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఎఫ్ఏఓగా విమలాదేవి బాధ్యతల స్వీకరణ

అనంతపురం అర్బన్: సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్(ఎఫ్ఏఓ)గా విమలాదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ట్రెజరీశాఖ నుంచి ఇటీవల ఆమె ఎఫ్ఏఓగా పదోన్నతి పొందారు. ఎస్ఎస్ఏలో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం ఆమె అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

ఉపాధి పనుల పరిశీలనకు కేంద్ర బృందం రాక

అనంతపురం అర్బన్: జిల్లాలో ఉపాధి హామీ పథకం పనుల పరిశీలనకు కేంద్ర బృందం రానున్నట్లు డ్వామా పీడీ నాగభూషణం గురువారం అధికారికంగా తెలియజేశారు. ఈనెల 21న జిల్లాకు చేరుకుని 24వ తేదీ వరకు నాలుగురోజులపాటు జిల్లాలో ఆ బృందం పర్యటిస్తుందన్నారు. ఉపాధిద్వారా చేపడుతున్న పనులు, లక్ష్యం మేరకు కూలీలకు లబ్ధి చేకూరుతోందా? లేదా..? అనే విషయమై కేంద్రం పరిశీలించనుంది. ప్రస్తుతం జిల్లాలో జరిగిన పనుల వివరాలు తీసుకుని అవి క్షేత్రస్థాయిలో జరిగాయా..? కూలీలకు ఉపాధి లభించిందా..? వేతనాలు సకాలంలో అందిస్తున్నారా? అని బృందం పరిశీలించనుంది. దీంతో జిల్లా యంత్రాంగంలో గుబులు పట్టుకుంది. కూలీలకు అవసరమైన పనులు చూపడం లేదు. అధికారులు నిర్ణయించిన పనులే చూపుతున్నారు. దీనివల్ల కూలీలు పెద్దగా పనులపై ఆసక్తి చూపడం లేదు. ఇంకోవైపు నెలలతరబడి వేతనాలు అందజేయడం లేదు. ఇటీవల ఆరునెలల వేతనాలు అందక కూలీలు రోడ్డెక్కి ఆందోళనలు చేయాల్సి వచ్చింది. ఇంకా రూ.30కోట్లకు పైగా కూలీలకు వేతనాలు చెల్లించలేదు. ఈ పరిస్థితుల్లో కేంద్ర బృందం జిల్లా పర్యటనకు వస్తూండడంతో అధికార యంత్రాంగం అలర్ట్ అయింది. వారిని మెప్పించి పంపించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఏం జరుగుతుందోనని ఉపాధిశాఖలోని సిబ్బంది టెన్షన్ పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

కణేకల్లులో 44.6 మి.మీ. వర్షం



మాల్యంలో కాలనీని ముంచెత్తిన వర్షపు నీరు

కణేకల్లు: కణేకల్లులో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు ఎడతెరపి లేకుండా 44.6 మిల్లీమీటర్ల(మిమీ) వర్షం కురిసింది. దీంతో మండలవ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మాల్యంలోని ఓ కాలనీలోకి వర్షపునీరు భారీగా చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే పారంపాండ్లలోకి, నీటి కుంటల్లోకి, చెక్‌డ్యాముల్లోకి వర్షపు నీరు భారీగా చేరడంతో అవి కళకళలాడుతున్నాయి. వర్షం రాకతో మధ్యస్థ దశలో ఉన్న వేరుశనగ పంట జీవం పోసుకునేందుకు ఆస్కారం ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

24 నుంచి వీఆర్ఏల రాష్ట్రస్థాయి రిలే దీక్షలు

అనంతపురం కలెక్టరేట్: వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24వ తేదీ నుంచి విజయవాడలో రాష్ట్రస్థాయి రిలే దీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దన్న పేర్కొన్నారు. కలెక్టరేట్ సమీపంలోని వీఆర్ఏల భవన్‌లో గురువారం ఆ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దన్న మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో వీఆర్ఏలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణ తరహాలోనే ఏపీలోనూ వీఆర్ఏలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలన్నారు. అర్హులైన వీఆర్ఏలు, నైట్ వాచ్‌మెన్లు, అటెండర్లకు పదోన్నతులు కల్పించాలన్నారు. పదో పీఆర్సీ అమలు చేసి డీఏ రూ.500లు ఇవ్వాలన్నారు. వీఆర్ఏల సమస్యలపై ఈనెల 24 నుంచి సెప్టెంబరు 5 వరకు విజయవాడలో రాష్ట్రస్థాయి రిలే దీక్షలు చేపట్టనున్నామన్నారు. ఒక్కోరోజు ఒక్కో జిల్లాకు చెందిన వీఆర్ఏలు హాజరుకావాలన్నారు. ఈనెల 26న జిల్లాకు చెందిన వీఆర్ఏలు రాష్ట్రస్థాయి రిలే దీక్షలకు హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం రాష్ట్ర నాయకులు బాలకాశీ, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి సుదర్శన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, నాగమణి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు

కంబదూరు: ఆయుర్వేద వైద్యంతో సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చునని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి సి. రాధాకుమారి తెలిపారు. గురువారం స్థానిక పాత ఎస్సీ కాలనీ లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒళ్ల నొప్పులు, జలుబు, దగ్గు, గ్యాస్ట్రిక్ వంటి వాటికి ఉచితంగా మందులను పంపిణీచేశారు. ఇంటి పరిసరాలతో పా టు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే రోగాలను అరికట్టవచ్చ ని వైద్యాధికారిణి సూచించారు. అనంతరం 72మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. ఈ వైద్య శిబిరంలో ఆయుర్వేద కాంపౌండర్ డి. మహేంద్ర బాబు, ఎస్‌సీఎస్ అనుసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో 54 జంటలకు సామూహిక ఉచిత వివాహాలు

వధూవరులను ఆశీర్వదించిన జేసీ పవన్, ఉన్నం మారుతి చౌదరి

కళ్యాణదుర్గం టౌన్: ప్రతిఒక్కరూ తమవంతు సేవా కార్యక్రమాలను చేపట్టాలని, అప్పుడే జన్మకు సార్థకత చేకూరుతుందని ఒలింపిక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేసీ పవన్‌కుమార్, స్థానిక టీడీపీ యువ నేత ఉన్నం మారుతి చౌదరి పేర్కొన్నారు. గురువారం స్థానిక వాల్మీకీ కల్యాణమండపంలో అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ఉచిత వివాహాలకు స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మితో పాటు జేసీ పవన్, మారుతి చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్క ఏస్థాయిలో ఉన్నా సేవా గుణాన్ని అలవర్చుకోవాల్నరు.

చిరు సంపాదన కలిగిన జయప్రకాష్ అమ్మ సేవా సమితిని స్థాపించి ప్రతి ఏడాది ఎన్నో జంటలకు సామూహిక ఉచిత వివాహాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. కరువు పరిస్థితులు దృష్ట్యా పెళ్లిళ్లు అంటేనే భయపడుతున్న తల్లిదండ్రులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో చేయూతను ఇస్తాయన్నారు. సంపాదనలో కొంతభాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించనిప్పుడే సంపదకు పరమార్థం దక్కుతుందని, అలాగని సంపద లేని వ్యక్తులు కూడా సేవచేసే మార్గాలు ఎన్నో రకాలుగా ఉంటాయన్నారు. కరువు కాలంలో 54 జంటలను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చి వారందరి వివాహాలను అంగరంగ వైభవంగా నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నూతన వధూవరులకు పట్టువస్త్రాలు, తాళిబొట్లను అందించి వధూవరులను ఆశీర్వదించారు. అదేవిదంగా వాల్మీకీ కల్యాణమండపంలో సొంత ఖర్చులతో రెండు మరుగుదొడ్లను, రెండు స్నానపు గదులను నిర్మించి ఇచ్చిన జయం పురుషోత్తంను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బీకే గోవిందప్ప, జయం పురుషోత్తం, డీఎన్ మూర్తి, రాధాస్వామి అమ్మ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు తలారి జయప్రకాష్, దాసరి సతీష్, వన్నూరుస్వామి, షెక్షావలి, ఖలీం బాషా, ఎర్రిస్వామి, బోయ లోక తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జేసీ పవన్, సామూహిక వివాహాల్లో ఒక్కటవుతున్న జంటలు

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్ : శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 60, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : లై , **వెంకటేశ్వర** : నేనే రాజు నేను మంత్రి
నూర్‌ముబారక్ : జయజానకి నాయక

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

కంబదూరు: గ్రామీణ తపాలా ఉద్యోగులను రెగ్యులర్ చేయకపోతే తపాలా సేవలను స్తంభింపచేస్తామని గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. గురువారం నాటికి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె రెండో రోజుకు చేరుకుంది. స్థానిక గ్రామీణ తపాలా ఉద్యోగులంతా కార్యాలయంకు చేరుకుని నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో గ్రామీణ తపాల డివిజన్ అసిస్టెంట్ కార్యదర్శి మల్లేశయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, బ్రాంచ్ పోస్టుమార్టర్ రామకృష్ణ, వెంకటేశ్ నాయక్, అనిత, సతీష్, మహమ్మద్ రఫీ, దేవరాజ్, రవి, పోస్టల్ సిబ్బంది ఉన్నారు.

- రేపు ర్యాలీకి తరలిరండి

కళ్యాణదుర్గం పట్టణంలో శనివారం జరిగే గ్రామీణ తపాలా ఉద్యోగుల ర్యాలీకి స్థానిక ఉద్యోగులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

పోలీసుల అదుపులో నంది విగ్రహం చోరీ నిందితులు..!

కుందుర్పి: మండల పరిధిలోని నిజవెళ్లి గ్రామంలోని శివాలయంలోని నంది విగ్రహం చోరీకి పాల్పడిన దుండగులను కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లుగా సమాచారం. కర్ణాటకలోని దావణగేరి జిల్లా హరిసేహళ్లి గ్రామం వద్ద కొంతమంది దుండగులు వాహనంలో ప్రయాణం చేస్తుండగా, పోలీసులకు అనుమానం వచ్చి వాహనాన్ని నిలిపి తనిఖీ చేశారు. అందులో నాలుగు నంది విగ్రహాలు ఉండడాన్ని గమనించి ఈ విగ్రహాలు ఎక్కడివని ప్రశ్నించగా, నిజవెళ్లి గ్రామంలోని నంది విగ్రహం అని సమాధానం ఇచ్చారన్నారు. దీంతో కర్ణాటక పోలీసులు గ్రామానికి చేరుకుని గ్రామస్థులు, పోలీసులతో మాట్లాడి వెళ్లినట్లుగా సమాచారం అందింది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఒక వ్యాక్సిన్‌తో రెండు వ్యాధులు దూరం

కంబదూరు (రాళ్లఅనంతపురం): ఎంఆర్ వ్యాక్సిన్‌తో రెండు వ్యాధులను అరికట్టవచ్చునని వైద్యాధికారిణి రంగవేణి తెలిపారు. గురువారం మండల పరిధిలోని రాళ్ల అనంతపురంలో ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలను విద్యార్థులకు వేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.

విద్యార్థుల వివరాలు సక్రమంగా నమోదు చేయండి

రాష్ట్ర పరిశీలకుడు రామకృష్ణ

కళ్యాణదుర్గం రూరల్: ఓపెన్ స్కూల్స్‌కు సంబంధించి పది, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వివరాలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని రాష్ట్ర పరిశీలకుడు రామకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో ఓపెన్ స్కూల్స్ నిర్వహించే కోఆర్డినేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయనతో పాటు జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 2017-18 విద్యా సంవత్సరానికి ఓపెన్‌స్కూల్స్‌లో పరీక్షలకు హాజరయ్యే వారికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఓపెన్‌స్కూల్స్ పరీక్ష విధానంలో పలు మార్పులు వచ్చాయని, పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్న దృష్ట్యా పది, ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. అయితే అభ్యర్థులకు తరగుతులు నిర్వహించాలంటే ప్రభుత్వం ఇస్తున్న రెమ్యూనేషన్ పెంచాలని కోఆర్డినేటర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మీ సమస్యను ప్రభుత్వం దృషికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు కొత్తపల్లి బాబు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు

కర్ణాటక మద్యం పట్టివేత

కంబదూరు: అక్రమంగా కర్ణాటక మద్యాన్ని విక్రయిస్తుండగా కర్ణాటక మద్యాన్ని సీజ్ చేయడమే కాకుండా ఓ వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నామని ఎక్సైజ్ సీఐ విశ్వనాథ్‌రెడ్డి గురువారం విలేకర్లకు తెలిపారు. కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామానికి చెందిన గుడ్ల గంగాధర అక్రమంగా కర్ణాటక మద్యాన్ని అమ్ముతున్నట్లు తమకు సమాచారం రావడంతో తమ సిబ్బందితో వెళ్లి దాడి చేసి ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. కర్ణాటక మద్యమంతా ప్యాకెట్ల రూపంలో అమ్ముతుండడంతో వాటినన్నింటిని కూడా సీజ్ చేశామన్నారు. 44 ప్యాకెట్ల రాజా విస్కీ, నాలుగు ప్యాకెట్ల ఓల్డ్ ట్రావెల్ విస్కీలను సీజ్ చేశామన్నారు. ఆంధ్రా మద్యానికి, కర్ణాటక మద్యానికి చాలా తేడా ఉంటుందని, చిన్న వాటర్ ప్యాకెట్లు, 40ఎంఎల్ సైజుల్లో కూడా మద్యాన్ని కర్ణాటక ప్రాంతంలో తయారుచేస్తున్నారన్నారు. మన ఆంధ్రా ప్రాంతంలో ఇలాంటివి ఎక్కడైనా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందిస్తే దాడులు చేసి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ, కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు.



నిందితుని చూపుతున్న ఎక్సైజ్ సీఐ, సిబ్బంది

వయ్యారిభామ మొక్కల నిర్మూలనపై అవగాహన

కళ్యాణదుర్గం రూరల్ : వయ్యారిభామ కలుపు మొక్కలు పంట దిగుబడిని దెబ్బతీస్తుందని, ఇవి సమస్యాత్మకంగా మారాయని కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ జీ ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ముదిగల్లు గ్రామంలో లక్ష్మీదేవి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వారం రోజుల పాటు గ్రామాల్లో పంట దిగుబడికి ఆటంకంగా మారిన కలుపు మొక్కలు నిర్మూలించడానికి రైతులు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. వయ్యారిభామ వైరస్‌లకు అతిథి మొక్కగా మారి దాదాపు 40శాతం వరకు పంట నష్టం కలిగిస్తుందన్నారు. పూత రాకముందే వీటిని తొలగించే సేద్య పద్దతులను తెలుసుకుని వాటిని కాల్చివేసి కంపోస్టు ఎరువుగా మార్చుకోవాలన్నారు. రెండు కేజీల రాళ్ల ఉప్పును 20లీటర్ల నీటిలో కలుపుకుని పిచికారి చేయడం వల్ల కూడా వీటి ఉద్రితిని తగ్గించవచ్చన్నారు. ఈ సమావేశంలో కేవీకే శాస్త్రవేత్తలు మహేష్‌బాబు, రాజేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో గొర్రె మృతి



గొర్రె కళేబరం వద్ద బాధిత రైతు

శెట్టూరు: మండల పరిధిలోని బొచ్చుపల్లికి చెందిన గొల్ల నాగన్న గొర్రెల మందపై చిరుత దాడిచేసి గొర్రెను చంపేసిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితు రైతు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. బుధవారం పొద్దుపోయక ఇంటికి సమీపంలో దొడ్డి వేసుకుని గొర్రెల కాపర్లు నిద్రిస్తుండగా, మందపై చిరుత దాడిచేసి ఒక్కసారిగా ఎత్తుకెళ్లి చంపేసింది. సమీప ప్రాంతంలో చిరుత తినేసినట్లు గొర్రె కళేబరం కనిపించడంతో బాధిత రైతు బోరున విలపించాలరు. దీంతో రూ. 6వేలు ఆర్థికనష్టం జరిగిందని, పరిహారం అందించాలని కోరుతున్నారు.

కష్టపడి చదివితేనే భవిష్యత్తు: ప్రిన్సిపాల్

శెట్టూరు: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం చదువు - ఎదుగు అనే కార్యక్రమంపై విద్యార్థులతో ప్రయోగాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని విద్యార్థులను కోరారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులచే ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలను చదివించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, హనుమన్న పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

ముగిసిన ఆక్రమణ గుర్తింపు సర్వే

కణేకల్లు : స్థానిక చిక్కణ్ణేశ్వరస్వామి దేవాలయం నుంచి ఎదురు బసవణ్ణ దేవాలయం వరకు ఉన్న ఆక్రమణలను గుర్తించేందుకు చేపట్టిన సర్వే గురువారంతో ముగిసినట్లు ఉప సర్పంచ్ ఆనంద్ తెలిపారు. డివిజన్ సర్వేయర్ రూప్లానాయక్ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా సర్వే నిర్వహించి ఆక్రమణలు ఎంతమేర ఉన్నాయో గుర్తించారు. దుకాణదారులు, భవన యజమానులు సర్వేయర్ చేసిన సర్వే వరకు స్థలంలో ఏవైనా నిర్మాణాలు చేసుకుని ఉంటే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరారు. సర్వే పూర్తి కావడంతో రోడ్డుకిరువైపులా ఉన్న దుకాణదారులు స్వచ్ఛందంగా తమ ఆక్రమణలు తొలగించుకుంటే ప్రభుత్వం వెంటనే రహదారి నిర్మాణ పనులను చేపడుతుందని ఉప సర్పంచ్ అన్నారు. ప్రజలంతా సహకరించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీఆర్వో రవికుమార్, సర్వేయర్ మస్తానయ్య, గోపాల్, అబ్దుల్లా పాల్గొన్నారు.

వందశాతం పనులు పూర్తి చేయాలి

బొమ్మనహాళ్ : గ్రామాలలో నిర్దేశించిన ఉపాధి హామీ పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలను వందశాతం పూర్తి చేయాలని ఎంపీడీవో గంగన్న, ఈసీ మునెప్ప అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రస్తుతం బొమ్మనహాళ్, ఏళంజి, లింగదహాళ్, శ్రీధరఘట్ట, బొల్లనగుడ్డం, కొళగానహళ్ళి, సిద్ధరాంపురం, ఉంతకల్లులో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓడీఎఫ్ గ్రామాలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓలు లక్ష్మీ నారాయణ, వెంకటేశులు, టెక్నికల్ అసిస్టెంట్లు సుభాన్, సోమనగౌడ్, సాయినాథ్, రామాంజినేయులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పెచ్చులూడిన ఎమ్మార్సీ భవనం



బొమ్మనహాళ్ : ఎమ్మార్సీ భవనంలో గురువారం ఉదయం పైకప్పు పెచ్చులూడి పడటంతో పెను ప్రమాదం తప్పింది. ఎంఈవో భీమప్ప, సీఆర్పీలతో సమావేశం అనంతరం గది బయటకు రాగా భవనం పైకప్పు పెచ్చులూడిపడ్డాయి. ఎమ్మార్సీ సమావేశ భవనంలో వారానికొకసారి ఉపాధ్యాయులతో సమావేశం ఉంటుంది. పైకప్పు పెచ్చులూడిపడుతుండటంతో ఉపాధ్యాయులు, ఎంఈవో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు భవనం మరమ్మతులకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎంఈవో తెలిపారు.

అంగన్‌వాడీ నూతన భవనం ప్రారంభం

డీ హీరేహాళ్ : మండలంలోని సోమలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని గురువారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఖాసీంబీ, సుశీలమ్మ ప్రారంభించారు. కార్యక్రమంలో వీరితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

డీ హీరేహాళ్ : శ్రావణమాసం గురువారం సందర్భంగా స్థానిక సాయిబాబా ఆలయంలో విశేష పూజలు చేశారు. స్వామివారికి ఉదయాన్నే ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించారు. టీడీపీ నాయకులు నాగిల్లి రాజు ఉపవాసదీక్షలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

బొమ్మనహాళ్ : స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని కల్లుహోళ, బొల్లనగుడ్డం, శ్రీధరఘట్ట పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్లు గౌతమి, ఈరణ్ణ తెలిపారు. ప్రతి చిన్నారికి, విద్యార్థికి తల్లిదండ్రులు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు బాబురాజు, క్రిష్ణవేణి, రమేష్, సీహెచ్‌వో లోకనాథ్, ప్రదీప్ కుమార్, పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు.

తమ్మయ్యదొడ్డిలో వైద్యశిబిరం

కుందుర్పి: మండల పరిధిలోని తమ్మయ్యదొడ్డి గ్రామంలో గురువారం ఉచితవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారిణి ప్రవీణ పేర్కొన్నారు. తమ్మయ్యదొడ్డి గ్రామంలో గత వారం రోజుల నుంచి జ్వరాలు ప్రబలుతుండడంతో వైద్య సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి రోగులను పరీక్షించారు. ప్రధానంగా జ్వరంతో పాటు పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయించి సెలైన్ ఎక్కించామన్నారు. అలాగే దోమల నివారణకు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో స్ప్రే చేపట్టామన్నారు. అనంతరం వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీచేశారు. ఈ సందర్భంగా సీహెచ్‌ఓ రాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేసుకోవాలని, వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో ప్రతిఒక్కరు జాగ్రత్తలు తీసుకుని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుధాకర్, లక్ష్మక్క, జయలక్ష్మి, రమేష్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



వైద్య చికిత్సలు అందజేస్తున్న సీహెచ్‌ఓ

రైతుల చెంతకే రెవెన్యూ సేవలు

కళ్యాణదుర్గం టౌన్: రైతులకు రెవెన్యూ సేవలను చేరువ చేయడమే లక్ష్యమని డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ముదిగల్లు గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభలో భూసంబంధిత సమస్యలు, సర్వే నెంబర్లకు సంబంధించి రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు. ఇందుకు సంబంధించి నాలుగు వినతులు అందాయి. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని సంతే కొండాపురం గ్రామంలో తహసీల్దార్ వెంకటశేషు రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను నిర్వహించారు. రైతుల నుండి వారి వారి భూముల వివరాలు, ఆన్‌లైన్ నమోదు, అడంగల్, 1-బిలను సరి చూసుకోవాలని, లేకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

23 నుంచి క్రెడిట్ క్యాంపులు

బొమ్మనహాళ్ : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగులకు వివిధ గ్రూపుల ద్వారా బ్యాంకు రుణాలు మంజూరు చేసేందుకు 23వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగన్న తెలిపారు. మండల పరిధిలోని బ్యాంకులతో పాటు సేవాగ్రామాల శాఖలకు యూనిట్ల వారిగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. దర్గాహోన్నూరు సిండికేట్ బ్యాంకు ద్వారా కాపులకు 15 యూనిట్లు, బీసీలకు 15, మైనార్టీలకు మూడు, ఆటో నిర్వహించేందుకు ఒకటి, మైనార్టీ కేటగిరీ 1 కింద ఒక యూనిట్, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 11, ఉద్దేహాళ్ శాఖ ద్వారా కాపులకు 5, బీసీలకు 5, ఎస్సీలకు రెండు, కర్ణాటక బ్యాంకు శాఖ ద్వారా కాపులకు పది, బీసీలకు 20, మైనార్టీలకు మూడు, ఎస్సీలకు 11, ఏపీజీబీ ఉద్దేహాళ్ శాఖ ద్వారా కాపు 15, బీసీ 15, ఎస్సీలకు 18, ఏపీజీబీ డీ హీరేహాళ్ శాఖ ద్వారా కాపు 5, బీసీలకు 5, సోమలాపురం శాఖ ద్వారా కాపులకు 5, బీసీలకు 5, గొడిశెలపల్లి శాఖ ద్వారా కాపులకు 5, బీసీలకు 5 చొప్పున యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

బ్రహ్మసముద్రం: మండలంలోని బుడిమేపల్లిలో అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. హెల్త్ అసిస్టెంట్ నారాయణ నాయక్ తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల్లోపు చిన్నారులకు టీకాలు వేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులకు కూడా టీకాను అందజేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు టీకాలు వేయించేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సబీహా, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల పరిధిలోని యర్రగుంట, బసాపురం రెవెన్యూ గ్రామాలలో గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారిణి ప్రవీణ పేర్కొన్నారు. బసాపురం, యర్రగుంట, అల్లాపురం, మాయదార్లపల్లి గ్రామాల్లోని తొమ్మిది నెలల నుండి 15 సంవత్సరాల్లోపు పిల్లలు 1465మంది ఉండగా, 1374మందికి వ్యాక్సిన్‌ను వేయించామన్నారు. శుక్రవారం కుందుర్పి, మలయనూరు గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తామన్నారు.



వ్యాక్సిన్‌ను వేస్తున్న సిబ్బంది

ఇద్దరు బెల్టుషాపు నిర్వాహకుల అరెస్టు

కుందుర్పి : మండల పరిధిలోని అపిలేపల్లిలో మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు గురువారం తెలిపారు. అనంతపురం రాణి నగర్‌కు చెందిన దిలీప్‌కుమార్ 29మద్యం సీసాలను తీసుకు నివచ్చి అపిలేపల్లికి చెందిన హనుమంతరాయుడుకు విక్రయిస్తున్నట్లు తెలియడంతో వారిద్దరిని అదుపులోకి తీసుకుని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసులు నమోదుచేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా మట్కా, పేకాట, మద్యం విక్రయం, తదితర అసాంఘిక కార్యకలాపాలు చేపడితే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రోషన్‌వలి గంధం ఊరేగింపు



గంధం ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: మత సామరస్యానికి ప్రతీకగా పట్టణంలో ప్రతిఏటా మూడు రోజుల పాటు రోషన్ షా వలి ఉరుసును నిర్వహిస్తారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారు జామున 4గంటల నుంచి రోషన్‌వలి పీర్ల మకాను నుంచి పకీర్లు పురవీధుల గుండా బయలుదేరి మదీనా మసీదు వద్ద ప్రార్థనలు నిర్వహించి రోషన్ షా వలి దర్గాకు గంధం (దైవప్రసాదం) చేర్చడం ఆనవాయితీగా వస్తోంది. దర్గా వద్ద రోషన్‌వలి జీవ సమాధి వద్ద చదివింపుల కార్యక్రమం చేపడుతారు. శుక్రవారం షంషీర్, శనివారం ఉరుసు కార్యక్రమం నిర్వహిస్తామని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. గంధం కార్యక్రమంలో అల్లాబకాష్, మన్సూర్, దాదాఖలందర్, జక్రియా తదితరులు పాల్గొన్నారు.

రైతుతో వివరాలు సేకరించిన ఉద్యానశాఖ అధికారులు

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

కంబదూరు : నాసిరకం విత్తనాలతో నష్టపోయిన కర్నూజ రైతు రాళ్లఅనంతపురం రామాంజినేయులుతో ఉద్యానశాఖ అధికారులు వివరాలు సేకరించారు. గురువారం 'రైతును ముంచుతున్న నాసి విత్తనాలు' అన్న శీర్షిన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితం కావడంతో ఉద్యానశాఖ అధికారిణి ఉమాదేవి స్పందించి ఆ రైతుతో విత్తనాలను ఎక్కడెక్కడ కొనుగోలు చేశారోనని వివరాలను అడిగితెలుసుకున్నారు. అదేవిధంగా ఆ విత్తనాలకు సంబంధించి బిల్లులు కూడా ఇస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేసినట్లు తెలిపారు. ఐదు ఎకరాలలో బాధిత రైతు రూ. 2లక్షలు పెట్టుబడి పెట్టి చివరికి 50రోజులు అయినప్పటికీ ఒక్క కాయ కూడా కాయకపోవడంతో నాసిరకం విత్తనాలుగా గుర్తించి తొలగించామని ఉద్యానశాఖ అధికారుల ఎదుట ఆ రైతు వాపోయాడు. దీంతో తాను రూ. 2లక్షలు ఆర్థికంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని బాధిత రైతు ఉద్యానశాఖ అధికారులను కోరాడు.













ప్రదర్శనలో భాగంగా గుడిసెను తగలబెట్టి ఆర్పేందుకు ప్రయత్నించేలోపే పూర్తిగా దగ్ధమైన దృశ్యాలు..

ఇదేనా అప్రమత్తం..?

అనంతపురం వైద్యం/సెంట్రల్: అగ్నిమాపకశాఖ అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలి. రోజులో 24 గంటలూ అలర్ట్‌గా ఉండడమనేది వారి నైజం కా వాలి. ఎక్కడ ఏ విపత్తు జరిగినా..క్షణాల్లో సిద్ధం కావాలి. చురుకుదనం..క్షణాల్లో స్పందించే గుణం, వేగం వారి సొంతం కావాలి. అప్పుడే ఎక్కడ ఏ చిన్న అగ్ని ప్రమాదం జరిగినా ఆగమేఘాలమీద అక్కడికి చేరుకుని, బాధితులకు బాసటగా నిలవగలుగుతారు. అయితే వారిలో ఆ చలనం, చురుకుదనం, ముందుచూపు లోపించాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇందుకు గురువారం ఆశాఖ అధికారులు ప్రదర్శించిన డెమో కార్యక్రమమే నిదర్శనమని చెప్పవచ్చు.

బూడిదయ్యాక స్పందించినా ఏం లాభం...?

అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారి (ఏడీ) వెంకటరమణ జిల్లాకు వచ్చారు. దీంతో ఆయనను ప్రసన్నం చేసుకునేందుకు ఆశాఖ జిల్లా అధికారులు తమ కార్యా లయ ఆవరణలో డెమో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా నమూనా కొట్టం ఏర్పాటుచేశారు. దానికి నిప్పు పెట్టారు. అయితే ఆ నమూనా కొట్టానికి, ఫైర్ ఇంజన్‌కు పట్టుమని 30 అడుగుల దూరం కూడా లేదు. అంత సమీపంలోనే ఉన్న ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పేలోపు ఆ కొట్టం కాలి బూడిదయింది. డెమో చూసిన వారు 'ఇదీ మన అగ్నిమాపక అధికారులు, సిబ్బంది వేగం' అంటూ ముక్కున వేలేసుకున్నారు. వారి తీరుపై ఆశాఖ ఏడీ వెంకటరమణ కూడా అసహనం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

'ఇక్కడే ఇలా చేస్తే.. భవిష్యత్తులో క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ఏదైనా అగ్నిప్రమాదం కానీ, విపత్తు కానీ సంభవిస్తే.. మీరు ఇలాగే స్పందిస్తే...బాధితులను ఏం రక్షస్తార'ంటూ ఆయన అక్షింతలు వేసినట్లు సమాచారం. అయితే డెమోలో ఇచ్చిన కొన్ని ప్రదర్శలు కాస్త మెరుగ్గా ఉండడంతో ఆ శాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని ఏడీ ఆదేశించారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

అనంతపురం టౌన్ : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మొదటిరోడ్డులోని కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయ హరిహరసుత అయ్యప్పస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, సామూహిక త్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ నాగేంద్రరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున భక్తాదులు విరివిగా హాజరై పూజల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రత్యామ్నాయ విత్తన

పంపిణీ వాయిదా


అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో ప్రత్యామ్నాయవిత్తనాల పంపిణీ వాయిదా ప డింది. విత్తన వేరుశనగ తరహాలోనే వాటిని కూడా బయోమెట్రిక్ ద్వారా పంపి ణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఇప్పటివరకు ప్రత్యేక యాప్ రూపకల్పన పూర్తికాలేదు. ఇదివరకు గురువారం మధ్యాహ్నంలోగా యాప్ సిద్ధమయ్యే అవకాశం ఉందని భావించారు. అయితే యాప్ పూర్తి కాకపోవడం తో పంపిణీ తేదీ ఖరారు చేయలేకపోయారు. కాగా, గురువారం మధ్యాహ్నం నగరంలోని డీసీఎంఎస్ ఆవరణలో ప్రత్యామ్నాయ విత్తనపంపిణీని లాంఛనంగా ప్రారంభించాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు భావించారు. అ యితే యాప్ తయారీలో జాప్యం మూలంగా లాంఛనంగా కూడా ప్రారంభించలేకపోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో యాప్ తయారీ పూర్తయిన తర్వాతే పంపిణీ తేదీ ప్రకటిస్తామని జేడీఏ కార్యాలయవర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో తమకు ప్రత్యామ్నాయ విత్తనాలు ఎప్పటి నుంచి పంపిణీ చేస్తారని అన్ని మండలాల రైతులు మండల వ్యవసాయ కార్యాలయాలకు వచ్చి ప్రశ్నించడం మొదలుపెట్టారు. అయితే ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన నిర్ణయం రాకపోవడంతో రైతులకు సమాధానం చెప్పలేక మండల స్థాయి అధికారులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా కురిసిన వర్షాలకు భూమిలో తేమ ఉందని, ఒకటి,రెండు రోజుల్లో విత్తనాలు ఇస్తే బాగుంటుందని, ఆ తర్వాత ఇస్తే ఎలా అని పలువురు రైతులు అధికారులను నిలదీయడం గమనార్హం. జిల్లా కలెక్టర్ చొరవతోనే పంపిణీ తేదీ నిర్ణయం కొలిక్కి వచ్చేఅవకాశం ఉంది.

డీజీ లాకర్ ప్రారంభించండి: కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్: అన్నివర్గాలకూ ఉపయోగకరమైన డీజీ లాకర్‌ను ప్రా రంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీరపాండ్యన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో డీజీ లాకర్, చదువు- ఎదుగు కార్యక్రమాలపై గురువారం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆధార్ నెంబర్ ద్వారా ప్రారంభించే ఈ డీజీ లాకర్‌లో అన్ని రకాల సర్టిఫికెట్లు, ఫైల్స్ స్కాన్ చేసి భద్రపరుచుకోవచ్చునన్నారు. బ్యాంకు లాకర్‌లో విలువైన నగలు, నిధులు ఎలా భద్రపరుచుకుంటామో... డీజీ లాకర్‌లో విలువైన డాక్యుమెంట్లు భద్రపరుచుకోవచ్చునన్నారు. ప్రభుత్వం నుంచి అందే అన్ని సర్టిఫికెట్లు డీజీ లాకర్‌లో నిక్షిప్తమవుతాయన్నారు. పై తరగతులు, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో సర్టిఫికెట్లు జత చేయాల్సిన అవసరం లేకుండా ఆధార్ నెంబర్ సహాయంతో డీజీ లాకర్‌లోని అవసరమైన సర్టిఫికెట్లను చూసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. అన్ని విద్యాసంస్థల్లో దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

సిమ్ కార్డు గొడవతోనే హత్య..

కొత్తచెరువు: సిమ్ కార్డు విషయమై తలెత్తిన గొడవ నేపథ్యంలోనే మండల కేంద్రానికి చెందిన చింతకాయల సాయి (36)ని హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసులో నిందితులు హరి, గణేష్‌కుమార్ రెడ్డిని అరెస్టు చేశారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో అరెస్టు వివరాలను సీఐ గుమ్మడి రవికుమార్ వెల్లడించారు. తన సిమ్‌కార్డు పోయిందనీ, అది తీసుకున్నందకు రూ. 50 ఇవ్వాలని కొత్తచెరువుకు చెందిన అంజిని హరి ఈనెల 6న అడిగాడు. ఆ డబ్బు ఇచ్చేందుకెళ్లగా.. రూ.50 కాదనీ, రూ.500 ఇవ్వాలని హరి డిమాండ్ చేశాడు. సరే.. అని ఆ మొత్తం ముట్టజెప్పడానికెళ్లగా.. హరి రూ.5 వేలు డిమాండ్ చేశాడు. ఆంధ్రాబ్యాంకు వద్దకొచ్చి, వెంటనే ఇవ్వాలని అంజిని బెదిరించాడు. విషయాన్ని నాన్న, చిన్నాన్నతో పాటు మేనమామ సాయికి అంజి వివరించాడు. వీరందరూ కలిసి హరిని హెచ్చరించారు. దీంతో రగిలిపోయిన హరి.. మిత్రుడు గణేశ్‌కుమార్‌రెడ్డితో కలిసి.. అంజి మేనమామ సాయి వద్దకెళ్లాడు. గొడవలు వద్దనీ, కలిసిపోదామంటూ నమ్మబలికి మద్యం తాగడానికి ధర్మవరం రోడ్డువైపు తీసుకెళ్లారు. గ్రామ శివార్లలో ముగ్గురూ మద్యం తాగారు. పథకం ప్రకారం హరి, గణేశ్.. బండరాయితో సాయిపై బలంగా మోది, చంపేశారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అందులో భాగంగా నిందితులను సంగమేశ్వరస్వామి ఆలయం వద్ద అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, జమేదార్ నాగేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



యశ్వంత్‌కుమార్ రాసుకున్న సూసైడ్ నోట్

ప్రపంచం చేసిన హత్య!

అనంత వైద్య కళాశాల విద్యార్థి ఆత్మహత్య..
ఒత్తిడి భరించలేక రైలు కింద పడి దుర్మరణం..
పరీక్ష సరిగా రాయలేదన్న ఆందోళనతోనే..
బతకడం ఇష్టంలేకే చచ్చిపోతున్నానంటూ లేఖ..
శోకసంద్రంలో కుటుంబ సభ్యులు, బంధువులు..
ఏడాది వ్యవధిలో రెండో వైద్య విద్యార్థి..



ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి యశ్వంత్‌కుమార్



కన్నీరుమున్నీరవుతున్న విద్యార్థి బంధువులు

కష్టమనుకున్న దానిని..
సులభంగా మార్చేవారు లేక..
ఫెయిలైతే.. మళ్లీ పాసవుతావని..
ధైర్యం నూరిపోసేవారు లేక..
బయటికి చెప్పుకోలేని ఆవేదనను
వినేవారు లేక..
కుమిలిపోతున్న గుండెను..
అర్థం చేసుకునేవారు లేక..
ఓ ఇంటి ఆశాదీపం ఆరిపోయింది..
కన్నోళ్లకు కన్నీళ్లు మిగిల్చి..
బతకడం ఇష్టంలేదంటూ..
మరణ శాసనం లిఖించి..

ఇప్పటికైనా ఈ ప్రపంచం మారాలి..
ఒత్తిడి జడలు విప్పి..
మరణ మృదంగం
మోగించకముందే..
మరెందరో మహేంద్రులు
నేలరాలక ముందే..

అనంతపురం వైద్యం: 'ఈ ప్రపంచంలో బతకడం ఇష్టంలేక చనిపోతున్నా.. నా మృతికి ఎవరూ కారణం కాదు. నా తల్లిదండ్రులు నా కారణంగా ఎన్నో బాధలు పడుతున్నారు. నాకు చదువులో ఒత్తిడి అధికమైంది. అల్లారుముద్దుగా పెంచిన తల్లిదండ్రులకు మోసం చేయలేక, ఈ ప్రపంచంలో బతకడం ఇష్టంలేక చనిపోతున్నా.. నన్ను క్షమించండి..' ఇదీ ఓ వైద్య విద్యార్థి రాసిన సూసైడ్‌నోట్. ఈ ఘటన గురువారం జిల్లాను కలచివేసింది. కలకలం రేపింది.

ఎంబీబీఎస్. ఆ సీటుకోసం కోటి తిప్పలు. ఇంటర్లో పిల్లలకోసం తల్లిదండ్రుల అత్యంత శ్రద్ధ. ఆపై ఎంసెట్‌లో ర్యాంకు. మంచి కళాశాలలో వైద్యవిద్య సీటు. ఇవన్నీ దాటితే ఎంబీబీఎస్ చేతికందినట్టేనని చాలామంది భావిస్తారు. కానీ.. ఆ చదువులో ఒత్తిడిని తట్టుకోలేక కొందరు అసువులు బాస్తున్నారు. పిల్లల్ని అష్టకష్టాలు పడి చదవించుకుని డాక్టరుగా రోగులకు వైద్యం చేస్తుంటే చూసి తరించాలని కోరుకునే తల్లిదండ్రులు తమ ఆశలు మధ్యలోనే ఆవిరైపోతే జీవచ్ఛవాల్లా మిగిలిపోతారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంబీబీఎస్ సీటు సాధించి మొదటి సంవత్సరం పరీక్షలు రాస్తున్న సమయంలో భావి డాక్టర్ ఆత్మహత్య చేసుకుంటే.. తల్లిదండ్రుల కడుపు కోతను వర్ణించగలమా. విద్యచెప్పే గురువుల మానసిక వ్యథ ఊహించగలమా.. సరిగ్గా గురువారం ఉదయం అనంతపురంలో అదే జరిగింది. నగరంలోని వైద్య కళాశాల విద్యార్థి గుజ్జల యశ్వంత్ మహేంద్రకుమార్ (20) తెల్లవారుజామున విద్యారణ్య పాఠశాల సమీపంలో రైలు కింద పడి, ఆత్మహత్య చేసుకున్నాడు.

హిందూపురం పట్టణానికి చెందిన గుజ్జల చంద్రశేఖర్ లేపాక్షి మండలంలోని చోళసముద్రం ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా, ఆయన భార్య సుమత హిందూపురంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఫార్మసీ అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. వీరికి కుమారుడు యశ్వంత్ మహేంద్రకుమార్, కుమార్తె జ్ఞానతేజ (ఎంసెట్ లాంగ్‌టర్మ్) ఉన్నారు. కుమారుడికి ఎంసెట్‌లో 2953వ ర్యాంక్ రావడంతో అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు వచ్చింది. 2016-17లో ఎంబీబీఎస్ ప్రవేశం పొందాడు. ఇటీవలిగా పరీక్షలు కొనసాగుతున్నాయి. వీటిలో ఒక పరీక్ష సరిగా రాయలేదని ఆవేదన చెందుతుండేవాడు. ఒత్తిడి అధికమైందని భయపడిపోతుండేవాడు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు వచ్చి, ధైర్యం చెప్పి వెళ్లారు. అయినా.. విద్యార్థిని భయం వీడలేదు.

చివరి పరీక్ష రోజున..

యశ్వంత్ పరీక్షలు గురువారంతో ముగుస్తాయి. ఈ నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి లోనైన అతడు.. తన చావుకు ఎవరూ బాధ్యులు కారనీ, ఈ ప్రపంచంలో జీవించడం ఇష్టంలేకే చనిపోతున్నానంటూ సూసైడ్ నోట్ రాసుకున్నాడు. గురువారం తెల్లవారుజామున 2.00 గంటల సమయంలో బంధువుల ఇంటికి వెళ్లొస్తానని హాస్టల్ నుంచి బయటికెళ్లినట్లు తోటి విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది చెబుతున్నారు. జిల్లా కేంద్రంలోని విద్యారణ్య పాఠశాల సమీపంలో రైలు కింద పడి, ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి, రైల్వే పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని, పరిశీలించారు. శరీర భాగాలు విడివిడిగా పడి ఉన్నాయి. అతడి వద్దగల బ్యాగులోని ఐడీ కార్డు ఆధారంగా వైద్యకళాశాలకు చెందిన విద్యార్థిగా గుర్తించారు. మృతదేహాన్ని సర్వజనాస్పత్రికి తరలించారు. కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరావుకు సమాచారమిచ్చారు. ఆయన వివరాలను పరిశీలించి, తమ కళాశాల విద్యార్థిగా నిర్ధారించారు. విషయం విద్యార్థి తల్లిదండ్రులు, డీఎంఈ, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తెలియజేశారు.

వైద్య కళాశాలలో కలకలం..

యశ్వంత్ ఆత్మహత్యతో అనంతపురం వైద్య కళాశాలలో కలకలం రేగింది. సిబ్బంది, విద్యార్థులూ శోకసముద్రంలో మునిగిపోయారు. విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు సర్వజనాస్పత్రిలోని పోస్టుమార్టం వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. విద్యార్థి మృతదేహంపై పడి, బోరున విలపించారు. కన్నీటి పర్యంతమయ్యారు. తోటి విద్యార్థులు పరీక్ష రాసి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో పోస్టుమార్టం గది వద్దకు చేరుకున్నారు. తమ స్నేహితుడు ఇలా మృతి చెందడం బాధాకరంగా ఉందంటూ కన్నీరుమున్నీరయ్యారు. తల్లిదండ్రులు, బంధువులు, తోటి విద్యార్థులు, మౌనసర్జన్ల రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం దద్దరిల్లింది. కన్నవారి ఏడ్పును ఆపే ధైర్యం ఎవ్వరూ చేయలేకపోయారు. చదువులో ఒత్తిడిని భరించలేక తమ కుమారుడు ఇలాంటి నిర్ణయం తీసుకుని ఉంటాడని వారు రోదించారు. విద్యార్థి ఆత్మహత్యపై రైల్వే, టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

ఒకే ఏడాది ఇద్దరు..

ప్రస్తుత విద్యాసంవత్సరంలో అనంతపురం వైద్య కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. 2017 జూన్ 6న కర్నూలు నగరానికి చెందిన రెండో సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థి జయసాయికృష్ణ అక్కడే రైలు కిందపడి, ప్రాణం తీసుకున్నాడు. కళాశాల సెలవుల సమయంలో ఇంటికెళ్లిన ఆ విద్యార్థి అప్పట్లో మానసిక ఒత్తిడితోనే ఆత్మహత్య చేసుకున్నట్లు తల్లిదండ్రులు నిర్ధారించారు. రెండునెలలు తిరక్కుండానే అదే కళాశాలకు చెందిన మొదటి సంవత్సరం విద్యార్థి యశ్వంత్ మహేంద్ర కుమార్ అనంతపురంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. 2014లో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్నేహతారెడ్డి అనారోగ్యంతో మృతి చెందింది. 2015లో స్వర్ణకుమారి అనే వైద్య విద్యార్థిని హాస్టల్ భవనంలోనే పుట్టినరోజు వేడుకలు చేసుకున్న తరువాత ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు వ్యక్తిగత కారణాలే కారణమని తెలిసింది.

ఇలాంటి పరిస్థితి ఎవ్వరికీ రాకూడదు: చంద్రశేఖర్, యశ్వంత్ తండ్రి

మా కుమారుడు యశ్వంత్ మహేంద్రకుమార్ చిన్నప్పట్నుంచి బాగా చదివేవాడు. పది, ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు, ఎంసెట్‌లో ర్యాంక్ సాధించాడు. మా కుమారుడు వైద్యుడిగా పేద ప్రజలకు సేవలందించి, గుర్తింపు పొందాలని ఆశించాం. కళాశాలలో కొన్ని రోజుల కిందట పరీక్షలు మొదలవడంతో ఒత్తిడికి లోనవుతుంటే.. ఇక్కడికొచ్చి, ధైర్యం చెప్పి మరీ వెళ్లా. ఇలా జరగడం మా దురదృష్టం.







విలపిస్తున్న యశ్వంత్‌కుమార్ బంధువులు, విషాదంలో మునిగిపోయిన తోటి విద్యార్థులు

కోనేటిలో పడి బాలుడి మృతి

కూడేరు: మండలంలోని పి నారాయణపురం గ్రామ సమీపంలోని అక్కమ్మగార్ల ఆలయ కోనేటిలో పడి బాలుడు రామాంజనేయులు (7) మృతి చెందాడు. వడ్డే ఆంజనేయులు, వాణి దంపతుల ఒక్కగానొక్క కుమారుడైన రామాంజనేయులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతుండేవాడు. అక్కమ్మగార్ల ఆలయం వద్ద రెండ్రోజులపాటు అన్నదానం చేశారు. గురువారం కూడా ఉంటుందేమోనని రామాంజనేయులు.. మరో బాలుడితో కలిసి, బుధవారం మధ్యాహ్నం ఆలయం వద్దకెళ్లాడు. అక్కడ ఎవ్వరూ లేరు. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఆలయ కోనేటిలో పడి, ఊపిరాడక మృతిచెందాడు. బాలుడు సాయంత్రం ఇంటికి రాకపోవడంతో కుటుంబికులు పలుచోట్ల వెతికారు. కనిపించకపోవడంతో గ్రామంలో దండోరా వేయించి, మైకుల్లో చెప్పారు. రామాంజనేయులు వెంట వెళ్లిన మరో బాలుడు రాత్రి సమయంలో చిన్నారి కుటుంబ సభ్యులకు విషయం తెలిపాడు. కోనేటిలో నుంచి శవాన్ని బయటకు తీయడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

రామగిరి: మండలంలోని ఏడుగుర్రాలపల్లికి చెందిన మాదిగ ముత్యాలు (42) పాముకాటుతో గురువారం మరణించాడు. కుమారుడు హేమంత్‌తో కలిసి ఇతడు బుధవారం రాత్రి తోటలో నిద్రిస్తుండగా పాము కాటేసింది. ఏదో కుట్టినట్లు గ్రహించి, వెంటనే కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆస్పత్రికి వెళ్లాడు. వైద్యుల సూచన మేరకు అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. దీనిపై హెడ్ కానిస్టేబుల్ మోహన్‌నాయక్ కేసు నమోదు చేశారు.

ఆటో నుంచి పడి విద్యార్థిని..

కూడేరు: మండలంలోని కళగళ్ళ గ్రామంలో గురువారం ఉదయం ఆటో నుంచి పడి, విద్యార్థిని జీవనమోక్షమాధురి (6) మృతి చెందింది. చిన్నారి కూడేరులోని వివకేకానంద స్కూల్‌లో ఎల్‌కేజీ చదువుతుండేది. దినచర్యలో భాగంగా గురువారం పాఠశాలకెళ్లేందుకు ఆటో ఎక్కింది. క్షణాల్లోనే ప్రమాదవశాత్తు ఆటో నుంచి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం బెంగుళూరు తీసుకెళ్తుండగా.. మార్గమధ్యలోనే మృతిచెందినట్లు తండ్రి లోక్‌నాథ్ తెలిపాడు. చిన్నారి మృతితో బంధువులు, తల్లిదండ్రులు విషాదంలో మునిగిపోయారు.



మృతి చెందిన జీవనమోక్ష మాధురి


వరినారును తరలిస్తున్న రైతు


నిండుకుండను తలపిస్తున్న వ్యవసాయ బావి



- కృష్ణమ్మ వచ్చింది.. కన్నీళ్లు తుడిచింది..
- హంద్రీనీవా నీటితో మారిన పల్లె రూపురేఖలు..
- అమాంతం పెరిగిన భూగర్భజలాలు..
- 15 ఏళ్లుగా ఎండిన బావులు సైతం నీటితో తొణికిసలాడుతున్న వైనం..
- 100కిపైగా ఎకరాల్లో పంటల సాగు..
- కూలీలకు చేతినిండా పని..
- 35 ఏళ్ల తరువాత నిండిన పులేటిపల్లి చెరువు..

కోనసీమ కాదు.. రాయలసీమే!

చెన్నేకొత్తపల్లి

పూడిపోయిన బావులు..
ఒట్టిపోయిన బోరు బావులు..
బీడుబారిన భూములు..
చిక్కి శల్యమైన పశువులు..

వాన రాదు..
దాని జాడ కూడా కానరాదు..
చేనులో గడ్డి మొలవదు..
ఇంటిలో బాన నిండదు..

అన్నీ కట్టి..
అటువన ఎత్తిపెట్టి..
అస్త్ర సన్యాసం చేశాడు..
అనంత అన్నదాత..

కన్న బిడ్డలను వదిలిపెట్టి..
అమ్మఅయ్యలను వారికి తోడుగా పెట్టి..
ఆలిని వెంట పెట్టుకుని,
కట్టాడు.. గమ్యం తెలియని ప్రయాణం..

ఇదంతా నిన్నటి చిత్రం..
తెల్లవారి నుంచి..
రాత్రి పస్తుతో పడుకునేదాకా..
ఇదే జీవన చిత్రం..

నిద్ర పట్టీపట్టగానే..
కల తట్టింది..
పొలంలోని బావి నిండినట్లు..
బోరుబావి నిండుగా నీరు వచ్చినట్లు..

బిత్తరపోయి.. కళ్లు తెరిచి చూస్తే..
చేను తోటయింది..
తోట నిండా వరి పంట ఉంది..
ఊరంతా రైతు సందడి మొదలైంది..

ఎక్కడో ఉన్న కృష్ణమ్మ పరవళ్లు
తొక్కుతూ వచ్చింది..
ఊరిని పచ్చగా మార్చేసి..
పాడిపంటలతో నింపేసింది..
అన్నదాతను ఆనందంలో ముంచేసింది..

ఇదీ.. పులేటిపల్లి రైతుల పరిస్థితి..
కలో.. నిజమో.. నమ్మలేని స్థితి..


కళకళలాడుతున్న వరి పైరు


వరిసాగుకు సిద్ధంగా ఉన్న భూమి

సరిగ్గా రెండు మాసాల క్రితం ఆ గ్రామం చుట్టూ ఎటు చూసినా బీడుభూములే దర్శనమిచ్చేవి. నీటి చుక్క లేక బావులు, బోర్లు నోళ్లు వెళ్లబెట్టాయి. మేత లేక మూగజీవాలు బక్కచిక్కాయి. గుక్కెడు నీటి కోసం గ్రామస్థులు తల్లడిల్లుతున్న పరిస్థితి. వర్షం కోసం ఆకాశం వైపు చూసిచూసి విసిగిపోయిన రైతన్న వలసబాట పట్టడానికి సిద్ధంగా ఉన్న సందర్భమది. కరువు కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న రైతు ముగింటకు కలలో కూడా ఊహించని రీతిలో జలం వచ్చి చేరింది. పారుతున్న నీటిని చూసి, వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మూడున్నర దశాబ్దాలుగా నిండని చెరువు, నిండుకుండలా నీటితో తొణికిసలాడింది. కృష్ణమ్మ పరవళ్లతో చెరువు నిండి, మరవెళ్లడంతో పండుగ చేసుకుంది మండలంలోని పులేటిపల్లి గ్రామం.

ఒక్కసారిగా మారిన పరిస్థితి..

ఈ ఏడాది జూన్‌లో హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలతో పులేటిపల్లి చెరువును నింపారు. దీంతో గ్రామంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం గ్రామానికి వెళ్తే చుట్టూ పంటలతో పచ్చదనం పరచుకుంది. వేకువజాము నుంచే గ్రామంలో రైతన్నల ఇంట పనుల సందడి మొదలవుతోంది. పక్షం రోజుల వ్యవధిలోని బావులతోపాటు బోర్లలో సైతం భూగర్భ జలాలు పూర్తిగా పెరిగాయి. 15 ఏళ్లుగా నీటి చుక్క లేని బావులు, నిండుకుండను తలపిస్తున్నాయి. కృష్ణమ్మ తోడవటంతో ఆ రైతు సాగుకు సన్నద్ధమయ్యాడు. భూములను దుక్కి చేసుకుని, పంటలను సాగు చేసుకున్నాడు. ప్రధానంగా వరి, వేరుశనగ, గడ్డి పంటలు పెడుతున్నాడు. దీంతో కనుచూపు మేర ఎక్కడ చూసినా పచ్చదనమే. అనంత కరువును దృష్టిలో ఉంచుకుని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హంద్రీనీవా ద్వారా నీరివ్వడం.. మారుమూల పల్లెసీమల్లో రైతుల జీవన పరిస్థితిని మార్చేసిందని చెప్పొచ్చు.

పశుగ్రాసం కొరత తీరింది..

వ్యవసాయం తరువాత ఆ గ్రామంలో పాడే ప్రధాన జీవనాధారం. తీవ్ర వర్షాభావంతో గడ్డిపోచ లేక పశువులను పోషించుకోలేని దౌర్భాగ్య స్థితిలో పాడి రైతులుండేవారు. దీంతో చేసేదిలేక పశువులను అమ్ముకునేవారు. చెరువు నిండటం, భూగర్భ జలాలు పెరగడంతో పాడి రైతుకు పశుగ్రాసం కొరత తీరింది. తమ పొలాల్లో బోర్ల కింద ఎకరా, అరెకరాలో పశుగ్రాసం పెంచుకుని, పాడిని అభివృద్ధి చేసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా పశుగ్రాసం సాగు కనిపిస్తోంది. జీవాలకు నీటి సమస్య సైతం తీరింది.

కూలీలకు చేతినిండా పని..

తీవ్ర కరువుతో పనులు లేక బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న కూలీలకు చేతినిండా పని దొరికింది. రోజూ వరినాట్లకు వెళ్తున్నారు. వందల ఎకరాల్లో పంట సాగవుతుండటంతో కూలీల అవసరం పెరిగింది. దీంతో ఇంటిల్లిపాదీ పనులకు వెళ్తున్నారు.


ఏపుగా పెరిగిన పశుగ్రాసం


వేరుశనగ పంట



పంటకు నీటిని పెడుతున్న దృశ్యం

వలస వెళ్లాలనుకున్నాం




వర్షాలు లేక, పంటలు పండక బతికే మార్గం కనిపించక వలస వెళ్లేందుకు సిద్ధపడ్డాం. కాలువ నీటితో చెరువు నిండటంతో పరిస్థితి మారిపోయింది. తాగడానికి కూడా నీరు లేని గ్రామంలో బోర్లలో నీటి మట్టం బాగా పెరిగింది. నా పొలంలోని బోరులో రెండున్నర ఇంచుల వరకు నీరు వస్తోంది. దీంతో వరి పంట సాగు చేశా.

ఆదినారాయణరెడ్డి, రైతు, పులేటిపల్లి



100 ఎకరాలకుపైగా సాగు..

బోరుబావుల్లో నీరు సమృద్ధిగా వస్తుండటంతో పులేటిపల్లిలో పంటల సాగు జోరందుకుంది. చాలామంది రైతులు ఇప్పటికే వివిధ రకాల పంటలను పెట్టారు. ప్రధానంగా వరి, వేరుశనగ, పశుగ్రాసం సాగు చేశారు. 100 ఎకరాలకుపైగా భూముల్లో పంటలు సాగయ్యాయి. మరికొందరు సైతం ఇటీవలిగా తమ బోర్లలో నీరు పెరుగుతుండటంతో పంటలు పెట్టేందుకు ఉపక్రమిస్తున్నారు. దీంతో చాలామంది పొలాలను దుక్కి చేసుకుని, వరినాట్లు వేస్తున్నారు. ఐదారేళ్లుగా బోర్లు పూర్తిగా ఎండిపోవడంతో వరి పంట కనిపించకుండా పోయింది. ప్రస్తుతం నీరు సమృద్ధిగా ఉండటంతో మళ్లీ సాగు చేసుకుంటున్నారు. దీంతో గ్రామం నలువైపులా పంటల పచ్చదనంతో కనువిందు చేస్తోంది. రోజువారీ పనులతో రైతులు క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు.


పులేటిపల్లి చెరువు

రక్షక తడులతో పంటను కాపాడుకున్నా



వర్షాధారం కింద ఐదెకరాల్లో వేరుశనగ పంటను సాగు చేశా. వాన రాకపోవడంతో పంట ఎండిపోతుండేది. చెరువు నిండటంతో అధికారులు రెయిన్‌గన్లను ఇచ్చారు. వాటితో పంటకు రక్షకతడులు అందించి, కాపాడుకుంటున్నా. ప్రస్తుతం పంట ఊడలు దిగే దశలో ఉంది. మంత్రి పరిటాల సునీత చొరవతో రెయిన్‌గన్ ద్వారా రక్షకతడులు అందిస్తూ పంటను పూర్తిగా కాపాడుకుంటున్నా.

- వెంకటరెడ్డి, యువరైతు, పులేటిపల్లి

35

ఏళ్ల తరువాత చెరువు నిండి మరవెళ్లడం, భూగర్భజలాలు పెరగడం అక్కడి రైతుల జీవితాలనే మార్చేసింది. అంతేకాదు చుట్టుపక్కల గ్రామాల్లో సైతం బోర్లు రీచార్జ్ అయ్యాయి. వెరసి.. రైతులు పంటలను సాగు చేయడంతో కనుచూపు మేర భూమికి పచ్చని రంగేసినట్టు కనిపిస్తోంది. చాలా మంది రైతుల బోర్లలో మూడించుల వరకు నీరు వస్తుండటంతో పూర్తిస్థాయిలో పంటలను సాగు చేసుకుంటున్నారు. బీళ్లుగా ఉన్న భూములు ఒక్కసారిగా పచ్చదనం పరచుకోవడాన్ని వారు నమ్మలేకపోతున్నారు. ఇది కలగానే అనిపిస్తోందంటున్నారు.

చెరువు నిండకపోయుంటే

ఐదేళ్లుగా నీరు లేక పొలం బీడుగా మారింది. ప్రస్తుతం బోరులో కావాల్సినంత నీరు వస్తుండటంతో వరి సాగు చేశా. చెరువు నిండకపోయుంటే ఈ ఏడాది పరిస్థితి దయనీయంగా మారేది.



- పోతులయ్య, రైతు, పులేటిపల్లి

వేరుశనగకు రక్షక తడులు..

వర్షాలు పడకపోవడంతో ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పంట ఎండిపోతోంది. వేలాది రూపాయలు అప్పు చేసి, పంట పెట్టిన రైతు దీనిని చూసి, తీవ్ర ఆవేదన చెందుతున్నాడు. చెరువు నీరు వారికి కల్పతరువైంది. ప్రభుత్వం కొందరు రైతులకు రెయిన్‌గన్లను అందించడంతో చెరువు నీటితో రక్షక తడులిచ్చి, పంటను కాపాడుకుంటున్నారు. మరికొందరు స్ప్రింక్లర్ల ద్వారా వేరుశనగ పంటకు తడులను అందిస్తున్నారు. దాదాపు 50 ఎకరాల్లో రక్షకతడులతో వేరుశనగ పంటను కాపాడుతున్నారు.


పారుతున్న నీరు

నంద్యాలలో టీడీపీ విజయం

కళ్ల ముందు కనిపిస్తోంది

- 2019 ఎన్నికల్లో వాడాల్సిన అస్త్రాలను వైసీపీ ఇప్పుడే సంధించింది
- జగన్, రోజా, చక్రపాణిరెడ్డి ప్రసంగాలతోనే టీడీపీకి 30 వేల ఓట్ల మెజారిటీ

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, అనంతపురం

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం కళ్లముందు కనిపిస్తోందని మంత్రి కాలవ శ్రీనివాసులు అన్నారు. అక్కడ ప్రజలు టీడీపీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. నంద్యాల ఎన్నికల ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి 'ఆంధ్రజ్యోతి'కి పలు విషయాలు వెల్లడించారు.



ఆంధ్రజ్యోతితో మంత్రి కాలవ శ్రీనివాసులు

ప్రశ్న : నంద్యాల ఉప ఎన్నిక ఇటు టీడీపీకి అటు వైసీపీకి ప్రతిష్టాత్మకంగా మారింది. ఆ ఎన్నిక ప్రభావం అనంతపురం జిల్లాపై కూడా పడే అవకాశముంది. అక్కడి పరిస్థితి ఏంటి?

మంత్రి : నంద్యాల ఉప ఎన్నికల దురదృష్టకర పరిస్థితుల్లో వచ్చింది. ఎమ్మెల్యే భూమా నాగిరెడ్డి మరణంతో అక్కడ ఎన్నిక జరుగుతోంది. సంప్రదాయానికి భిన్నంగా నంద్యాలలో వైసీపీ అభ్యర్థిని నిలిపింది. టీడీపీలో ఉన్న శిల్పా మోహన్‌రెడ్డిని పార్టీ మార్పించి, మరీ టిక్కెట్టిచ్చింది. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు. వైసీపీకి తగిన గుణపాఠం చెబుతారు. నంద్యాలలో 40 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను అధికారంలో ఉన్న మేము పరిష్కరిస్తున్నాం. రూ.1300 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఓట్ల రూపంలో సీఎం చంద్రబాబును మెచ్చుకునేలా నంద్యాల ప్రజలు విశ్వాసంతో టీడీపీని గెలిపించాలని ఉన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు. ఇదీ అక్కడి పరిస్థితి.

ప్రశ్న : డబ్బు, అధికార బలంతో నంద్యాల ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే విమర్శ ఉంది. మరి.. దీనికి మీ సమాధానం?

మంత్రి : ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ప్రచారంలో ఉన్న ప్రజాప్రతినిధులకు నంద్యాలపై ఎటువంటి సంబంధాలుండవు. ఈ విషయం అందరికీ తెలుసు. జిల్లాలో కోడ్ అమల్లో ఉంది. పూర్తిగా అధికారుల పర్యవేక్షణలో నంద్యాల ఉంది. అభివృద్ధి పనులు కూడా వారి ఆధ్వర్యంలోనే సాగుతున్నాయి. అక్కడ ఎన్నిక ఏకపక్షం. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్నిరకాల సంక్షేమ పథకాలూ అమలు చేస్తోంది. వాటిని ప్రజలకు వివరిస్తూనే మేము ఓట్లడుగుతున్నాం. మా అభ్యర్థిని గెలిపించుకోడానికి మేము అక్రమాలకు పాల్పడాల్సిన అవసరమే లేదు. ఇంకొక మాట. 2019లో వాడాల్సిన అస్త్రాలను వైసీపీ ఇప్పుడే సంధించింది. నంద్యాలలో ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఇల్లిల్లూ తిరుగుతున్నారు. అయినా నంద్యాల ప్రజలను వారు మార్చలేరు. నంద్యాల అభివృద్ధిని చూడాలనీ, టీడీపీ రుణం తీర్చుకుని పార్టీని మరింత బలోపేతం చేయాలని వారు సంసిద్ధులుగా ఉన్నారు.

ప్రశ్న : 2019 ఎన్నికలకు నంద్యాల ఉప ఎన్నిక రెఫరెండం అవుతుందంటారా?

మంత్రి : మేమలా భావించడం లేదు. రెఫరెండం కానేకాదు. మూడేళ్ల చంద్రబాబు పాలనకు నంద్యాల ఉప ఎన్నిక ఆయనకు కృతజ్ఞత చెప్పేవిధంగా ఉంటుందనుకుంటున్నాం. మా పాలన పట్ల ప్రజలు చాలా సానుకూలతతో ఉన్నారు. జగన్ పరిస్థితి వికృతం. ఆయన వ్యక్తిత్వం, వ్యవహార శైలి విచిత్రంగా ఉన్నాయి. ఆయన మొదట నంద్యాల ఎన్నికల ప్రచారానికి వచ్చినపుడు సీఎం చంద్రబాబును నడి రోడ్డుపై తుపాకీతో కాల్చి చంపాలన్నారు. ఆ విషయాన్ని ఎన్నికల కమిషన్ ప్రశ్నిస్తే.. ఆవేదనతో ఆ ప్రకటన చేశానని చెప్పుకొచ్చారు. ఎన్నికల సంఘానికి వివరణ ఇచ్చిన రెండో రోజే మళ్లీ జగన్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబును ఉరి తీయాలంటాడు. అంటే ఏమిటి? మనిషిని భౌతికంగా ప్రాణాలు తీయడమే. భౌతికంగా మట్టుపెట్టడమే. ఇదే జగన్ నైజంగా కనిపిస్తోంది. ఒక పార్టీ అధ్యక్షుడి నోట ఇలాంటి మాటలు రావడం ఏ ప్రజాస్వామ్య వాదీ ఇష్టపడడు. ఆశించడు. అభిలషించడు. కాబట్టి ఇవన్నీ జగన్ తమకొచ్చే ఓట్లను పోగొట్టుకోవడమే. ఇంతెందుకు. నంద్యాలలోని మా పార్టీ కార్యకర్త నా దగ్గరకొచ్చి ఇలా అన్నాడు. 'జగన్, రోజా, చక్రపాణిరెడ్డి ముగ్గురూ టీడీపీకే మేలుచేస్తున్నారు.. వారి మాటలతో మనకు 30 వేల ఓట్ల మెజారిటీ రావడం ఖాయం. మీరు 20 వేల మెజారిటీకి కృషి చేస్తే చాలు..' అని. నిజంగా నంద్యాలలో జరిగే చర్చ ఇదే. సీఎం ఆశించినట్టు మాకు 50 వేల మెజారిటీ వస్తుంది. ఇక మంత్రి భూమా అఖిలప్రియను వైసీపీ నాయకులు చాలా బాధాకరంగా మాట్లాడుతున్నారు. ఆమె చుడీదార్ వేసుకుని, మగరాయుడిలా తిరుగుతున్నారంటూ వ్యాఖ్యానిస్తున్నారు. పవిత్ర తిరుమల ఆలయంలోనే చుడీదార్‌తో అనుమతి ఉంది. వారి కూతురులాంటి ఆమెను అలా అనడం సబబుకాదు. దీనిపై నంద్యాల మహిళలు ఆగ్రహంతో ఉన్నారు. పెద్దఎత్తున అసహ్యించుకుంటున్నారు. అలాంటి వారికి అధికారం ఇస్తే ఎలాంటి అకృత్యాలు చేస్తారో.. అని భయపడుతున్నారు. బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీకి ఇవి నిదర్శనాలు.

ప్రశ్న: ఇన్‌చార్జి మంత్రిగా నంద్యాల ఎన్నికల భారాన్ని సీఎం మీపై ఉంచారు. పార్టీ విజయానికి మీ ప్రణాళిక ఏమిటి?

మంత్రి : నేను రాజకీయాల్లోకి రావాలనుకుని రాలేదు. చంద్రబాబు నన్ను గమనించి అవకాశం ఇచ్చారు. వచ్చాను. అప్పట్నుంచి ఇప్పటి దాకా నన్ను ఆయన తన మనిషిగానే భావిస్తున్నారు. బాధ్యతలు పెడుతున్నారు. ఆయన చెప్పిన పనిచేయడం తప్ప నాకు వేరే ఆలోచన ఉండదు. నంద్యాల ఎన్నిక నాకు వచ్చిన మంచి అవకాశం. పార్టీ రుణం తీర్చుకోడానికి మరింత కష్టపడి పనిచేయడానికి నాకు మంచి అవకాశం. సీఎం చంద్రబాబుపై ప్రజలకు అచంచలమైన నమ్మకముంది. నంద్యాలలో టీడీపీ నాయకులు మంచి టీం వర్క్ చేస్తున్నారు. అదిమంచి ఫలితాలనిస్తుంది. అదే మా ప్రణాళిక.

ప్రశ్న : నంద్యాలలో కాంగ్రెస్ కూడా అభ్యర్థిని బరిలో దింపింది. దీనివల్ల ఎవరికి లాభం?

మంత్రి : కాంగ్రెస్ అభ్యర్థి నంద్యాల బరిలో ఉండడం వల్ల ఎవరికీ లాభం ఉండదని నా అభిప్రాయం. అది కాంగ్రెస్‌కే నష్టం. ప్రజలు ఆ పార్టీని పట్టించుకోరు. మూడేళ్ల తరువాత ఆ పార్టీ మూలుగు తోందనుకుంటారు. కాంగ్రెస్ పెద్ద పోటీకాదు. పెద్ద ప్రభావమేమీ ఉండదు.

ప్రశ్న: నంద్యాల ఎన్నికలకు రూ.2 వేల కోట్లు చేతులు మారుతుందని ప్రతిపక్షాల విమర్శ. దీనికి మీ సమాధానం?

మంత్రి: నంద్యాలలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి రాజకీయ జీవితం చూస్తే ఆయన ప్రజల బాగోగులు కాకుండా డబ్బునే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారు. గత ఎన్నికల్లో కూడా ఆయన డబ్బునే నమ్ముకున్నారనే అభిప్రాయాలున్నాయి. నేను మాత్రం ఎప్పుడూ నంద్యాల ఎన్నికను చూడలేదు. ఇప్పుడైతే ఆయన ప్రజల్లో తిరగడం లేదు. ఊరూరా తిరిగి ప్రజలను ఓట్లడగడం లేదు. ఓటరు వద్దకు వెళ్లి, ఓటు అడగలేని పరిస్థితిలో ఉన్నాడంటే మరి ఆయన పూర్తిగా ఎన్నికను వదిలేసైనా ఉండాలి.. లేదంటే డబ్బు సంచులున్నాయనే భ్రమలోనైనా ఉండాలి. నంద్యాల ఉప ఎన్నికలో డబ్బు పని చేయదు. వైసీపీకి ప్రయోజనం ఉండదు.

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **What is PMVVY? Give details.**
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. **When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?**
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. **MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?**
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. **Current Account and Saving Account (CASA) deposits are called as what?**
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. **Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?**
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. **A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?**
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. **About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?**
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. **The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .**
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. **Which type of General Insurance Policies can be purchased online?**
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. **When a person can renew his general insurance policy?**
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. **Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?**
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. **What is the premium per member under PMSBY?**
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. **Who is the Master Policy Holder for PMSBY?**
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

14. **What is "Group insurance"?**
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. **What is the method of Appropriation of Premium in PMSBY?**
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. **Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?**
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. **Who can approach Insurance Ombudsman?**
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. **Is there any time limit to approach the insurance ombudsman?**
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. **When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?**
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. **Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?**
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. **"Health insurance business" means the effecting of contracts for which of the following ?**
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. **No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)**
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. **A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?**
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. **State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?**
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. **Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?**
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. **The second life insurer in India to go public soon?**
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

		7) a	12) a	17) c	22) a
		8) a	13) c	18) a	23) a
1) e	4) c	9) e	14) b	19) b	24) d
2) b	5) d	10) a	15) d	20) c	25) a
3) b	6) e	11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 20
కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు
విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2
వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు
అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26
చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027
వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030
వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది
రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30
చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005
వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్‌ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్డన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్‌ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్‌ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టొగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) అంఢ్రొమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ఫ్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ఫ్రోటోస్ఫియర్ బి) కరోనా
సి) క్రోమోస్ఫియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్ఫియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) డి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్‌ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్‌ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

తక్షణమే విధుల్లో చేరండి

13 మంది వైద్యుల నియామకం

అనంతపురం వైద్యం: వైద్యులుగా ఎంపికైన 13 మందీ తక్షణమే విధుల్లో చేరి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా జేసీ-2 సయ్యద్ ఖాజామొహిద్దీన్ సూచించారు. స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో వైద్యులుగా ఎంపికైన అభ్యర్థులకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, సర్వజనాస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు ఈసందర్భంగా నియామక పత్రాలందజేశారు. ఈ సందర్భంగా ఖాజామోహిద్దీన్ మాట్లాడుతూ జిల్లాలో ఖాళీగా ఉన్న 37 పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా మొదటి విడతలో 17 మందిని, రెండవ విడతలో 13మందిని ఎంపిక చేశామన్నారు. మిగిలిన పోస్టులను తదుపరి ప్రక్రియలో భర్తీ చేస్తామన్నారు. కాబట్టి వైద్యులుగా ఉద్యోగాలు పొందిన వారందరూ విధుల్లో సక్రమంగా పనిచేస్తూ పేద ప్రజలకు మెరుగైన వైద్యమందించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ ఉద్యోగులు, సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్ల

ప్రమోషన్లు షురూ..!

23న డీపీసీ నిర్వహణకు నిర్ణయం

అనంతపురం కలెక్టరేట్: రెవెన్యూ శాఖలో డిప్యూటీ తహసీల్దార్లకు ప్రమోషన్లకు మార్గం సుగమమయింది. ఈమేరకు ఈనెల 23వతేదీ విజయవాడలో డీపీసీ నిర్వహించాలని సీసీఎల్ఏ అనిల్‌చంద్రపునేత నిర్ణయించారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏడుగురు డిప్యూటీ తహసీల్దార్లు పదోన్నతుల జాబితాలో ఉన్నారు. వీరిలో అనిల్‌కుమార్, జయరామప్ప, నారాయణ, రామశేఖర్, రామాంజనేయులురెడ్డి, భాస్కర్‌నారాయణ, ఓబన్న ఉన్నారు. వీరికి తాజా గా జరిగే డీపీసీలో తహసీల్దార్లుగా పదోన్నతి లభించనుంది. డీపీసీ నిర్వహించేందుకు తేదీ ఖరారు చేయడంలో సహకరించిన సీసీఎల్ఏకి, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుకు జిల్లా రెవెన్యూ ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జయరామప్ప, నీలకంఠారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అటెండర్ నుంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్నేళ్లుగా ఆయా కేడర్లల్లో ఉద్యోగులు పదోన్నతుల కోసం నిరీక్షిస్తున్నారన్నారు. ఇదివరకే జిల్లా యంత్రాంగానికి తాము విన్నవించామని, ఇప్పటికైనా ఆ మేరకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు

457 మంది హాజరు

అనంతపురం కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ)ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు 457 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ, ఇంటర్ కళాశాలల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష కొనసాగింది. డీఆర్ఓ మల్లీశ్వరీదేవి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. తొలిరోజు 688 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా.. 457 మంది హాజరయ్యారు.మిగిలిన 231 మంది గైర్హాజరయ్యారు. ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు వసంత, కుమార్‌రాజా, సురేష్‌బాబు పరీక్షా కేంద్రాల్లోనే ఉండి పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. ఈ పరీక్షలకు లైజనాఫీసర్‌గా సురేష్‌బాబు, అసిస్టెంట్ లైజనాఫీసర్లుగా నాగభూషణం, జయరాముడు వ్యవహరించారు.

బేల్దారి అనుమానాస్పద మృతి

గోరంట్ల రూరల్: మండలంలోని దిగువగంగంపల్లికి చెందిన బేల్దారి ఆదినారాయణ (45) బుధవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఇతడు గతంలో గ్రామం వద్దగల క్వారీలో పనిచేస్తుండేవాడు. ఇటీవల ఆ పని మానేసి, బేల్దారి పనికెళ్లేవాడు. ఈ నేపథ్యంలో తండాకు చెందిన మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. బుధవారం రాత్రి 9గంటల సమయంలో మద్యం సేవించి కాలినడకన తండాకు బయల్దేరాడు. దారి మధ్యలో రోడ్డుపక్కన బండరాయిపై నుంచి పడి మరణించినట్లు అక్కడి పరిస్థితిని బట్టి తెలుస్తోంది. తల నేలపై పడగా, నుదుటిపై గాయం ఉండటం, చెవి, నోటి నుంచి రక్తం రావడంతో మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ మేరకు ఆదినారాయణ భార్య మునెమ్మ, కుమారుడు తేజ.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

నిర్వహణ అధ్వానం

జడ్పీ హైస్కూళ్లలోని వనరుల తీరుపై అసంతృప్తి

హిందూపురం డివిజన్‌లో పర్యటించిన కేంద్ర బృందం

తొలి రోజు మూడు ఉన్నత పాఠశాలల తనిఖీ

ఆర్ఎంఎస్ఏ పథకాల పరిశీలన

అనంతపురం అర్బన్: ఉన్నత పాఠశాలల వనరుల కోసం ఆర్ఎంఎస్ఏ పథకాల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల పరిశీలనకు కేంద్ర బృందం జిల్లాకు చేరుకుంది. బుధవారం నుంచే పర్యటించాల్సి ఉన్నా.. అనివార్య కారణాల వల్ల గురువారం జిల్లాకు చేరుకుంది. ముగ్గురు ప్రతినిధులు ఢిల్లీ నుంచి బెంగళూరుకు వచ్చి, అక్కడి నుంచి వాహనాల్లో జిల్లాలోకి అడుగుపెట్టారు. మార్కెటింగ్ రీసెర్చ్ సంస్థకు చెందిన వాసుదేవన్ క్రిష్ణమూర్తి, తరుణ్‌కుమార్, ఫ్రెన్సీ జిల్లాకు వచ్చారు. వీరు తొలిరోజు హిందూపురం డివిజన్ పరిధిలోని పాఠశాలలను పరిశీలించారు. సేవామందిరం కొట్నూరు, సోమందేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ప్రతి పాఠశాలలోనూ ప్రధానంగా తరగతిగదులు పిల్లలకు సరిపడేలా ఉన్నాయా..? అలాగే ల్యాబ్, లైబ్రరీ, మరుగుదొడ్లు, తాగునీరు, బోధన, శుభ్రత వంటి అంశాలను పక్కాగా పరిశీలించారు. అయితే నిర్వహణ తీరుపై తొలిరోజు కేంద్ర సర్వే ప్రతినిధుల బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. దీనికి ప్రధానకారణం పిల్లలకు అవసరమైన తరగతి గదులు లేకపోవడమే. వారు ఇరుకు గదుల్లో కూర్చోవడం కనిపించింది. ల్యాబ్‌లు, లైబ్రరీలను మూలన పడేయడం, మరుగుదొడ్ల మెయింటెనెన్స్ సరిగాలేకపోవడం గుర్తించారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛగ్రంథాలయ అంటున్నా... పాఠశాలల్లో అపరిశుభ్రత కనిపించడంతో కమిటీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కమిటీ మరో రెండురోజులు అంటే శుక్ర, శని వారాల్లో జిల్లాలోని మరిన్ని పాఠశాలలను పరిశీలించనుంది. విద్యాశాఖ ముందస్తుగా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసుకున్నా.. పరిశీలనలో నిర్వహణ తీరు అధ్వానంగా ఉన్నట్లు కమిటీ తేల్చింది. ఈ నేపథ్యంలో ఇతర పాఠశాలల పరిస్థితి ఎలా ఉంటుందోనని అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఈ నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి కమిటీ అందించనుంది.

చీకటిమయం!

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యుత్ సమస్యలతో జిల్లాలోని వినియోగదారులు సతమతమవుతున్నారు. సుమారు 8 నెలలుగా పరిష్కార వేదిక అటకెక్కింది. విద్యుత్ ఉన్నతాధికారులు నిద్రమత్తులో జోగుతున్నారు. వినియోగదారుల సమస్యలపై వారు ఏమాత్రం దృష్టి సారించడం లేదు. మొత్తమ్మీద పేరుగొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లు తయారయింది విద్యుత్ శాఖ పరిస్థితి. ఆ శాఖలో ఏఈ, ఏడీఈ, డీఈ.. ఇలా పదుల సంఖ్యలో అధికారులున్నా ప్రయోజనం కనిపించడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం, నిర్లక్ష్య ధోరణితో వినియోగదారులకు సమస్యలు తప్పడం లేదు. స్థానికంగా గల విద్యుత్ కార్యాలయాలకు వెళ్లినా పట్టించుకునే నాథుడే లేడు. జిల్లాలోని ప్రతి మండలంలోనూ ఇదే పరిస్థితి. తమ సమస్యలు పట్టించుకునేవారే లేకపోవడంతో ఎవరితో చెప్పుకోవాలో దిక్కుతోచక రైతులు, వినియోగదారులు సతమతమవుతున్నారు. దీనికితోడు జిల్లా ఉన్నతాధికారులు నిద్రమత్తులో జోగుతుండడంతో వినియోగదారుల కష్టాలు మరింత ఎక్కువవుతున్నాయి.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలో అనంతపురం, గుత్తి, కదిరి, కళ్యాణదుర్గం, రాయదుర్గం డివిజన్లున్నాయి. ఒక్కొక్క డివిజన్‌లో డివిజన్‌స్థాయి అధికారులు, ఏడీఈలు, ఏఈలు ఉన్నారు. అలాగే జిల్లాలోని అన్ని మండలాలకూ ఏఈలున్నారు. అయినా వినియోగదారుల సమస్యలు మాత్రం పరిష్కారరం కావడం లేదు. అధికారులు ప్రతి రోజూ కార్యాలయానికి వచ్చి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఆ శాఖ వర్గాల నుంచే వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయాలకు వచ్చే వినియోగదారుల సమస్యలపై వారు ఏమాత్రం దృష్టి సారించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. చివరికి అధికారులు చేయాల్సిన పనులు కూడా కిందిస్థాయి ఉద్యోగులు, సిబ్బంది చేత చేయిస్తున్నారనే విమర్శలున్నాయి.

అటకెక్కిన పరిష్కార వేదిక..

వినియోగదారుల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని.. వాటికి తక్షణ పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను 2010లో ప్రారంభించింది. మొదట్లో సంస్థ ప్రధాన కార్యాలయంలో దాన్ని నిర్వహించే వారు. అయితే అంతదూరం వినియోగదారులు రాలేరనే నెపంతో విద్యుత్ సర్కిల్ కార్యాలయాల్లోనే శ్రీకారం చుట్టారు. ఈక్రమంలో ప్రతి నెలా సర్కిల్ కార్యాలయాల్లో ఆ కార్యక్రమం నిర్వహించేవారు. ఆ తరువాత డివిజన్‌స్థాయి కార్యాలయాల్లో వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ప్రవేశపెట్టారు. దీంతో వినియోగదారులు తమ సమస్యలను అక్కడికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం చేయించుకునేవారు. అయితే ప్రస్తుతం ఉన్నతాధికారులు ఆ కార్యక్రమానికి స్వస్తి పలికారు. 8 నెలుగా జిల్లాలో ఆ కార్యక్రమ నిర్వహణ జరగలేదు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు సమస్యలతో సతమతమవుతున్నారు.



ప్రచారం కల్పించడంలోనూ అధికారులు విఫలం..

వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అంతగా వినియోగదారులు ఆసక్తి చూపేవారు కాదు. కార్యక్రమంపై వినియోగదారులకు అవగాహన కల్పించడంలోనూ అధికారులు విఫలమయ్యారు. నిబంధనల మేరకు ప్రతి ఏడీఈ పరిధిలో స్థానిక సిబ్బంది ద్వారా కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది. ప్రచార లోపం కారణంగా ప్రారంభంలో రెండు, మూడు ఫిర్యాదులు మాత్రమే వచ్చేవి. అయితే కాలక్రమేణా వినియోగదారుల్లో అవగాహన పెరిగింది. దీంతో కార్యక్రమం నిర్వహించినప్పుడల్లా ఆయా ప్రాంతాల్లో పదుల సంఖ్యలో ఫిర్యాదులు వచ్చేవి. మూడేళ్ల క్రితం నమోదైన గణాంకాలే ఇందుకు నిదర్శనం. 2013-14లో 100కుపైగా ఫిర్యాదులందాయి. 2014-15లోనూ అదే స్థాయిలో.. అంటే 108, 2015-16లో 121 ఫిర్యాదులు వచ్చాయి. అయితే ఆ తరువాత అధికారులు కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించకపోవడంతో 2016-17లో కేవలం 35 ఫిర్యాదులే అందాయి. కాగా..ఈఏడాది ప్రారంభం నుంచి ఒక్కసారంటే.. ఒక్కసారి కూడా కార్యక్రమం నిర్వహణకు నోచుకోలేదు. జిల్లా అధికారులు పూర్తిగా దానికి స్వస్తి పలికారు. కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తే మంచి ఫలితాలు వస్తాయని, అయితే అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదనే ఆరోపణలున్నాయి. అధికారులు ఇప్పటికైనా కార్యక్రమాన్ని నిర్వహిస్తే వినియోగదారులకు ఉపయుక్తంగా ఉంటుందనే వాదనలు ఆ శాఖ వర్గాల నుంచే వినిపిస్తుండడం గమనార్హం. మరి అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

త్వరలో కార్యక్రమం నిర్వహిస్తాం

: నారాయణ నాయక్, డీఈ, అనంతపురం

ఈ ఏడాది ప్రారంభం నుంచి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించలేకపోయిన మాట వాస్తవమే. వినియోగదారులు సరిగా హాజరు కానందునే ఆ కార్యక్రమం నిర్వహించ లేదు. ఏదిఏమైనా త్వరలోనే నిర్వహిస్తాం. అలాగే వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

సామాజిక తనిఖీ సిబ్బంది

ఖర్చు రూ. 1.50 లక్షలు

అవినీతి బహిర్గతం రూ. 18,323

తలుపుల: తలుపుల మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల పై సామాజిక తనిఖీబృందం 1.50 లక్షల రూపాయలు ఖర్చుచేసి.. రూ. 18,323ల అవినీతిని బహిర్గతం చేసింది. 'కొండను తవ్వి ఎలుకను పట్టడమంటే ఇదే'నని దీనిపై పలువురు చర్చించుకోసాగారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ కే పోలప్ప అధ్యక్షతన గురువారం పదవ విడత సామాజిక ప్రజా వేదిక నిర్వహించారు. తలుపుల మండలంలో ఈనెల 3నుంచి 30 మంది సిబ్బంది సామాజిక తనిఖీలు నిర్వహించారు. 2016వ సంవత్సరం జూన్ నుంచి 2017 మే వరకు చేపట్టిన ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, అటవీశాఖ పనులపై రూ.10,78,39,690లు ఖర్చు చేశారు. వీటిపై సామాజిక తనిఖీ సిబ్బంది శోధించి తక్కువ స్థాయిలో అవినీతిని బహిర్గతం చేశారు. అన్ని పంచాయతీల్లోనూ వానపాముల కోసం కట్టిన తొట్టెలు, పైకప్పులు, గోడలపై రాతలు రికార్డుల్లో చూపి తనిఖీల్లో తొట్టెలు మాత్రమే ఉన్నాయని, అందులో వానపాములు లేవని, దీంతో అవినీతి జరిగిందని తేల్చారు. అడవుల్లో నాటిన మొక్కలకు అధికంగా ఖర్చు చేశారని, తనిఖీల్లో ఎక్కడా మొక్కలు కనిపించ లేదని వీఎస్ఏలు పేర్కొన్నారు. సీసీ రోడ్లకు అదనంగా బిల్లులు చెల్లించారని, తవ్విన ఫారంపాండ్లను రైతులు పూడ్చివేశారని పేర్కొన్నారు. పులిగుండ్లపల్లి గ్రామ పంచాయతీలో అత్యధికంగా పండ్ల తోటల పెంపకం పై అవినీతి జరిగినట్లు గుర్తించారు. పొలతలవాండ్లపల్లి పంచాయతీకి చెందిన ఉపాధి కూలీ ఉత్తన్న అనారోగ్యంతో ఉన్నాడు. ఇతను పనిచేసినట్లు మస్టర్లు తయారు చేసి రూ. 7 వేలు స్వాహా చేసినట్లు పేర్కొన్నా రు. మరికొన్ని చోట్ల మస్టర్లలో అధికారుల సంతకాలు లేకున్నా.. బిల్లులు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఉపాధి పనుల కోసం రూ. 7,13,88,666లు, పంచాయతీ రాజ్ పథకం కింద రూ. 3,60,99,025లు , అటవీశాఖ కింద రూ. 3,52,250లు ఖర్చు చేశారన్నారు. సామాజిక తనిఖీ బృందం 30 మంది వీఎస్ఏలు, 8 మంది డీఆర్‌పీలు కలిసి 15 రోజుల పాటు అన్ని పనులపై తనిఖీలు నిర్వహించి రూ. 18,323లు అవినీతి వెల్లడైనట్లు గ్రామసభలో పేర్కొన్నారు. ఈ అవినీతి డబ్బులు కూడా సంబంధిత వారి నుంచి రికవరీ చేశారు.

ఈ కార్యక్రమంలో డ్వామా అడిషనల్ పీడీ టీ రాజేంద్రప్రసాద్, డిప్యూటీ విజిలెన్స్ ఆఫీసర్ కే చంద్రభాస్కర్‌రావు, క్వాలిటీ కంట్రోలర్ రవీంద్రనాథ్, ఎంపీడీఓ కే పోలప్ప, ఏపీఓ హారున్ రషీద్, పింఛన్ల టీఓటీ ఎస్ ఖాజాబాష, ఏపీఓఎస్ ఎస్ వీ రామాంజనేయరెడ్డి, ఎస్ఆర్‌పీ వై లక్ష్మీనారాయణ, ఏవీడీ సాజిద్, ఇన్‌చార్జి ఏపీఓ పీవీ మోహన్ , టీఏలు , ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు ఖాయం

డీ హీరేహాళ్ : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధిస్తుందని ఆ పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. గురువారం డీ హీరేహాళ్‌లో వారు విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ ఓడిపోతుందన్న భయంతోనే జగన్ నోరుజారుతున్నారన్నారు. జగన్ ఎన్ని జన్మలెత్తినా తన కోరిక నెరవేరదన్నారు. నోరుజారే రోజాకు ఇప్పటికే సరైన సమాధానం చెప్పారని, జగన్‌కు కూడా ప్రజలు ఓట్ల ద్వారా బుద్ధి చెబుతారన్నారు. టీడీపీ గెలిస్తేనే నంద్యాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ హనుమంత రెడ్డి, సీనియర్ నాయకుడు కాదలూరు మోహన్‌రెడ్డి, గొడిశెలపల్లి రాళ్ల తిమ్మారెడ్డి, నాగళ్లిరాజు, అంగడి రాజశేఖర్, మొండి మల్లికార్జున, పెద్దమడి ఆనందరెడ్డి, ఫోటో శ్రీనివాసులు, పులకుర్తి ప్రకాష్ పాల్గొన్నారు.

లోకల్ గైడ్ localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు శుక్రవారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** నేనే రాజు నేనే మంత్రి
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్‌వీ సినిమాక్స్ : ఫిదా
కణేకల్లు - **శ్రీ చిక్కణ్ణేశ్వర :** జయ జానకి నాయక
ఉద్దేహాళ్ : **తాజ్** : లై

అధ్యాపకుడిని నియమించాలని విద్యార్థుల నిరసన



కళాశాల గేటు ఎదుట బైఠాయించిన విద్యార్థులు

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాటనీ సబ్జెక్టుకు అధ్యాపకుడిని నియమించాలని కోరుతూ విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిరసనగా గురువారం కళాశాల కళాశాల ప్రధాన గేటు వద్ద నేలపై బైఠాయించి ఆందోళన చేశారు. బాటనీ అధ్యాపకులు లేకపోవడంతో చదువులు కుంటుపడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఉన్నతాధికారులు స్పందించి అధ్యాపకుడిని నియమించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

వివాదాస్పద ఇంటి నిర్మాణం నిలిపివేత



వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని 9వ వార్డులో వివాదాస్పదంగా ఉన్న ఇంటి నిర్మాణాన్ని గురువారం తహసీల్దార్ నాగరాజు నిలిపివేశారు. సర్వే నెంబర్ 232లో తనకు సంబంధించిన స్థలంలో పది అడుగులు వడ్డే చిన్న సిద్దప్ప ఆక్రమించుకుని ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు స్థల యజమాని డాక్టర్ ఇబ్రహీమ్‌ఖాన్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తహసీల్దార్ నాగరాజు, వీఆర్వో గోవిందు పరిశీలించారు. ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని వడ్డే సిద్దప్పను కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పొరాళ్ల పురుషోత్తమ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రుచిగా వండకపోతే చర్యలు తప్పవు

రాయదుర్గంరూరల్ : ప్రభుత్వం విద్యార్థుల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని, భోజనం రుచికరంగా వండిపెట్టకపోతే ఏజెన్సీలపై చర్యలు తప్పవని ఎంపీడీవో శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం వేపరాల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన తనిఖీచేసి మధ్యాహ్న బోజనాన్ని రుచి చూశారు. ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు వంటలు వండిపెట్టాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో హాజరు శాతాన్ని పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ తిమ్మక్క, గ్రామస్థులు వన్నూరప్ప, పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మౌలిక వసతుల మెరుగుకు కృషి : చైర్‌పర్సన్

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని మున్సిపల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం జ్యోతి పేర్కొన్నారు. పురపాలక సంఘం కార్యాలయంలోని ఆమె చాంబర్‌లో గురువారం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టుల వివరాలు, రేషనలైజేషన్‌పై అభిప్రాయ సేకరణ, పాఠశాలల్లోని సమస్యలను ఆమె అడిగి తెలుసుకున్నారు. పొట్టి శ్రీరాములు పాఠశాలలో ఎస్ఎస్ఏ గ్రాంట్ కింద మంజూరైన మరుగుదొడ్లు, నూతన గదుల నిర్మాణం రెండేళ్లయినా పూర్తి కాలేదని ఉపాధ్యాయులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. బీజీ తిలక్, ఏకేపీపీ, ఇందిరా బస్తీ, డీపెప్, చంద్రబాబునాయుడు కాలనీల్లో ఉన్న పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు వివరించారు. పుస్తకాలు పూర్తిస్థాయిలో విద్యార్థులకు సరఫరా కాలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రధానంగా మరుగుదొడ్లు, నీటి వసతి సక్రమంగా లేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె హామీనిచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉందిని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యాధికారిణి నాగమణి, మున్సిపల్ అధికారులు రమణ, జరీనా పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఎం జ్యోతి

రూ. 2కే బిందె నీటినివ్వండి : పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు ప్రైవేటు వాటర్‌ప్లాంట్ నిర్వాహకులు రూ.2కే బిందె నీటిని ఇవ్వాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి కోరారు. పురపాలక సంఘం కార్యాలయంలోని ఆమె చాంబర్‌లో గురువారం ప్రైవేటు వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కమిషనర్ మోతీకృష్ణ, డీఈ పొరాళ్ల సురేష్, ఏఈ వీరేష్, కౌన్సిలర్ వై వెంకటేశులు, వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సోమ పాండు, ఉమాశంకర్, నాగభూషణం, శివప్రసాద్, రాఘవేంద్ర, హరీష్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ఎస్ఎస్ ట్యాంకుకు హెచ్చెల్సీ నీటిని విడుదల చేసేంతవరకు పురపాలక సంఘం పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా ప్రైవేటు వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సహకరించాలని కోరారు. దీనిపై నిర్వాహకులు సానుకూలంగా స్పందించారు.

అభయాంజనేయస్వామి రథోత్సవం ప్రారంభం

రాయదుర్గంటౌన్ : పట్టణంలోని చెక్‌పోస్ట్ వద్ద వెలసిన అభయాంజనేయస్వామి 6వ రథోత్సవ వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా ఉదయం 7 గంటలకు స్వామివారికి పంచామృతాభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విగణం, దేవతానాంది, కలశ స్థాపన, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు బ్రాహ్మణులకు అన్నదానం చేశారు. సాయంత్రం 5 గంటలకు దీక్ష హోమం, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శుక్రవారం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. 19వ తేదీన ఉదయం 8.30 గంటలకు రథాంగ హోమం, 11 గంటలకు మడుగుతేరు, హారతి, కలశాలతో ఊరేగింపు, మధ్యాహ్నం 12 గంటలకు అన్నదానం, సాయంత్రం 4 గంటలకు బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కోదండ సత్యనారాయణ, కార్యదర్శి బీఎన్ ప్రసాద్ తెలిపారు. భక్తాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు.



ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి

పంటల నమూనా పరిశీలన

డీ హీరేహాళ్ : మురడి గ్రామంలో తహసీల్దార్ ఖతీజున్‌కుబ్రా గురువారం పంట పొలాలను పరిశీలించారు. ప్రస్తుతం రైతులు ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు. ఏయే పంటలు సాగు చేశారనే అంశాలను తెలుసుకోవడంతో పాటు పంట పొలాలకు జియోట్యాగింగ్ ద్వారా రికార్డు చేశారు. ఆమె వెంట వీఆర్వోలు ఉన్నారు.

మల్లాపురంలో రెవెన్యూ గ్రామసభ

రాయదుర్గంరూరల్ : మల్లాపురం గ్రామంలో గురువారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహించినట్లు వీఆర్వోలు కృష్ణకీర్తి, ఇమ్రాన్ తెలిపారు. రైతులు చిన్న చిన్న సమస్యలుంటే రెవెన్యూ సభలో పరిష్కరించుకోవచ్చునన్నారు. కార్యక్రమానికి 11 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు కోసం ఆరు, అడంగల్‌లో సవరణల కోసం ఐదు దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, గ్రామస్థులు పాల్గొన్నారు.

కణేకల్లులో : రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం బ్రహ్మసముద్రం గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు నాలుగు ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీవాణి పేర్కొన్నారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల కోసం రెండు, అడంగల్‌లో సవరణ కోసం ఒకటి, పేరు సవరణకు మరొక అర్జీ వచ్చినట్లు తెలిపారు. రైతులు అందజేసిన ఫిర్యాదులను విచారించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ పోతన్న, సర్పంచ్ లోకేష్‌గౌడ్ పాల్గొన్నారు.



కణేకల్లులో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

మృతుడి కుటుంబానికి తక్షణ సాయం అందజేత



బాధితురాలికి నగదు అందజేస్తున్న సర్పంచ్

రాయదుర్గంరూరల్ : కొంతానపల్లి పంచాయ తీ ఎర్రగుడి గ్రాం తానికి చెందిన హనుమంతప్ప (35) అనారోగ్యం తో మృతి చెందడంతో చంద్రన్న బీమా కింద తక్షణ సహాయంగా రూ.5 వేలు సర్పంచ్ హనుమంతు, కన్వీనర్ హనుమంతు బాధితులకు అందించారు. గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బీమామిత్ర విశాల్, చిట్టెమ్మ, టీడీపీ నాయకులు వీరేష్, సోమశేఖర్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లు ప్రతి ఇంటికి ఏర్పాటు చేసుకోవాలి



గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

రాయదుర్గంరూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల ఏర్పాటును గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగరాజు ప్రజలకు సూచించారు. గురువారం టీ వీరాపురం, వేపరాల, రేకులకుంట, జుంజురాంపల్లి గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవో అప్పస్వామినాయుడు, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీడీఎస్‌ల సమ్మె

కణేకల్లు : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జీడీఎస్ ఉద్యోగులు చేపడుతున్న సమ్మె రెండో రోజూ కొనసాగింది. స్థానిక సబ్ బ్రాంచ్ పోస్ట్ కార్యాలయం ముందు గురువారం కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాలకు చెందిన 38 మంది గ్రామీణ తపాలా సేవకులు ఆందోళన చేపట్టా రు. కార్యక్రమంలో షరీఫ్, సత్యనారాయణ, ధనుంజయ, వీరభద్రగౌడ్, మంజునాథ, సాయి ప్రసాద్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

22న ఆర్టీసీ ఈయూ సభ్యులకు శిక్షణ తరగతులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్మికులకు ఈ నెల 22న శిక్షణతరగతులు నిర్వహించనున్నట్లు ఆయూనియన్ ప్రాంతీయ కార్యదర్శి పీఎస్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని వీకే భవన్‌లో 22వ తేదీ ఉదయం 10.30 గంటలకు శిక్షణతరగతులు ప్రారంభమవుతాయన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీ రావు, రాష్ట్ర నాయకుడు జీడీ ప్రసాద్‌రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ నరసయ్యతో పాటు రాష్ట్ర నాయకులు, జోనల్ నాయకులు హాజరవుతారన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని డిపోల అధ్యక్ష కార్యదర్శులు, జోనల్, రీజనల్ కమిటీ సభ్యులు హాజరుకావాలని సూచించారు.

తగ్గిన ఉల్లి ధర

మడకశిర అర్బన్: వారం క్రితం రూ.40లు పలికిన ఉల్లి ధర ప్రస్తుతం కాస్త తగ్గింది. మడకశిర వారపు సంతలో గురువారం కిలో ఉల్లి రూ.25ల ధర పలికింది. ధరలు అధికంగా ఉన్నప్పుడు అరకిలో కొనుగోలు చేసి సరిపెట్టుకున్న వారు ప్రస్తుతం ధరలు తగ్గడంతో రూ.50లు వెచ్చించి రెండు కిలోల వరకు కొనుగోలు చేయడం విశేషం.

అక్టోబర్ 8న వీకే శతజయంత్యుత్సవాలు

అనంతపురం సెంట్రల్: అక్టోబర్ 8న వీకే ఆదినారాయణ రెడ్డి శత జయంత్యుత్సవాలు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ తెలిపారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సులు, సెమినార్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాటిలో భాగంగా హంద్రీనీవా సామర్థ్యాన్ని 40 నుంచి 100 టీఎంసీలకు పెంచాలనే విషయమై ఈనెల 20న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రాయదుర్గంలో 22న, రాప్తాడులో 28న, గుంతకల్లులో 29న సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. చేనేత రంగంపై జీఎస్టీని ఎత్తివేయాలని కోరుతూ ధర్మవరంలో పెద్దఎత్తున సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. 30న పుట్టపర్తిలో భారీ బహిరంగ సభ, 31న గార్లదిన్నెలో రైతాంగ సదస్సు నిర్వహించనున్నామన్నారు. సెప్టెంబర్ 1న కదిరిలో సెమినార్ నిర్వహించి కరువు పరిస్థితులపై వివరిస్తామన్నారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: లై
గౌరి	: ఫిదా
గాయత్రి	: 1947 ఇండిపెండెన్స్‌డే సపరేషన్
గౌతమి	: గౌతమ్‌నంద
త్రివేణి	: ఆనందో బ్రహ్మ
తరంగిణి	: నక్షత్రం
తేజస్విణి	: టాయ్‌లెట్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: జయ జానకీ నాయక
స్వప్న	: గజ్జెల గుర్రం
శ్రీవెంకటేశ్వర	: జయ జానకీ నాయక
నీలిమా	: రారండోయ్ వేడుక చూద్దాం




గుండుమల తిప్పేస్వామి కుమార్తె వివాహానికి హాజరైన ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి

వైభవంగా ఎమ్మెల్సీ గుండుమల కుమార్తె వివాహం

మడకశిర టౌన్: ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుమార్తె రూపశ్రీ వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. బెంగళూరులోని గాయిత్రీ విహార్ సాగర్ కళ్యాణ మండపంలో విజయ్‌కుమార్‌తో ఆమె వివాహవేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మంత్రులు పరిటాల సునీత, జవహర్, ఎంపీలు జేసీ దివాకర్‌రెడ్డి, నిమ్మల కిష్టప్ప, ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కర్ణాటకకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పలు పార్టీల నాయకులు హాజరయ్యారు. నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. మడకశిర నియోజకవర్గం నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి పలువురు ప్రముఖులు వివాహ వేడుకలకు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.




నిరుపయోగంగా ఉన్న స్త్రీశక్తి భవనం, చెదలుపట్టి పాడైన ప్రధాన ద్వారం

ప్రారంభానికి నోచుకోక

దెబ్బతింటున్న స్త్రీశక్తి భవనం

రూ.25 లక్షల నిధుల దుర్వినియోగం

గోరంట్ల రూరల్: స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో నూతనంగా నిర్మించిన స్త్రీశక్తి భవనం పూర్తయి రెండేళ్లవుతున్నా ప్రారంభానికి నోచుకోలేదు. ఐకేపీ కార్యాలయం కోసం రూ.25లక్షల ఖర్చుతో భవనం నిర్మించారు. అయితే అధికారులు, ప్రజాప్రతినిధులు.. దాని ప్రారంభం గురించి పట్టించుకోకపోవడంతో కాలక్రమేణా దెబ్బ తింటోంది. ప్రధాన ద్వారం చెదలు పట్టడంతో తలుపు విరిగిపోయింది. తలుపులు లేకపోవడం, గ్రామం చివరన భవనం ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఈ విషయమై ఎంపీడీఓ ఆజాద్‌ను విచారించగా వెలుగు కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చాలని తా ను గతనెలలోనే ఆదేశించినట్లు తెలిపారు. వారున్న కార్యాలయం ఖాళీ అయితే మండలపరిషత్ కార్యాలయంలోని ఎన్ఆర్ఈజీఎస్ విభాగాన్ని అక్కడికి మార్చాలనుకున్నామన్నారు. అలా జరిగితే ఎంపీడీఓ కార్యాలయంలో విద్యాధికారి, జడ్పీటీసీ సభ్యురాలికి ప్రత్యేక గదులు ఏర్పాటు చేయవచ్చునని భావించానన్నారు. పంచాయతీరాజ్ అధికారులను సంప్రదించగా విద్యుత్ సరఫరా పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి భవనం ప్రారంభానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేటి రజక మహాసభలకు తరలిరండి

రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య



మాట్లాడుతున్న లింగమయ్య

అనంతపురం సెంట్రల్: స్థానిక లలితకళాపరిషత్‌లో శుక్రవారం నిర్వహించే 5వ జిల్లా రజక మహాసభలకు రజకులందరూ పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో రజక వృత్తిదారులతో కలిసి గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వెనుకబడిన రజకులను వెంటనే ఎస్సీ జాబితాలో చేర్చి ఆదుకోవాలన్నారు. రజకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి రుణాలు మంజూరు చేయించాలన్నారు. ప్రభుత్వమే దోబీఘాట్లు ఏర్పాటు చేసి నీటి సౌకర్యాం కల్పించాలన్నారు. ఇళ్లు లేని రజకులందరికీ గూడు కల్పించాన్నారు. ఈ సమావేశంలో నాయకులు సుబ్బరాయుడు, రాము, అజయ్ కుమార్, వీరు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం: డీఈఓ

అనంతపురం అర్బన్: గురుపూజోత్సవ నేపథ్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి గల ఉపాధ్యాయులు విద్యారంగానికి చేసిన కృషికి సంబంధించి ఫొటోలను దరఖాస్తుకు జతపరిచి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

32 మండలాల్లో వర్షం

అనంతపురం కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా బుధవారం 32 మండలాల్లో వర్షం కురిసింది. ఆయా ప్రాంతాల్లో 2 మిమీల నుంచి 21.0 మిమీల వరకు వర్షపాతం నమోదైంది. గురువారం ధర్మవరం, కదిరిలో చిరుజల్లులు పడ్డాయి. పలు ప్రాం తాల్లో ఆకాశం మేఘావృతమైనా వర్షం పడలేదు. ఈనెల సాధారణ వర్షపాతం 88.7 మిమీలు కాగా ఇప్పటివరకు 50.1 మిమీల వర్షపాతం నమోదైంది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ▸..................
2. YABB ▸..................
3. TOAC ▸..................
4. CHIR ▸..................
5. ICNH ▸..................

జంతర్‌మంతర్

1. ర్ణయని ▸..................
2. భఅయం ▸..................
3. దులుస్త ▸..................
4. రోపక్షం ▸..................
5. యికిరా ▸..................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.

- గౌతమ బుద్ధుడు

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటిలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.


ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగానే వీళ్లు డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.


బొమ్మ గీయండి



రంగులు అద్దండి




చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

దారి కనుక్కోండి




జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN **జంతర్‌మంతర్ :** 1. నిర్ణయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా? :** విజేత







అంతర్జాతీయ బహుమతులు పొందిన పెయింటింగ్, నేహ

ప్రతిభకు... అంతర్జాతీయ గుర్తింపు

పెయింటింగ్స్, హ్యాండ్‌రైటింగ్‌కు అంతర్జాతీయ బహుమతులు... ప్రతిభ చాటిన జేఎన్‌టీయూ ఎంటెక్ విద్యార్థి నేహ

జేఎన్‌టీయూ: అద్భుత ప్రతిభతో జేఎన్‌టీయూ విద్యార్థిని నేహ రెండు అంతర్జాతీయ బహుమతులు అందుకుంది. చదువుతోపాటు పెయింటింగ్, చేతిరాతలో ఆమె అద్భుత ప్రతిభ కనబరుస్తోంది. బీటెక్‌లో ప్రతిభాఅవార్డుతోపాటు ఎంటెక్‌లో 86.7 శాతం మార్కులు సాధించింది. ప్రస్తుతం ప్రాజెక్ట్ వర్క్ చేస్తోంది. ప్రపంచస్థాయి పోటీల్లో భారతదేశానికి ఆమె రెండుబహుమతులందించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నిర్వహించే హ్యాండ్ పెయింటింగ్స్ (20- 64 ఏళ్ల మధ్య వయస్సు గ్రూప్)లో పాల్గొని ఆర్టిస్టిస్ (artistice) రెండవ బహుమతి సాధించింది. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా ఎవరైనా పాల్గొనవచ్చు. ఆరు బహుమతులకు గాను భారత్ -2, ఆమెరికా -2, చైనా-2 దక్కించుకున్నాయి. భారత్‌లో హర్యానా అమ్మాయికి ఒక బహుమతి లభించగా, రాష్ట్రంలో జేఎన్‌టీయూ విద్యార్థిని నేహ మరొక టి కైవసం చేసుకుంది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా యూనిసెఫ్ సహాయంతో యూత్ వరల్డ్‌కప్ పెయింటింగ్స్ పోటీలు 2012 నుంచి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు. ఈఏడాది లక్ష మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. 50 దేశాలు పాల్గొన్నాయి. ఇందులో నాలుగు ఏజ్ గ్రూపులు పాల్గొనగా 18-25 సంవత్సరాల మధ్య ఏజ్ గ్రూప్‌లో నేహ సెకండ్ ప్రైజ్ గెలుపొందింది.

ఎంపిక ఎలా...

ఆన్‌లైన్‌లో వారి నియమనిబంధనల ప్రకారం పెయింటింగ్స్, హ్యాండ్ రైటింగ్స్ పంపాల్సి ఉంటుంది. ఈ పోటీల్లో రెండు రౌండ్స్ ఉంటాయి. మొదటి రౌండ్‌లో గెలుపొందిన వారినే రెండవ రౌండ్‌కు ఎంపిక చేస్తారు. బహుమతులు ఆగస్టు 10న కెనడాలో అందజేశారు.

తల్లే మొదటి గురువు..

పెయింటింగ్స్‌లో మొదటి గురువు అమ్మేనని నేహ తెలిపింది. తన తల్లి వద్దే పెయింటింగ్ నేర్చుకున్నానంది. నేహ తల్లి పద్మావతి అనంతపురంలో ఏసీటీఓగా పనిచేస్తున్నారు. అయితే పెయింటింగ్‌లో పడి చదువును ఏమాత్రం అశ్రద్ధ చేయలేదని నేహ పేర్కొంది. బీటెక్‌లో ప్రతిభాఅవార్డుతోపాటు ఎంటెక్‌లో 86.7 శాతం మార్కులు సాధించినట్లు పేర్కొంది. ప్రస్తుతం ఎంటెక్‌లో జేఎన్‌టీయూ ఆచార్యుడు బాల నరసయ్య వద్ద ప్రాజెక్టు వర్క్ చేస్తున్నట్లు తెలిపింది. కాగా, అంతర్జాతీయస్థాయిలో నేహ..బాల కళారత్న, కళాభూషణ్, ఎక్స్‌లెన్స్ అవార్డులు దక్కించుకుంది.

తుంగభద్ర జలాశయ సమాచారం

17-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1617.61	1617.61
సామర్థ్యం (టీఎంసీలు)	52. 004	52. 004
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	8, 734	13, 883
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	500	7, 693

విత్తనాల శాంపిళ్లు సేకరించిన వ్యవసాయాధికారులు

ప్రభుత్వానికి నివేదిక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బుక్కరాయసముద్రం: నాసిరకం , నాణ్యత లేని విత్తనాలపై అధికారుల్లో కదలిక వచ్చింది. మండల పరిధిలోని రేగడికొత్తూరులో నాణ్యతలేని విత్తనాలతో సాగు చేసిన మొక్కజొన్న పంట పూర్తిగా నష్టపోయిన విషయం తెలిసిందే. దీనిపై 'ఇంత అన్యాయమా?' శీర్షికన గురువారం ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురిత మయింది. దీనికి జిల్లా వ్యవసాయాధికారులు స్పందించి.. చేసిన సూచన మేరకు గురువారం రైతుల వద్ద నుంచి ఆ విత్తనాలను ఏఓ చిన్నమ్మ సేకరించారు. గ్రామంలో ఎంతమంది రైతులు ఏఏ కంపెనీ విత్తనాలు సాగు చేశారో, వా టి సీరియల్ నెంబర్‌తో సహా వివరాలు సేకరించి నివేదిక తయారు చేశారు. పంచనామాకు విత్తన కంపెనీ మేనేజర్, సిబ్బంది కూడా గురువారం రేగడి కొత్తూరుకు వచ్చారు. గ్రామంలో సాగుచేసిన రైతులందరి వివరాలు అందులో పొందుపరిచి నివేదిక తయారుచేశారు. అనంతరం రైతులు ఇచ్చిన సమాచారం మేరకు మరో నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు ఏఓ తెలిపారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న ఏఓ చిన్నమ్మ రైతులు

అటవీ విస్తీర్ణం పెంపొందించాలి

కలెక్టర్ వీరపాండ్యన్

అనంతపురం జిల్లాపరిషత్తు: జిల్లాలో 50శాతానికి అటవీ విస్తీర్ణాన్ని పెంపొందించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం వనం-మనం ఉద్యమ కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిషన్ హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా వనం-మనం కింద 2029నాటికి రాష్ట్ర భూభాగంలో 50శాతం అడవి, చెట్లు విస్తరింపజేయాలనే ఉద్దేశంతో ఈనెల 1వతేదీ నుంచి వనమహోత్సవ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం నవంబర్ నెల మొదటి వారంలో ముగుస్తుందన్నారు. జిల్లాలో 1,98,931 హెక్టార్లలో అటవీ విస్తీర్ణం ఉండగా, అది జిల్లా భూభాగంలో 10.39శాతం మాత్రమేనన్నారు. ఈ విస్తీర్ణాన్ని 50శాతానికి పెంచాల్సి ఉందన్నారు. ఏడాదికి 60వేల హెక్టార్ల చొప్పున 6లక్షల హెక్టార్లలో మొక్కల పెంపకం చేపట్టాల్సి ఉందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామ పంచాయతీలో ఏడాదికి 1000 హెక్టార్లు చొప్పున 1003 గ్రామ పంచాయతీల్లో పదేళ్లకు 100 వేల హెక్టార్లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఇన్‌చార్జి డీపీఓ సుధాకర్‌రెడ్డిని ఆదేశించారు. హార్టికల్చర్ శాఖ కింద 7500 హెక్టార్లు చొప్పున 75వేలు, వ్యవసాయ శాఖ ద్వారా 4వేల హెక్టార్లు చొప్పున 40వేల హెక్టార్లలో అటవీ భూముల విస్తీర్ణానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. పీహెచ్‌సీలు, పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు, నీటిపారుదల శాఖ చెరువు గట్లు, హంద్రీనీవా, హెచ్‌ఎల్‌సీ గట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు, హౌసింగ్, మున్సిపాలిటీల్లో మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. మొక్కలను అటవీశాఖ సరఫరా చేయాలని, జిల్లాలో ల భ్యత కాకపోతే ఇతర ప్రాంతాల నుంచి తెప్పించాలన్నారు. ఈ ఏడాది ఎన్ని మొక్కలు నాటవచ్చుననే గణాంకాలను అటవీశాఖకు పంపాలని అధికారులను ఆదేశించారు. మొక్కలపై జియోట్యాగింగ్ చేస్తామని, ప్రతి వారం ఈ అంశంపై సమీక్షిస్తామన్నారు. చైతన్యం పెంపొందించేందుకు ప్రకృతి పిలుస్తోంది పేరుతో ప్రతి శనివారం ర్యాలీలు నిర్వహించాలని మండల, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, సెమినార్లు సదస్సులు నిర్వహించాలని డీఈఓ, ఎస్‌ఎస్‌ఏ పీఓలను ఆదేశించారు. సమావేశంలో జేసీ రమామణి, జేసీ-2 ఖాజా మొహిద్దీన్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేశ్వర్, డీఎఫ్ఓ చంద్రశేఖర్, సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ వెంకటరమణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు

చర్యలు తీసుకోండి

అధికారులకు కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశం

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలో ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లాస్థాయి రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు. ఎన్‌హెచ్-44 జాతీయ రహదారిపై కల్లూరు-ఇల్లూరు మధ్య, గార్లదిన్నె, అమ్మవారిపల్లె, పాలసముద్రం, కోడూరు జంక్షన్ వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రహదారి మధ్య డివైడర్లు పగలగొట్టి తాత్కాలికంగా రోడ్డు క్రాస్ చేసే చర్యలను అరికట్టాలన్నారు. జాతీయ రహదారిపై వాహనాలు వేగంగా వస్తుంటాయని, రోడ్డు క్రాస్ చేసే సమయంలో ప్రమాదాలు జరుగుతాయని ఆయా ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎంతదూరమైనా యూ టర్న్ తీసుకుని వెళ్లేలా చూడాలన్నారు. దీనిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెట్రోలు బంకుల వద్ద వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆటోలకు కుడివైపు డ్రిల్ ఏ ర్పాటు చేయడంతోపాటు వెనుకవైపు ఎవరూ కూర్చోకుండా మూసివేయడం ద్వారా ఓవర్ లోడ్ అరికట్టవచ్చునని డీటీసీ సుందర్ వద్ది కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు ఆయన స్పందిస్తూ.. నెల రోజులపాటు అవగాహన కల్పించి ఆ తర్వాత తగు చర్యలు తీసుకోవాలన్నారు. కొడికొండ చెక్‌పోస్టు నుంచి కర్నూ లు వరకు జాతీయరహదారిలో సోలార్ బ్లింకర్స్, సైన్ బోర్డ్స్, ఎస్ఓఎస్ ఫోన్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. నాలుగేళ్లలతో పోలిస్తే ఈఏడాది జిల్లాలో ప్రమాదాల్లో గాయపడిన వారి సంఖ్య పెరిగిందని, మరణాల సంఖ్య తగ్గిందన్నారు. పెనుకొండ, అనంతపురం సబ్ డివిజన్లల్లో వీటి సంఖ్య మరింత తగ్గించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు సాయంత్రం 6 నుంచి 7 గంటల మధ్య జరుగుతున్నాయన్నారు. ఈ సమయంలో మరింత జాగ్రత్తగా పెట్రోలింగ్ వ్యవస్థ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాత్రి వేళల్లో ఎక్కడైనా వాహనాలు ఆపి ముఖం కడుక్కుని వెళ్లాలని డ్రైవర్లకు సూచనలు ఇస్తున్నట్లు ఎస్పీ కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, డీఎస్పీలు, ఆర్‌అండ్‌బీ, రవాణా శాఖ, నేషనల్ హైవే తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

వీసీ పీఠం దక్కేదెవరికో..?

22న సెర్చ్ కమిటీ సమావేశం

ఆశావహుల ప్రయత్నాలు ముమ్మరం

సెప్టెంబర్ నాటికల్లా నియామకం పూర్తి

జేఎన్‌టీయూ: అనంతపురం జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ పీఠం ఎవరికి దక్కు తుందోననే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. వీసీ ఎంపిక కోసం నియమించిన సెర్చ్ కమిటీ ఈనెల 22న సమావేశం కానుంది. అందులో వీసీ అభ్యర్థిని ఖరారు చేయనున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సెప్టెంబర్‌నాటికల్లా నూతన వీసీ నియామకం పూర్తి కానున్నదని ప్రభుత్వ వర్గాల సమాచారం. వీసీ ఎంఎంఎం సర్కారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం విదితమే. దీంతో ఆరు నెలలుగా ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ జేఎన్‌టీయూకు ఇన్‌చార్జి వీసీగా వ్యవహరిస్తున్నారు. రెగ్యు లర్ వీసీ ఎంపికకు ప్రభుత్వం ముగ్గురు సభ్యులను నియమించిన విషయం విదితమే. వీసీగా ఎవరికి అవకాశం దక్కుతుందోననే ఉత్కంఠ వర్సిటీలో నెలకొంది. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి అశావహులు దరఖాస్తు చేసుకున్నారు. గడువు కూడా ముగిసింది. మొత్తం 42 మంది దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఇందులో అనంత జేఎన్‌టీయూ నుంచి ఆరుగురు, ఎస్కేయూ నుంచి నలుగురు ఆచార్యులు దరఖాస్తు చేసుకున్నారు. వాటి స్ర్కూటినీ ప్రక్రియ కూడా ముగిసింది. సెర్చ్ కమిటీ నియామకం కూడా పూర్తి కావడంతో ప్రక్రియ వేగవంతం కానుంది.



సెర్చ్ కమిటీ సభ్యులు వీరే..

జేఎన్‌టీయూ నాలుగవ ఉపకుపలతి(వీసీ) ఎంపిక కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉన్నత విద్యామండలి ముగ్గురు సభ్యులతో కూడిన సెర్చ్ కమిటీనీ నియమించింది. ఇందులో వర్సిటీ పాలక మండలి నామినీగా నూజివీడు ఆర్‌జీయూకేటీ వీసీ ఆచార్య వీ రామచంద్రారాజు, ప్రభుత్వ నామినీగా ఉన్నత విద్యామండలి ముఖ్య కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి ఢిల్లీలోని డీబీటీవెల్‌కమ్ ట్రస్ట్‌కు చెందిన డాక్టర్ షాహిద్‌జమీల్ ఉన్నారు. ఈ ముగ్గురూ కలిసి దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ముగ్గురు అభ్యర్థులను ప్రభుత్వానికి నివేదించనున్నారు.

పోటాపోటీ..

జేఎన్‌టీయూ వీసీ పదవికోసం గట్టిపోటీ నెలకొంది. అర్హులైన అభ్యర్థులందరూ తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కొంతమంది ఇదివరకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కూడా కలిసి అవకాశం ఇవ్వాలని విన్నవించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా జేఎన్‌టీయూ నుంచి సుదర్శనరావు, నారాయణ, హేమచంద్రారెడ్డి గట్టిగా ప్రయత్నాలు ప్రారంభించారు. ఎస్కేయూ నుంచి శ్రీరాములు(కెమిస్ట్రీ), సీఎన్ కృష్ణానాయక్(మేనేజ్‌మెంట్), ఎల్‌కే రవీంద్రనాథ్ ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే హైదరాబాద్, జేఎన్‌టీయూ నుంచి ఆచార్య విజయ కుమార్ రెడ్డి కూడా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చిత్తూరు జిల్లావాసి కావడంతో ఆయనకు అవకాశాలుంటాయని భావిస్తున్నారు. ఇలా ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. ప్రభుత్వం బీసీ వర్గాలకు, లేదా ముస్లింలకు ప్రాధాన్యమివ్వాలని భావిస్తున్నట్లు కూడా తెలుస్తోంది.

ఆంధ్రజ్యోతి అనంతపురం
4
శుక్రవారం 18, ఆగస్టు 2017

నేడు శని త్రయోదశి పూజలు

అనంతపురం టౌన్ : స్థానిక హెచ్చెల్సీ కాలనీ చాముండేశ్వరి దేవాలయంలో శుక్రవారం శనిత్రయోదశి పూజలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షురాలు లక్ష్మీదేవి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆలయ ఆవరణలో గణపతి హోమం, శనిదోష నివారణ హోమం చేస్తామన్నారు. అనంతరం శనేశ్వరుడికి భక్తాదుల చేతులమీదుగా తైలాభిషేకం చేస్తామని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు విరివిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

విపత్తును ఎదుర్కోవడానికి టాస్క్‌ఫోర్స్ బృందం

- ప్రమాదాల నుంచి గట్టెక్కించేలా శిక్షణ
- అగ్నిమాపక శాఖ ఏడీ వెంకటరమణ
- ఆకట్టుకున్న విన్యాసాలు





విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ డైరెక్టర్ రమణ, డెమో నిర్వహిస్తున్న ఫైర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది

అనంతపురం సెంట్రల్ : సమాజంలో జరిగే అన్ని రకాల విపత్తులను ఎదుర్కోవడానికి టాస్క్‌ఫోర్స్ బృందం సిద్ధంగా ఉందని అగ్నిమాపకశాఖ అడిషనల్ డైరెక్టర్ వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం స్థానికంగా ఆయన అగ్నిమాపకశాఖ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి శాఖాపరమైన అంశాలపై చర్చించారు. ఇందులో భాగంగా అగ్నిప్రమాదాల నివారణపై చేపడుతున్న అవగాహన సదస్సులపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అగ్నిమాపక సిబ్బంది కేవలం అగ్నిప్రమాదాలను నివారించడమే కాకుండా అన్ని రకాల విపత్తులను ఎదుర్కొనేలా టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి తగిన తర్ఫీదు ఇవ్వడం జరుగుతోందన్నారు. అగ్ని ప్రమాదాలపై చేపడుతున్న అవగాహన చర్యలు అధిక శాతం ఫలితాలు రావడం సంతోషకరమన్నారు. టాస్క్‌ఫోర్స్ టీంకు వరద బాధితులను ఆదుకోవడానికి తగిన శిక్షణ ఇచ్చామన్నారు. రోడ్డు ప్రమాదాల్లో వాహనాల్లో చిక్కుకున్న క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలి తదితర అంశాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అగ్నిమాపక శాఖకు 68 బోట్లు ఉన్నాయని, జిల్లాల వారిగా పంపిణీ చేశామన్నారు. వరద ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి గోవా, ముంబయి, కలకత్తా, బెంగుళూరు తదితర ప్రాంతాల్లో శిక్షణ ఇచ్చామన్నారు. అగ్నిమాపక శాఖలో 3000 మంది సిబ్బంది ఉండగా.. 50ఏళ్లు పైబడిన వారు మినహా మిగిలిన సిబ్బందికి కఠినంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో అగ్నిమాపక కేంద్రాలను పరిశీలించగా.. తాడిపత్రిలో మాత్రమే బేష్‌గా ఉందని, ఉరవకొండలో దారుణంగా ఉందన్నారు. గత నవంబరు నుంచి చేపట్టిన అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన చర్యలు చాలా ప్రయోజనాలు ఇచ్చాయన్నారు. 2016లో 902 ఫైర్ కాల్స్ రాగా.. 2017లో ఆ సంఖ్య 50 శాతానికి తగ్గి 494 మాత్రమే నమోదయ్యాయన్నారు. భవిష్యత్‌లో ఫైర్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి జిల్లాలో అగ్ని ప్రమాదాలను నివారించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ చంద్రశేఖర్, ఏడీఎఫ్ఓ శ్రీధర్, ఎస్ఎఫ్ఓ లింగమయ్య పాల్గొన్నారు.

కాగా జిల్లా అగ్నిమాపక కేంద్రంలో గురువారం అగ్నిప్రమాదాల నివారణపై ఆ శాఖ సిబ్బంది చేపట్టిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రధానంగా పూరి గుడిసెలో మంటలు ఆర్పడం, నివారణ చర్యలు చేపట్టే విధానాలు అబ్బురపరచాయి. అదే తరహాలో వరదలు, బహుళ అంతస్తుల్లో చిక్కుకున్న బాధితులను సిబ్బంది కాపాడే ప్రయత్నాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఏడీ వెంకటరమణ సిబ్బందిని అభినందించారు.

వచ్చే నెల ఆరంభంలోపు అన్న క్యాంటీన్ల ప్రారంభం

- అధికారులను ఆదేశించిన కమిషనర్ మూర్తి
- పలు ప్రాంతాల్లో స్థలాల పరిశీలన

అనంతపురం కార్పొరేషన్ : వచ్చే నెల ఆరంభంలోపు నగరంలో అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ మూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఏసీపీ ఇషాక్, ఇతర అధికారులతో కలిసి నగరంలో క్యాంటీన్ ఏర్పాటుకు అనువైన స్థలం కోసం పలు ప్రాంతాలను పరిశీలించారు. బళ్లారి బైపాస్ వద్ద జాతీయ రహదారి కింది ప్రాంతం, మార్కెట్ యార్డ్, కస్తూర్బాగాంధీ స్కూల్, వాల్మీకి స్కూల్, రైల్వే స్టేషన్, క్రిసెంట్ స్కూల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ 12/14 అడుగుల విస్తీర్ణంలో స్టాల్ ఏర్పాటుకు ప్లాన్స్ ఇవ్వాలని ఏసీపీని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్న క్యాంటీన్ ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన సూచించారు. ఇందులో జాప్యం కూడదని, క్యాంటీన్ త్వరగా ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైల్వే స్టేషన్ వద్ద మాధవీ హాస్పిటల్ ముందు కాలువ నిండి రోడ్డుపై మురుగు వస్తుండటంతో ఆయన స్పందించారు. వెంటనే ముగురు తొలగించి, ప్రవాహం ముందుకు సాగేలా చూడాలని ఆయన శానిటేషన్ అధికారులను ఆదేశించారు.

ఆ తర్వాత 31వ డివిజన్‌లోని పలు సమస్యలను కార్పొరేటర్ బల్లా పల్లవి కమిషనర్ దృష్టికి తెచ్చారు. స్థానికంగా రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు అంచనాలు సిద్ధం చేయాలని ఏఈ మహదేవ ప్రసాద్‌ను ఆదేశించారు. అనంతరం ఎస్సీ సబ్ ప్లాన్ కింద చేసిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



నగరంలో స్థలాలు పరిశీలిస్తున్న కమిషనర్ మూర్తి, ఏసీపీ ఇషాక్

విద్యార్థుల ఆరోగ్యాలు కాపాడాలి

- వసతి గృహాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి
- భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్

అనంతపురం వైద్యం : జిల్లాలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ తదితర వసతి గృహాల్లో వసతి సదుపాయం పొంది విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సూర్యచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఏఓకు ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థుల్లో అధిక శాతం మంది అనారోగ్యం బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ జీఓ నెంబర్ 1151 ప్రకారం నెలకొకసారి వసతి గృహాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో భారత విద్యార్థి ఫెడరేషన్ నాయకులు సతీష్, నాగార్జున, అలాం, చిన్న, నవీన్, వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



డీఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న ఎంఆర్పీఎస్ నాయకులు

మంత్రిని బర్తరఫ్ చేయాలి

- నేడు కలెక్టరేట్ ముట్టడి
- ఎంఆర్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు

అనంతపురం జిల్లా పరిషత్తు : దళితుల ఆత్మగౌరవం కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేసి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఎంఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాజు డిమాండ్ చేశారు. గురువారం ఎంఆర్పీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత, గిరిజనులను అవమానపరిచేలా మంత్రి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. మంత్రిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డీఎస్పీ మల్లికార్జునవర్మకు ఫిర్యాదు చేశామన్నారు. దళితులకు జనం డబ్బు దోచుకునే తెలివి తేటలు లేవని ఎద్దేవా చేశారు. మంత్రి దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామన్నారు. దళితులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ నాయకులు చిన్నపెద్దన్న, రామదాసు, సర్వేశ్వర్, నాగేష్, సంజీవులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగొచ్చు



పుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం విద్యార్థులతో కార్పొరేటర్, ఉపాధ్యాయులు

అనంతపురం కార్పొరేషన్ : క్రమశిక్షణతో కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయి దక్కుతుందని కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు లక్ష్మిరెడ్డి పేర్కొన్నారు. గురువారం నేతాజీ మున్సిపల్ స్కూల్‌లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలపై అందరికీ చిన్న చూపు ఉండేదన్నారు. అయితే టీడీపీ ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ఎన్నో మార్పులు తెచ్చిందన్నారు. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి చదువులు అందించేందుకు విశేషంగా కృషి చేస్తోందన్నారు. మెరుగైన విద్యా విధానాలతో పాటు ఎన్నో వసతులు కల్పిస్తోందన్నారు. ఉపాధ్యాయులు కూడా పిల్లలపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. కార్యక్రమంలో కోటేశ్వరీ దేవి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాడుతాం'

అనంతపురం ప్రెస్‌క్లబ్: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ప్రెస్‌క్లబ్‌లో యూనియన్ జెండాను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం టవర్‌క్లాక్ వద్ద గాంధీ విగ్రహం వరకూ జర్నలిస్టులు ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేశారు. అనంతరం మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రామ్మూర్తి, ఖాన్, చౌడప్ప, నాగేంద్రరెడ్డి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో భాగస్వామ్యం లేకనే..

గిరిజనులకు న్యాయం జరగడం లేదు

- గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్

అనంతపురం సెంట్రల్: ప్రభుత్వంలో గిరిజనుల భాగస్వామ్యం లేకపోవడంతోనే గిరిజనులకు తగిన న్యాయం జరగడం లేదని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన సమస్యలపై ప్రభుత్వం స్పందించాలన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా గిరిజనులకు మాత్రం తగిన న్యాయం జరగడం లేదన్నారు. త్వరలో భర్తీ చేసే టీటీడీ పాలక మండలిలో గిరిజనులకు స్థానం కల్పించాలన్నారు. వంద శాతం సబ్సిడీ రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మల్లికార్జున నాయక్, చిరంజీవి, సుధాకర్, రాంప్రసాద్ నాయక్, భాస్కర్ నాయక్, రమణ నాయక్ పాల్గొన్నారు.

నేటి నుంచి రోగులకు భోజన సౌకర్యం

గుంతకల్లుటౌన్: ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన రోగులకు శుక్రవారం నుంచి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈ చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాన్పు అయిన బాలింతలకు మాత్రమే భోజనం అందజేసే వారమన్నారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగులు భోజనం కోసం ఇబ్బంది పడేవారన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందరికీ భోజన సౌకర్యం కల్పించాలని కోరామన్నారు. గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

అనంతపురం జిల్లా పరిషత్తు : నగరంలోని పాతూరులో ఐదుగురు పేకాటరాయుళ్లను వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం సీఐ సాయిప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్ఐలు, సిబ్బంది వివిధ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఐదుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.28,300 నగదు స్వాధీనం చేసుకున్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

అనంతపురం కలెక్టరేట్: నగరంలో గురువారం రాత్రి 9:20 గంటల నుంచి 10 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సాయినగర్, జేఎన్‌టీయూ నగర్ తదితర కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీకట్లో స్థానిక ప్రజలు ఉండిపోవాల్సి వచ్చింది. బుక్కరాయసముద్రం వద్ద జంపర్‌లో సమస్య రావడంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడిందని ట్రాన్స్‌కో అధికారులు పేర్కొన్నారు. ఎట్టకేలకు కరెంట్ సరఫరా పునరుద్ధరించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.

బీజేపీ నగర ప్రధాన కార్యదర్శిగా నరసింహయ్య

అనంతపురం కలెక్టరేట్ : బీజేపీ అనంతపురం నగర ప్రధాన కార్యదర్శిగా నరసింహయ్యను నియమించారు. అదే విధంగా నగర ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, నగర కార్యదర్శి నగేష్, ఓబీసీ నగర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఓబీసీ నగర ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా రామాంజినేయులును నియమించారు. ఈ మేరకు గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంకాల్‌రెడ్డి, నగర అధ్యక్షుడు శ్రీనివాసులు వారికి నియామకపు ఉత్తర్వులు అందించారు. తమకు బీజేపీలో పదవులు అప్పగించినందుకు బీజేపీ ముఖ్య నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

19న నిరుద్యోగ యువకులకు జాబ్‌మేళా

అనంతపురం ప్రెస్‌క్లబ్: ప్రముఖ ఎస్‌బీఐ లైఫ్‌ఇన్సూరెన్స్‌లో లైఫ్ మిత్రా ఉద్యోగాల్లో పనిచేసేందుకు ఈ నెల 19న శనివారం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో నిరుద్యోగ యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లైఫ్ మిత్ర పోస్టులకు ఇంటర్, డిగ్రీ చదివి, 30-60 సంవత్సరాల లోపు వారు అర్హులన్నారు. 150 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అనంతపురం, హిందూపురం, ధర్మవరంలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువకులు 19న జరిగే జాబ్‌మేళాకు విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటా, పాన్‌కార్డు, ఆధార్ కార్డుతో హాజరుకావాలని తెలిపారు.

20న ఆర్టీసీ అనంతపురం డిపో విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం

అనంతపురం ప్రెస్‌క్లబ్: ఈ నెల 20 ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న పల్లె రఘునాథ్‌రెడ్డి కాలేజీలో ఏపీఎస్‌ఆర్టీసీ అనంతపురం డిపో విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లారీజనల్ కార్యదర్శి కే వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో అనంతపురం డిపో కమిటీ, రీజనల్ కమిటీల ఎన్నిక జరుగుతుందన్నారు. సమావేశానికి విశ్రాంత ఉద్యోగులు అందరూ పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

గ్రామీణ తపాలా ఉద్యోగులను

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్

అనంతపురం సెంట్రల్: గ్రామీణ తపాలా ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ తపాలా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్ డిమాండ్ చేశారు. తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం రెండవ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో ఆయన మాట్లాడారు. గ్రామీణ తపాలా ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలు స్తంభించడంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారిందన్నారు. సమ్మె ద్వారా ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి సమ్మె విరమించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, నాయకులు వెంకటస్వామి, సూర్యనారాయణ, రామాంజినేయులు, ఆనంద్, రామాంజి, వేణుగోపాల్ లక్ష్మీనారాయణ, జయక్రిష్ణ, ఎంఎస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా

అనంతపురం అర్బన్ : గుంటూరు ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చూపించారు. కోర్టురోడ్డు బ్రాంచ్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారు. ఇందులో ధార్మిక్ రాష్ట్రస్థాయిలో తొలిర్యాంకు సాధించారు. షటిల్ పోటీల్లో సాయిప్రసాద్, మోహన్‌సాయి, బాస్కెట్‌బాల్‌లో హర్ష, నితీష్, జావన్, కైఫ్, ఆకాష్, కార్తీక్‌లు రాణించి పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ రాజశేఖర్‌నాయుడు తెలిపారు. విద్యార్థులను గురువారం ఏజీఎం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్‌తో పాటు డీన్ సతీష్, ఏఓ గోపాల్, పీఈటీలు, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఏజీఎం, ప్రిన్సిపాల్ తదితరులు

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

అనంతపురం జిల్లా పరిషత్తు : నగర టూటౌన్ పోలీసులు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గురువారం ఎస్ఐ శివగంగాధర్ రెడ్డి సిబ్బందితో కలిసి ఓబుళదేవ్‌నగర్, కృపానందనగర్, విద్యుత్‌నగర్, ఆదర్శనగర్, విద్యారణ్యనగర్ ప్రాంతాల్లో కలియతిరిగారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అనంతలో ప్రభుత్వ డెయిరీ

పాల విక్రయాలు షురూ

- ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటల వరకూ..

రాప్తాడు: అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రభుత్వ డెయిరీ స్వచ్ఛమైన పాలు విక్రయిస్తున్నట్లు డెయిరీ డీడీ ఎం శ్రీనివాసులు తెలిపారు. ప్రతి రోజూ డెయిరీ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో ఉదయం 5 నుంచి రాత్రి 8 గంటల వరకూ అందుబాటులో ఉంటూ పాల పాకెట్లు విక్రయిస్తారన్నారు. ప్రభుత్వ డెయిరీ పాల ప్యాకెట్లు కావాల్సిన వారు ఆయా ప్రాంతాల్లో పొందవచ్చునన్నారు.

పాల పాకెట్లు అమ్మే ప్రాంతం	వ్యక్తి పేరు	సెల్ నెంబర్
1. విజయ్ నగర్‌కాలనీ చౌడేశ్వరి కళ్యాణ మండపం దగ్గర	ఓబులేసు	9701562426
2. రామచంద్రానగర్ ఎస్‌బీఐ ఏటీఎం దగ్గర	కాటమయ్య	9666978030
3. కలెక్టర్ ఆఫీస్ బుడ్డప్ప నగర్ క్రాస్ దగ్గర	ఉజ్జినప్ప	9703405434
4. కోర్టురోడ్డు ఐటీఐ కాలేజ్‌దగ్గర	సర్వేశ్వర	9959807644
5. సున్నపుగేరి (పాతవూరు) రాముల గుడి పక్కన	పెద్ద అంజి	9000467887
6. పాతవూరు బసవన్న కట్ట దగ్గర	చిన్న అంజి	8886851591
7. పాతవూరు విజయ్‌క్లాత్ సెంటర్ దగ్గర	మురళి	9704462706
8. గుత్తిరోడ్డు మారెమ్మ గుడిదగ్గర	బీ రమణ	9704036139
9. లక్ష్మీనగర్ పీటీసీ గ్రౌండ్ రోడ్డు	రమణ	9676579545
10. సంగమేష్‌నగర్ బేకరీ షాపు ఎదురుగా	ఓబులేసు	9440890730
11. నీలిమా థియేటర్‌దగ్గర	గౌస్	9030960459
12. లలిత కళాపరిషత్ వేదిక దగ్గర	మునీర్ బాషా	9966948067
13. కోర్టు రోడ్డు పోలీస్ స్టేషన్ పక్కన	శేఖర్	9963536714
14. డ్రైవర్స్ కాలనీ ఏపీపీ ఆఫీస్ దగ్గర	బాషా	8333080636

రాయలసీమ కరువుపై పాలకుల నిర్లక్ష్యం తగదు

రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి : సీపీఎం

అనంతపురం ప్రెస్‌క్లబ్: దశాబ్దాల కాలంగా రాయలసీమ ప్రాంతంలో దుర్భర కరువు పరిస్థితులు నెలకొంటున్నా ప్రభుత్వాలు, పాలకులు కరువు సహాయక చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబులు అన్నారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సీపీఎం ఆధ్వర్యంలో రాయలసీమ కరువు సమస్యలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుస కరువులతో అనంతపురం జిల్లా ఎడారిగా మారుతోందన్నారు. జెండాపండుగల్లో మాత్రం ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 296 మండలాలు ఉంటే 181 మండలాలు కరువుతో అల్లాడుతున్నాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటిన 191 మండలాల్లో 131 మండలాలు రాయలసీమలోనివేనన్నారు. 2014లో 12500 మంది, 2015లో 13 వేల మంది, 2016లో 14,300 మంది, 2017లో 95 వేల మంది దేశవ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు జరిగాయన్నారు. చంద్రబాబు ఎన్టీఆర్ ఆశయం పేరుతో 6550 కోట్లతో జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని గత జెండా వేడుకల్లో హామీ ఇచ్చినా అవి ప్రకటనలకే పరిమితమయ్యాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతు కుటుంబాలకు 5 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. ఈ నెల 16 నుంచి 31 వరకూ ప్రచార కార్యక్రమాలు, సెప్టెంబర్ 1 నుంచి 15 వరకూ నిరుద్యోగ సమస్యలపై పోరాటాలు, 26 నుంచి 29 వరకూ రైతులతో ఆందోళన కార్యక్రమాలు, 31న మండల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, డీవైఎఫ్ఐ నాయకులు ఆంజనేయులు, సూర్యచంద్ర, రమేష్, వెంకటరెడ్డి, తరిమెల నాగరాజు, బాలగంగయ్య, పెద్దన్న, సుంకన్న, సరస్వతి, జయమ్మ, శివశంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రాంభూపాల్

ఆంధ్రజ్యోతి
4
ధర్మవరం
శుక్రవారం 18, ఆగస్టు 2017
● ధర్మవరం ● బత్తలపల్లి ● ముదిగుబ్బ ● తాడిమర్రి

రైతులందరూ ఈక్రాప్ బుకింగ్ చేయించుకోండి

బత్తలపల్లి: మండల వ్యాప్తంగా ఈక్రాప్ బుకింగ్ జరుగుతోందని ఏఓ పెన్నయ్య తెలిపారు. మండలంలో రైతులు సాగు చేసిన పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. ఇలా నమోదు చేయించుకోవడం వల్ల ప్రభుత్వ సబ్సిడీలు, పంటనష్ట పరిహారాలు అందుతాయన్నారు. ఇంకా చేయించుకోని రైతులుంటే ఆయా పంచాయతీల ఎంపీఈఓలను సంప్రదించాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా వేరుశనగను సాగు చేసిన రైతులకు నీటివసతి ఉన్న రైతులు వ్యవసాయశాఖ కార్యాలయంలో సంప్రదించి పంటసంజీవని కింద స్ప్రింక్లర్ సెట్లను తీసుకెళ్లి పంటను కాపాడుకోవాలని సూచించారు.

ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకొస్తాం

- డిపోను తనిఖీ చేసిన ఈడీ రామారావు

ధర్మవరంఅర్బన్: రాయలసీమలోని ఆర్టీసీ డిపోలను మరింత లాభాల బాటలోకి తీసుకొచ్చేలా కృషిచేస్తున్నామని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ రామారావు పేర్కొన్నారు. గురువారం ధర్మవరం ఆర్టీసీ డిపోను ఆయన తనిఖీ చేపట్టారు. ముందుగా డిపో ఆవరణమంతా తిరిగి పరిశీలించారు. డిపోను పరిశభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటి కొళాయిల వద్ద తాగునీరు అనే బోర్డు ఏర్పాటుచేయాలని డీఎం కు సూచించారు. అదే విధంగా మరుగుదొడ్లను పరిశీలించారు. అక్కడ కొన్నింటిని మరమతులు చేయాలన్నారు. త్వరలో మరుగుదొడ్లను టెండర్‌లో దక్కించుకున్న వారు టైల్స్ ఏర్పాటుచేయాలని సూచించామన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఈడీ

బస్టాండ్ ఆవరణలో ఉన్న దుకాణాలను తనిఖీ చేసి సరుకులను ఎమ్మార్పీకి అమ్మాలన్నారు. అలాగే దుకాణాల వద్ద ధరల పట్టిక వేయాలని యజమానులకు సూచించారు. విచారణ కేంద్రంలో ఉన్న ఫోన్ ఉందా అని డీఎం ప్రశాంతిని అడగ్గా, అది రిపేరిలో ఉందని సమాధనం ఇచ్చారు.

ఎన్నాళ్లుగా ఫోన్ రిపేరీలో ఉందని ఈడీ అడగ్గా నెలరోజులవుతోందని డీఎం ప్ర శాంతి ఈడీకి తెలిపింది. బస్టాండ్ ఆవరణలో విరిగిపోయిన కుర్చీలను తొలగించి కొత్తవి ఏర్పాటుచేయాలని డీఎంకు సూచించారు. బస్సు సర్వీసులు బాగా తగ్గాయని ప్రశ్నించగా, కలెక్షన్ లేని గ్రామాలకు బ స్సు సర్వీసులను తగ్గించామన్నారు. ఎక్కడైనా బస్సు సర్వీసులు అవసరమో తన దృష్టికి తెస్తే వెంటనే స ర్వీసును ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఈడీ రామారావు అందరిని కలుపుకొని పోయి డిపో అభివృద్ధికి కృషిచేయాలని డీఎం ప్రశాంతికి సూచించారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

-ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ శుక్రవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు.

-నంద్యాల ఉపఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం ప్రచారంలో పాల్గొంటున్నారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చొడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** శమంతకమణి, **లక్ష్మీచక్రవర్తి:** ఏజెంటు భైరవ, **వరలక్ష్మి:** లై, **విజయలక్ష్మి:** డీజే, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద, జయజానకీనాయక, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

ధర్మవరంరూరల్: మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని వెలుగు ఏపీఎం శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో నిర్మాణంలో వున్న మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పథకంలో భాగంగా ఈ గ్రామానికి మొదటి విడతలో 148 మరుగుదొడ్లు మంజురయ్యాయి. దాదాపుగా పూర్తి కావచ్చాయని ఆయన తెలిపారు. ఇంకా మిగిలిన వాటిని రెండవ విడతలో మంజురు చేస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకొని పరిశుభ్రత పాటించాలన్నారు. అప్పుడే రోగాలు దరి చేరవన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

టీడీపీ మండల కన్వీనర్ గొట్లూరు శీన


సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

ధర్మవరంరూరల్: తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ మండల కన్వీనర్ గొట్లూరు శీన, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ మేకలరామాంజినేయులు పార్టీశ్రేణులకు సూచించారు. మండలకన్వీనర్ ఆధ్వర్యంలో గురువారం టీడీపీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగుదే శం ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రధానంగా గ్రామాలలో తాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజీలు, అంగన్‌వాడీ భవనాలను నిర్మించడం తదితర అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ. 15 వేలు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. పట్టిసీమ నుంచి కృష్ణజలాలను జిల్లాలోని అన్ని చెరువులకు తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యానారాయణ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ని ధులు తీసుకొచ్చి అహర్నిశలు కృషిచేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ ప్రధానకార్యదర్శి విజయసారధిచౌదరి, ప్రచార కార్యదర్శి చిన్నూరుభాస్కర్‌నాయుడు, నాయకులు గంగాధర్, పురుషోత్తం చౌదరి, ఓబుళనాయనిపల్లి సూర్యనారాయణ, గొట్లూరు గ్రామకమిటీ అధ్యక్షుడు వెంకటేశులు పాల్గొన్నారు.

పనులను నాణ్యతగా చేసి మొక్కలు నాటాలి

-మున్సిపల్ ఆర్డీ రవీంద్రబాబు

ధర్మవరంఅర్బన్: స్థానిక కొత్తపేట వెళ్లే రహదారిలో డివైడర్ పనులు నాణ్యతగా చేసి అందులో మంచి మట్టి, సేంద్రియ ఎరువులు వేయించి మొక్కలను నాటాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ రవీంద్రబాబు ఆదేశించారు. గురువారం కొత్తపేటలో పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యాప్‌లో ఎలా నమోదు చేస్తున్నారని పారిశుధ్య కార్మికులను ప్రశ్నించారు. ఎంతమందిని నియామకం చేశారని శానటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మను అడిగారు. ప్రస్తుతం 10 మంది సిబ్బందిని సాంకేతికయాప్ కోసం కేటాయించి చెత్తచెదారం డ్రైనేజీలో నిలిచిన మురుగు నీటిని గుర్తించి యాప్‌లో చిత్రాలను పొందుపరుస్తున్నట్టు వివరించారు. వాటిని శుభ్రం చేసిన తరువాత యాప్‌లో ఫోటోలను అమరావతిలో ఉన్న మున్సిపల్ కమిషనర్ చాంబర్‌కు పంపుతున్నట్టు తెలిపారు. అనంతరం రూ.50లక్షలతో చేస్తున్న డివైడర్ల పనులను పరిశీలించారు. పనులు నాణ్యతగా చేయించాలని కమిషనర్ గుర్రంరవికి సూచించారు. మొక్కలు బతకాలంటే సారవంతమైన మట్టి, సేంద్రియమైన ఎరువులు వేయించాలని తెలిపారు. ఈ డివైడర్ల పనులను త్వరగతిన చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి మున్సిపాలిటీ అభివృద్ధిపై కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు.


పారిశుధ్యంపై సిబ్బందిని ప్రశ్నిస్తున్న మున్సిపల్ ఆర్డీ రవీంద్రబాబు

రెండేళ్లకొకసారి నాయకత్వ మార్పిడి తప్పనిసరి: డీపీఎం


తాడిమర్రి: గ్రామసంఘం, మండల సమాఖ్యల్లో ప్రతి రెండేళ్లకొకసారి నాయకత్వ మార్పిడి తప్పనిసరిగా జరగాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఈశ్వరయ్య అన్నారు. తాడిమర్రిలోని కళాజ్యోతి మండల సమాఖ్య మహాసభ గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా 2016-17 ఆర్థిక సంవత్సరాలో మండల సమాఖ్య పరిధిలో నిర్వహించిన లావాదేవీలను సభ్యులు చదివి వినిపించారు. అదేవిధంగా 2017-18లో మహిళాసంఘాల అభ్యున్నతికి మండల సమాఖ్య ఎలాంటి పనులు చేయాలో లక్ష్యంగా ఉంచుకున్నారు. అదేవిధంగా స్త్రీనిధి, బ్యాంకు లింకేజి తదితరాలను సక్రమంగా చెల్లించి వడ్డీ లేని రుణం, రాయితీ పొందాలని తెలిపారు. ఈసందర్భంగా కళాజ్యోతి మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా అగ్రహారం రమాదేవి, కార్యదర్శి మరవపల్లి నాగలక్ష్మి, ఉపకార్యదర్శిగా మద్దిమాకులపల్లి గీత, ఉపాధ్యక్షురాలిగా ఏకపాదంపల్లికి చెందిన అలివేలమ్మ, కోశాధికారిగా నాయనపల్లి రిహానాను ఎన్నుకున్నా రు. ఈకార్యక్రమంలో ఏపీఎం ఓబిలేశు, సిబ్బంది పాల్గొన్నారు.

గడువులోగా లక్ష్యాన్ని సాధిస్తాం

-డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ యుగంధర్

ధర్మవరంఅర్బన్: ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పిల్లలకు ఎంఆర్ టీకాలు వేసి లక్ష్యాన్ని సాదిస్తామని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ యుగందర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని 12పాఠశాలలు, 3 అంగన్‌వాడీ కేంద్రాలలోని 9నెలల నుండి 15 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు ఆయన తెలిపారు. ఈ టీకా వేయించుకోవడం వల్ల రెండు ప్రా ణాంతక వ్యాధులు దరిచేరవన్నారు. ఎవరైన పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోకపోతే వెంటనే వ్యాక్సిన్‌ను వేయించుకోవాలని ఆయన సూచించారు. 6864 మంది పిల్లలకు గురువారం వ్యాక్సిన్ వేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ఒక టీకాతో రెండు వ్యాధులు దూరమని వైద్యాధికారి డాక్టర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం పలు అంగన్‌వాడీ కేంద్రాలో ఎంఆర్ టీకాను వేశారు. పాతవూరిలోని అంగన్‌వాడి కేంద్రంలో టీకాల కార్యక్రమం నిర్వహించారు.


ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఇంటిపన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించండి

ముదిగుబ్బ: గ్రామాల్లో ఇళ్ల యజమానులు పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో వారు మాట్లాడుతూ...గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలంటే ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు గ్రామ కార్యదర్శులకు పన్నులు చెల్లించాలన్నారు. అప్పుడే ప్రతి పంచాయతీ అభివృద్ధిబాటలో నడుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రభాకర్, జేఏ శ్రీనివాసచౌదరి తదితరులు పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని కదిరి జాతీయ రహదారి పక్కన వెలసిన షిర్డీసాయి, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అర్చనలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.

నేడు బత్తలపల్లిలో గ్రామసభ

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. భూసమస్యలు ఉన్న రైతులు ఈ గ్రామసభకు హాజరై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. బత్తలపల్లి పంచాయతీలోని గంటాపురం, వేల్పుమడుగు, పోట్లమర్రి, బత్తలపల్లి రైతులందరూ ఈ గ్రామసభలో పాల్గొనవచ్చన్నారు.

నిత్యావసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయండి

ముదిగుబ్బ: చౌకధాన్యపు డిపోలలో నిత్యావసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ మాధవరెడ్డి, డీలర్లను ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో ఆయన డీలర్లతో సమావేశమయ్యారు. డీడీలు వెంటనే చెల్లించి, తీసుకెళ్లిన సరుకులను ప్రతినెలా 1వ తేదీన ఉదయం 6 గంటల నుంచే పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ సరుకులు తప్పకుండా లబ్దిదారులకు అందేలా బాధ్యత వహించాలన్నారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకుమార్, డీలర్లు పాల్గొన్నారు.

పట్టణంలో నేడు..

కౌన్సిల్ సమావేశం..

ధర్మవరంఅర్బన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్టు కమిషనర్ గుర్రం రవి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లల, కోఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పక హాజరుకావాలన్నారు.

శ్రీకృష్ణ పల్లకీసేవ..

కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రవారం పట్టణ వీధుల్లో శ్రీకృష్ణుడి ప్రతిమను ఊరేగించనున్నట్టు ప్రబోధ సేవాసమితి నిర్వాహకులు తెలిపారు. స్థానిక లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ప్రబోధ, హిందూజ్ఞానవేధిక ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుం దన్నారు.

మంత్రిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

-గిరిజన సంఘం నాయకుల డిమాండ్

ముదిగుబ్బ: స్వాతంత్ర్య దినోత్సవం రోజునే మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని గిరిజన విద్యార్థి సమాఖ్య నాయకులు పేర్కొన్నారు. గురువారం ముదిగుబ్బలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జుననాయక్, జిల్లా అధ్యక్షుడు రాంప్రసాద్‌నాయక్ మాట్లాడుతూ..గిరిజనులు, దళితులను వక్రీకరించి మాట్లాడటం ఎంతో దారుణమన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తిగా గిరిజనులు, దళితులు అనాగరికులు అనేట్టు మాట్లాడటం ఎంతో సిగ్గు చేటన్నారు. దళితులు, గిరిజనుల హక్కులు కాలరాయకుండా వారికి రక్షణ కల్పించడానికి సీఎం చొరవ తీసుకుని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి తమ మాటలు వెనక్కి తీసుకోకపోతే పెద్దఎత్తున మంత్రి ఇంటిని చుట్టుముడతామన్నారు. దళితులకు, గిరిజనులకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. అలాగే గిరిజనుల జాబితాలోకి ఇతర కులాలను కలపరాదని, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ నమోదైతే వారికి బెయిల్ ఇవ్వకూడదన్నారు. ఈకార్యక్రమంలో రమణానాయక్, గోపాల్‌నాయక్, నాగేంద్రనాయక్, శీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై చర్యలు తీసుకోవాలి: దళితులను హీనంగా మాట్లాడి వారి మనోభావాలను దెబ్బతీసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షుడు సాకే రంగనాయకులు, సీఐటీయూ కార్యదర్శి ఆటో పెద్దన్న ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయనపై చర్య లు తీసుకోకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులే...: ఇన్‌చార్జి డీఎస్పీ



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఇన్‌చార్జి డీఎస్పీ

ధర్మవరంఅర్బన్: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని ధర్మవరం ఇన్‌చార్జి డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి హెచ్చరించారు. గురువారం రాత్రి 30 మంది రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్ట విరుద్ధమైన చర్యలు చేపడితే తాట తీస్తామని హెచ్చరించారు. ఫ్యాక్షన్, రౌడీయిజం, దౌర్జన్యాలకు దూరంగా ఉండాలని, అలా కాకుండా చట్టాన్ని చేతిలోకి తీసుకుంటే తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రతిఒక్కరు చట్టపరిధిలో జీవించాలని సూచించారు. రౌడీషీటర్లపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. అంతేకాకుండా ప్రతి గురువారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంతకాలు చేసి వెళ్లాలన్నారు. ఈకార్యక్రమంలో సీఐ హరినాథ్, ఎస్ఐ సురేశ్, జయానాయక్ పాల్గొన్నారు.

వేతనాలను పెంచాలని వినతి

ధర్మవరంఅర్బన్: ధర్మవరం మున్సిపల్‌పరిధిలోని పలు పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు తగ్గించిన వేతనాలను పెంచాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. తగ్గించిన వేతనాలను పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సీఐటీయూ ఆధ్వర్యంలో నాయకులు ఎల్ ఆదినారాయణ జేవీరమణ, హైదర్‌వలీ, రైతుసంఘంనాయకులు జంగాలపల్లిపెద్దన్నలు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్‌కు గురువారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మున్సిపల్ పాఠశాలల్లో 33 మంది ఆయాలు పనిచేస్తున్నారని, గతంలో 2010లో మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానంచేసి స్కూల్స్ స్వీపర్స్‌కు రూ.4680 ఇస్తుండేవారని, కానీ 4నెలలుగా రూ.4వేలు మాత్రం ఇస్తున్నారన్నారు. కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గతంలో ఇచ్చే వేతనాన్ని ఇవ్వాలని వారు వినతి పత్రంలో కోరారు. వినతి పత్రంలో ఇచ్చిన వారిలో ఆయాలు ఉన్నారు.

ఘన, వ్యర్థపదార్థాల ద్వారా పంచాయతీకి ఆదాయం

-జిల్లా రిసోర్స్‌పర్సన్ సౌజన్యకుమారి

ధర్మవరంరూరల్: ప్రతి ఇంటినుంచి చెత్తను సేకరించి దానిని ఘన, వ్యర్థపదార్థాలుగా తయారుచేసి రైతులకు అందించడంద్వారా పంచాయతీకి ఆదాయం వస్తుందని జిల్లా రీసోర్స్‌పర్సన్ సౌజన్యకుమారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గొట్లూరులో గురువారం ఏడు మండలాలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులకు ఘనవ్యర్థపదార్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా చెత్తసేకరణ చేసే డంపింగ్ యార్డ్‌ను ఆమెతోపాటు ఎంపీపీవేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, సర్పంచ్ శివయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరాముడు తదితరులు పరిశీలించారు.అదే విధంగాపొడిచెత్త, తడిచెత్తలను విడదీసే యంత్రాన్నిపరిశీలించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సౌజన్యకుమారి మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోనే గొట్లూరు గ్రామాన్ని మొదటి రీసోర్స్‌సెంటర్‌గా ఎంపికచేయడం జరిగిందన్నారు. ఇక్కడ నుంచే మొదట ఏడు మండలాలకు చెందిన అధికారులకు, ప్రజాప్రతినిధులకుశిక్షణ ఇవ్వడంజరుగుతోందన్నారు.ఎరువుల్లో వానపాములను వదలడం ద్వారా అది కూడా ఘనవ్యర్థపదార్థాలగా మారి అదిరైతులకు అమ్మవచ్చన్నారు. గ్రామాల్లో ఉత్పన్నమయ్యే వ్యర్థాలలో ఎక్కువ శాతం సహజంగా కుళ్లిన వ్యర్థాలను ఎరువులలో వదిలేయాలన్నారు.గ్రామంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడంవల్ల ప్రజలను రోగాలభారిన పడేస్తాయన్నారు. వేరే పంచాయతీలకు ఎరువులు కావాల్సి వస్తే గొట్లూరు పంచాయతీ నుంచి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లోరాప్తాడుఎంపీపీ దగ్గుపాటిప్రసాద్, తహసీల్దార్‌లు మహబూబ్‌బాషా, ఎంపీడీఓ లక్ష్మీబాయి, ఎంఈఓ నూర్‌అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



సేంద్రియ ఎరువులను పరిశీలిస్తున్న జిల్లా రిసోర్స్‌పర్సన్

సమస్యలను పరిష్కరించేంత వరకూ సమ్మె

తపాలా ఉద్యోగులు

ధర్మవరంఅర్బన్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆలిండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాల ఉద్యోగులు చేపడుతున్న సమ్మెలో భాగంగా స్థానిక కాలేజ్ సర్కిల్‌లో అర్ధనగ్నంగా నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలుచేయాలని, జీడీఎస్‌లకు 8 గంటల పనికల్పించి రెగ్యులరైజ్ చేయాలని, ఢిల్లీ క్యాట్ ప్రిన్సిపల్ బెంచ్, మద్రాస్ క్యాట్‌బెంచి తీర్పుల ప్రకారం జీడీఎస్‌లకు పెన్సన్ సౌకర్యం కల్పించాలని, టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం ఆపివేయాలని తదితరసమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తపాల ఉద్యోగుల పట్ల సవితి ప్రేమ చూపుతోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ అధ్యక్షుడు బాల ఓబుళపతి, కార్యదర్శి శ్రీరాంనాయక్ ఈశ్వరయ్య, లక్ష్మీనారాయణ, ఫయాజ్‌బాషా, అమర్‌నాథ్‌రెడ్డి, పరందామరెడ్డి, మణికంఠ, సుబ్బాచారీ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తంచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

ఈడీ వస్తున్నాడని.. హడావుడి..

ఆర్టీసీ అధికారుల తీరు.. ప్రజల్లో విమర్శల జోరు..



మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేసిన అధికారులు, బస్టాండ్ ఆవరణలో బ్లీచింగ్ చల్లిన దృశ్యం

ఆర్టీసీ బస్టాండ్‌లో సమస్యలు ఉన్నా పట్టించుకోని అధికారులు ఈడీ వస్తున్నాడని హడావుడి చేశారు. తాగునీటి కొళాయిలు ఏర్పాటు చేశారు. అపరిశుభ్రంగా ఉన్న చోటల్లా బ్లీచింగ్ చల్లించారు. మినరల్ వాటర్ ఉంచారు. ఏర్పాట్లను ఆర్ఎం స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ హడావుడి చూసి ప్ర యాణికులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈడీ వెళ్లిన వెంటనే మినరల్ వాటర్ తీసివేయడంతో ఇదేమటని విమర్శలు గుప్పించారు. ఉన్నతాధికారి వస్తున్న సందర్భంగా చేసిన ఏర్పాట్లును రోజు చేస్తే బాగుంటుందని ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏదీ ఎమైన ఆర్టీసీ అధికారులు చేసిన హంగామా చూసి చూస్తున్న ప్రజలు నివ్వెరపోయారు.

-ధర్మవరంఅర్బన్

రైతుల సమస్యలు పరిష్కరించడానికే గ్రామసభలు

ధర్మవరంఅర్బన్: మండలంలోని గొట్లూరు గ్రామంలో గురువారం రైతుసేవలో రెవెన్యూశాఖలో భాగంగా తహసీల్దార్ మహబూబ్‌బాషా గ్రామసభ నిర్వహించారు. గ్రామసమస్యలపై రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. రైతుల భూవివరాలను చదివి వినిపించారు. గ్రామసభలో 126 అర్జీలు రాగా అందులో 8ని అక్కడికక్కడే పరిష్కరించారు. మరో 4పై విచారణ చేపట్టి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ గంగలక్ష్మి, వీఆర్ఓ వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

తాడిమర్రి: రైతుసేవలో రె వెన్యూశాఖకు సంబంధించిన గ్రామసభను గురువారం తాడిమర్రిలో నిర్వహించారు. ఈసందర్భంగా భూసమస్యలపై రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి అర్జీలు తీసుకున్నారు. సర్వే, పట్టాదారు పాసుపుస్తకాల్లో భూ వివరాలు తప్పుగా నమోదు కావడం, కొత్తగా ఈపాస్ పుస్తకాల పంపిణీ, ఇంటికి సంబంధించిన పట్టాల పంపిణీ గురించి రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మ మాట్లాడుతూ...రైతుసేవలో రెవిన్యూశాఖ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి భూసమస్యలపై ఆరా తీయడం జరిగిందన్నారు. వీటిని త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

బత్తలపల్లి: మండలంలోని మాళ్యవంతం గ్రామంలో గురువారం రైతుశాఖలో రెవెన్యూశాఖ అనే గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా రైతుల నుంచి నాలుగు అర్జీలు అందినట్టు తహసీల్దార్ సురేశ్‌బాబు తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ...రైతు సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సురేశ్, ఆర్ఐ అనూరాధ, వీఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: రైతుసేవులో రెవెన్యూశాఖ ద్వారా నిర్వహిస్తున్న గ్రామసభల్లో పాల్గొని భూసమస్యలను పరిష్కరించుకోవాలని తహసీల్దార్ మాధవరెడ్డి, రైతులకు సూచించారు. గురువారం ముదిగుబ్బలో రైతుసేవలో రెవిన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. పట్టాదారు పాసుపుస్తకంలో పేరు మార్పు, విస్తీర్ణంలో చేర్పులు తదితర ఏమైనా సమస్యలుంటే కార్యాలయాల చుట్టూ తిరగకుండా రైతుల వద్దకే అధికారులు వచ్చి పరిష్కరించడానికి ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ త హసీల్దార్ ప్రసన్నకుమార్, ఆర్ఐ రామకృష్ణ, సర్వేయ ర్ రహాబాషా, వీఆర్ఓలు కుద్దూష్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇంటి పట్టాల తనిఖీ

గుంతకల్లురూరల్: పట్టణ శివారులోని నల్లేనిగుట్టలో ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్లకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు, స్థలాలను ఆర్డీఓ మలోల శుక్రవారం తనిఖీ చేయనున్నట్లు తహసీల్దారు హరిప్రసాద్ గురువారం తెలిపారు. పది సంవత్సరాల కిందట ప్రభుత్వం నల్లేనిగుట్టలో ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్లకు 188 ఇంటి పట్టాలను మంజూరు చేసింద న్నారు. అధికారుల ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారులు థర్డ్ పార్టీ విచారణ చేయగా 83 మంది అనర్హులుగా తేలిన జాబితాను ఆర్డీఓకు పంపామన్నారు. విషయాన్ని గమనించిన లబ్ధిదారులు తాము అర్హులైన అనర్హులుగా ఎలా గుర్తించారంటూ ఆర్డీఓకు ఫిర్యాదు చేశారన్నారు. అందులో భాగంగానే శుక్రవారం నల్లేనిగుట్టలో జరిగిన అక్రమాలపై స్వయంగా ఆర్డీఓ పరిశీలించనున్నట్లు తహసీల్దారు పేర్కొన్నారు.

డ్రై డేను తప్పక పాటించాలి

పామిడి : నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు ప్రతి శుక్రవారం డ్రై డేను తప్పక పాటించాలని మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డ్రై డే వల్ల దోమల వ్యాప్తిని నివారించవచ్చునన్నారు. కాచిన నీటినే తాగాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలలో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు వేయరాదన్నారు.

పోతులయ్య విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ప్రారంభం

గుత్తి: మండలంలోని ధర్మాపురం గ్రామంలో మారెమ్మ గ్రామ దేవత, శిఖర కవి పోతులయ్య విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, స్వస్తివాచనం, కంకణధారణ, కలశస్థాపన, గణపతి హోమం, నవగ్రహ హోమం, జలదివాసం, మహామంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆత్మహత్యకు యత్నించిన వివాహిత మృతి

గుత్తి: మండలంలోని లచ్చానుపల్లికి చెందిన జయలక్ష్మి (36)అనే వివాహిత కాలిన గాయాలతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందిందని పోలీసులు తెలిపారు. ఈమె బుధవారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించింది. గుత్తి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం ఆమెను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె చనిపోయిందని పోలీసులు తెలియ జేశారు.

ఇనుప స్తంభం పడి ఇద్దరికి గాయాలు

గుంతకల్లుటౌన్: స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ లోకో షెడ్‌లో గురువారం పనులు చేస్తుండగా ప్రమాద వశాత్తూ ఇనుప స్తంభం మీద పడటంతో ఇద్దరు కూలీలు గాయపడ్డారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురానికి చెందిన మోహన్ రెడ్డి, చిన్నాలు విద్యుత్ లోకో షెడ్‌లో పని చేస్తున్నారు. ఇనుప స్తంభం మీద పడటంతో మోహన్ రెడ్డి, చిన్నా గాయపడ్డారు. తోటి కార్మికులు బాధితులను పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

నేటి నుంచి రోగులకు భోజన సౌకర్యం

- ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రశేఖర్

గుంతకల్లుటౌన్: ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన రోగులకు శుక్రవారం నుంచి భోజన సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈ చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కాన్పు అయిన బాలింతలకు మాత్రమే భోజనం అందజేసే వారమన్నారు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన రోగులు భోజనం కోసం ఇబ్బంది పడేవారన్నారు.

ఈ విషయాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందరికీ భోజన సౌకర్యం కల్పించాలని కోరామన్నారు. గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్‌బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా భోజన కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. సమావేశంలో వైద్యులు హరిప్రసాద్, మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇజంతకర్ చంద్రశేఖర్

సమ్మె బాటలో రైల్వే కాంట్రాక్టర్లు

జీఎస్టీ తగ్గించాలంటూ ఆందోళన

నేడు డివిజన్ అధికారులకు సమ్మె నోటీసు

20 నుంచి నిలిచిపోనున్న నిర్మాణ పనులు

గుంతకల్లు: జీఎస్టీ సెగ రైల్వే కాంట్రాక్టు శాఖకు తాకింది. పాత వర్కులపై కొత్త పన్ను విధానాన్ని అమలు చేయరాదంటూ కాంట్రాక్టర్లు చేస్తున్న డిమాండుకు కేంద్రం, రైల్వే శాఖ స్పందించకపోవడంతో వారు సమ్మె బాటపట్టారు. జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన జీఎస్టీని నిరసిస్తూ రైల్వే కాంట్రాక్టర్లు గతంలో ఆందోళనలు చేశారు. కొత్త పన్ను విధానం అమల్లోకి రాకముందు ప్రారంభమైన వర్కులకు జీఎస్టీ నీ మినహాయించాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తూ వచ్చారు. పాత పన్ను విధానంలో రైల్వే వర్కులపై ఐదు శాతం టాక్సు విధింపు ఉండేది. జీఎస్టీ ని అనుసరించి ఆ పన్ను 18 శాతానికి చేరింది. దీంతో పాత లెక్కలను అనుసరించి వర్కులకు బిడ్‌లను వేశామని, పాత వర్కులు ప్రారంభమయ్యాక కొత్త పన్ను విధానమంటూ 18 శాతం ట్యాక్స్‌ను విధిస్తే ఎందరో కాంట్రాక్టర్లు రూ. కోట్లలో నష్టపోవాల్సి వస్తుందని రైల్వే కాంట్రాక్టర్లు దేశవ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. కాగా కాంట్రాక్టు వర్కులపై ప్రభుత్వం కాస్త దిగవచ్చి పన్ను శాతాన్ని 18 నుంచి 12 శాతంగా తగ్గించింది. కానీ పాత వర్కులకు మాత్రం పన్ను మినహాయింపు ఇవ్వలేదు. దీంతో కాంట్రాక్టర్లు సమ్మె బాటపట్టారు. పాత వర్కులను పన్ను విధింపు నుంచి మినహాయింపు ఇవ్వకుంటే రైల్వే డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న నిర్మాణ పనులన్నింటినీ నిలిపివేస్తామని అల్టిమేటం ఇవ్వడానికి కాంట్రాక్టర్లు సిద్ధమయ్యారు. పన్ను రాయితీ ఇవ్వకుంటే ఈ నెల 20వ తేదీ నుంచి రైల్వే డివిజన్‌లో ఏ కాంట్రాక్టరూ పనులు చేయరంటూ సమ్మె నోటీసు ఇవ్వడానికి సిద్ధమయ్యారు. శుక్రవారం డివిజన్ రైల్వే మేనేజరు కార్యాలయానికి వెళ్లి సమ్మె నోటీసును ఇవ్వడానికి కాంట్రాక్టర్లు నిర్ణయించారు. పన్ను మినహాయింపు ఇవ్వకుంటే తప్పనిసరిగా పనులను చేసేది లేదని రైల్వే కాంట్రాక్టర్ల సంఘ నాయకులు కే సురేశ్, వీరుపాక్షి, వెంకటేశ్, తదితరులు స్పష్టంచేశారు.

చలో విజయవాడ పోస్టర్ల విడుదల

గుంతకల్లుటౌన్: స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీ యూ, ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ 279 జీఓను రద్దు చేయాలని పలుమార్లు ఆందోళనలు చేసినా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదన్నారు. గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 22న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మహేష్, పరమేష్, ఖాజా, జగదీష్, ఏసు, హనుమంతు, శ్యాముల్, సీఐటీయూ నాయకులు నరసయ్య, రామాంజినేయులు, తిమ్మప్ప, రంగమ్మ, అనంతమ్మ, శంకరమ్మ, సావిత్రి, నీలావతి, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతు వద్దకే రెవెన్యూ సేవలు

పామిడి : మండలంలోని రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని వంకరాజుకాలువ గ్రామంలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు రైతులు తమ భూములకు సంబంధించి అడంగల్ ఆన్‌లైన్ నమోదుకు వినతులు అందజేసినట్లు వీఆర్వో నిరంజ న్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దివాకర్, వీఆర్వో ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లు రైల్వేజోన్ ఏర్పాటులో ప్రభుత్వాలు విఫలం

- రైల్వే జోన్ సాధన సమితి అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

గుత్తి: గుంతకల్లులో రైల్వే జోన్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రైల్వే జోన్‌సాధన సమితి అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీలోని సేవామడ్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఏపీకి రావాలిన్న రైల్వే జోన్ గుంతకల్లులో ఏర్పాటు చేయాలని ఉద్యమిస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. రైల్వేజోన్ వస్తే రాయలసీమలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలకు చట్టసభల్లో మాట్లాడటం లేదని విమర్శించారు. విద్యార్థులు రైల్వే జోన్ కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రైల్వే జోన్‌సాధన సమితి నాయకులు లాలునాయక్, సుధాకర్ యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

రైల్వే కార్మికుల స్వచ్ఛభారత్ ర్యాలీ

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని డీజిల్‌షెడ్ సీనియర్ డీఎంఈ ఎస్ఆర్వే రాజు ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. స్థానిక డీజిల్ షెడ్ నుంచి మెయిన్ రోడ్డు మీదుగా పత్తికొండ రోడ్డు సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదంటూ నినాదాలు చేశారు. పరిశుభ్రత పాటించాలంటూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రైల్వే డీఎంఈ పీకే నాయక్, ఏడీఎంఈ జీ గుప్తా, ముత్తుస్వామి, ఎస్ఎస్ఈ ఎంకే రెహమాన్, ఎస్ఎస్ఈ (ఎలక్ట్రికల్) ప్రభు, ఎస్ఎంఆర్ శ్యామ్, హర్షద్, డీజిల్ షెడ్ కార్మికులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. శుక్రవారం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు	**అమృత్:** లై
వాసవి : జయ జానకి నాయక	**కేపీఎస్ :** జయ జానకి నాయక
చైతన్య : లై	**పామిడి**
కేపీఎస్ : ఫిదా	**మంజు:** ఫిదా
గుత్తి	**హనుమాన్ :** నక్షత్రం

మంత్రిపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో



మంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గుంతకల్లుటౌన్: దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు జగ్గిలి రమేష్, కేవిల్ స్వామిదాస్, బావన్న మాట్లాడుతూ జమ్మలమడుగులోని ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సమావేశంలో మంత్రి దళితులను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. మంత్రిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని దళిత ప్రజా సంఘాల నాయకులను రాస్తారోకో నుంచి విరమింపజేశారు. కార్యక్రమంలో వరహాల రాజు, మధు, ప్రతాప్, నారాయణ స్వామి, ఆనంద్, మద్దిలేటి, శ్రీరాములు, భాగ్యరాజు, సతీష్, గోవిందు పాల్గొన్నారు.

గుత్తి: రాష్ట్ర మంత్రి ఆదినారాయ ణరెడ్డి ద ళితులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపి స్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక గాం ధీ సర్కిల్ వద్ద ఆయన దిష్టిబొమ్మను గురువారం దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ దళితులను కించపరిచే విధం గా మాట్లాడటం మంత్రికి తగదన్నారు. కార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఖాశీం, పట్టణ యువజన అధ్యక్షుడు రాజాప్రతాప్, బీఎస్పీ నియోజకవర్గ నాయకుడు వెంకటకొండయ్య పాల్గొన్నారు.

'నవ సమాజ నిర్మాణానికే నవరత్నాలు'

పామిడి : నవ సమాజ నిర్మాణానికే వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల్లాంటి పథకాలను రూపొందించారని ఆ పార్టీ మం డల, పట్టణ కన్వీనర్లు నారాయణ రెడ్డి, బొల్లు వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఓ ప్యాక్టరీలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శనివారం ఈ పథకాలపై సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వైసీపీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలని వారు కోరారు. వైసీపీ నాయకులు ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, చుక్కలూరు దిలీప్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, అన్వర్‌ఖాన్, రజాక్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

మద్దికేరి మద్దమ్మ, నాగల ప్రతిష్ఠ

కూడేరు: మండలంలోని ఇప్పేరు గ్రామంలో మద్దికేరి మద్దమ్మ, నాగల ప్రతిష్ఠ నిర్వహించారు. గురువారం ఆలయంలో వివిధ రకాల పూజలు నిర్వహించి అభిషేకాలుచేసి అమ్మవారిని ప్రతిష్ఠించారు. వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు బహిరంగ సామాజిక తనిఖీ ప్రజావేదిక

గుంతకల్లురూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద 10వ విడత బహిరంగ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శంకర్ పేర్కొన్నారు. మండలంలో రూ. 5 కోట్లతో ఉపాధి హామీ పథకం కింద పలు గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన నిధులలో జరిగిన అవినీతిపై బహిరంగ ప్రజావేదిక ఉంటుందన్నారు. 2016 జూన్ నుంచి 2017 మే 31 వరకూ ఉపాధిహామీ పథకం కింద జరిగిన సీసీ రోడ్లు, వెలుగు స్కాలర్‌షిప్‌లను ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకూ మండల పరిధిలో వివిధ గ్రామాలలో సామాజిక తనిఖీ బృందం గ్రామాలలో పరిశీలన చేసిందన్నారు. సమాజిక బృందం తనిఖీ చేసిన విషయాలను బహిరంగ ప్రజావేదికలో తెలియజేస్తారన్నారు.

22న రుణాల కోసం ఇంటర్వ్యూలు

గుంతకల్లురూరల్: స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసుకున్న యువకులకు ఈనెల 22న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీఓ శంకర్ గురువారం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలానికి 227 యూనిట్లు రాగా 779 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. యూనిట్ రూ. 2 లక్షలుంటుందని ఇందులో ప్రభుత్వం రూ. లక్ష సబ్సిడీగా ఇస్తుందన్నారు. ఎస్సీ కోటాగా 37 యూనిట్లు రాగా 129 మంది, ఎస్టీ కోటా కింద 17యూనిట్లు రాగా 122 మంది, బీసీ కోటా కింద 80 యూనిట్లు రాగా 287 మంది, కాపు కోటా కింద 80 యూనిట్లు రాగా 198 మంది, మైనార్టీ కోటాగా 15 యూనిట్లు రాగా 43 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వీరిలో ఎంపికైన వారికి రుణాలను బ్యాంకుల ద్వారా మంజూరు అవుతాయన్నారు. అభ్యర్థులు కులం, ఆదాయం, రేషన్, ఆధార్, ఫొటోలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకూ ఎస్‌బీఐ, సిండికేట్, కెనరా, విజయ బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, మధ్యాహ్నం ఏపీజీవీ పీకే చెరువు, ఏపీజీవీ నాగసముద్రం, ఎస్‌బీహెచ్ కసాపురం, ఎస్‌బీఐ గుత్తి బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

గుత్తి: ఉపాధ్యాయుల కృషి, క్రమ శిక్షణ వల్ల పాఠశాలకు మంచి గుర్తింపు వచ్చిందని మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ పేర్కొన్నారు. మండలంలోని ఊబిచెర్ల గ్రామంలోని ఎంపీ యూపీ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయు లు గోపాలకృష్ణ, విజయకుమార్, ఉరుకుందప్ప, శ్రీనివాసులు, శ్రీలతలను శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా ఎంఈఓ వేణుగోపాల్ అనంతపురం జడ్పీ డీవైఈఓగా పదోన్నతి పొందినందుకు ఆయన్ను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం కమీలతస్టీం, ఉపాధ్యాయులు, సర్పంచు హైమావతి, పాఠశాల చైర్మన్ ఓబులేశు, ఏపీటీఎఫ్, ఎస్టీయూ, పీఆర్‌టీయూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు

పామిడి : గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం "చదువు - ఎదుగు" అనే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. చదవడం వల్ల విజ్ఞానంతో పాటు వివేకం వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యల్లప్ప, తులసీదాసు, రామ్మోహన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

పామిడి : తపాలా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ గుంతకల్లు డివిజన్ ప్రెసిడెంట్ రాజ్‌కుళ్లాయప్ప పేర్కొన్నారు. పట్టణంలోని తపాలా కార్యాలయం వద్ద గురువారం చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన మాట్లాడారు. సంఘాలకు అతీతంగా జీడీఎస్‌లు అందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదినారాయణ, ఫక్రుద్దీన్, కరీంసాబ్, లక్ష్మినారాయణ, ఆనంద్, గంగన్న, సురేంద్ర, హనుమంతరెడ్డి, వెంకట్రామిరెడ్డి, సోమశేఖరరెడ్డి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ తపాల సేవకులు(జీడీఎస్) చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజు గురువారం కొనసాగింది. స్థానిక తపాల కార్యాలయం వద్ద జీడీఎస్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ నాయకుడు రవీంద్ర మాట్లాడుతూ జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి రెగ్యులర్ చేయాలన్నారు. టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను వేధించడం ఆపాలన్నారు. కార్యక్రమంలో ఏఐజీడీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఏఐజీడీఎస్ నాయకులు

వైద్యం కోసం ఆర్థిక సాయం

పామిడి : స్థానిక కేజీబీవీలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని మాధవికి వైద్య సేవలకు వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జీవానందరెడ్డి ఆధ్వర్యంలో ఆ ట్రస్టు సభ్యులు గురువారం ఆర్థికసాయం అందజేశారు. పట్టణంలోని బొడ్రాయివీధిలో నివసిస్తున్న ఉమాదేవి, భైరవమూర్తి దంపతుల కుమార్తె మాధవి గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతోంది. తిరుపతిలో చికిత్స పొందుతోంది. తల్లిదండ్రులకు ఐదుగురు సంతానంతోపాటు ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే ఉండడంతో మెరుగైన వైద్య సేవలు అందించలేకపోతున్నారు. దీంతో దాతల సహకారం కోరినట్టు ఎస్ఓ సౌభాగ్యలక్ష్మి తెలిపారు. స్పందించిన వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు వైద్య సేవలకు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు న్నారు. కార్యక్రమంలో ఆ ట్రస్టు సభ్యులు పత్రాపుల్లయ్య, నారాయణరెడ్డి, రామకృష్ణ, నాగార్జున, అనంతయ్య, సీఆర్‌టీలు పాల్గొన్నారు.

'విద్యుత్ ఉద్యోగుల అనధికారిక వసూళ్లు అరికట్టాలి'

గుంతకల్లుటౌన్: వినాయక మండపాల వద్ద విద్యుత్ ఉద్యోగుల అనధికారిక వసూళ్లను అరికట్టాలని భజరంగ్‌దళ్ నాయకులు గురువారం అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీరు రవిబాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ రాష్ట్ర కో-కన్వీనర్ మంజుల వెంకటేష్ మాట్లాడుతూ విద్యుత్ శాఖకు సంబంధించిన కొంతమంది ఉద్యోగులు వినా యక మండపాల దగ్గరకు వచ్చి అనధికారి కంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని మండపాల నిర్వాహకులు తమ దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. మండపాల దగ్గర విద్యుత్ ఉద్యోగులు అనధికారికంగా వసూళ్లు చేయకుండా విద్యుత్ అధికారులు చూడాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భజరంగ్‌దళ్ నాయకులు నరేంద్ర, ప్రభాకర్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

22న కసాపురం ఆలయ హుండీ లెక్కింపు

గుంతకల్లురూరల్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 22న ఆలయానికి చెందిన హుండీలను లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ ముత్యాలరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్టుబోర్డు సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు, సేవకులు, అధికారులు హుండీ లెక్కింపునకు హాజరు కావాలన్నారు.

రికార్డులు తనిఖీ చేసిన డీవైఎస్ఓ

గుంతకల్లురూరల్: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డీవైఎస్ఓ శశికళ గురువారం వివిధ రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయంలోని వర్షపాతం, పంటల నమోదు, అడంగల్, ఇతర వ్యవసాయ గణాంకాల మ్యాన్యువల్, 2017-18 సంవత్సరానికి సంబంధించిన అడంగల్ క్రాప్ బుకింగ్ తదితర రికార్డులను ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు హరిప్రసాద్, ఆర్ఐ పునీత్, తహసీల్దారు గణాంక అధికారి సిద్ధప్ప, వీఆర్వో భరత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం : సీఐ

పామిడి : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని పామిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వై నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. స్థానిక టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గురువారం చైల్డ్ లైన్-1908 ఆధ్వర్యంలో 'బాలల హక్కులు బాలికల చట్టాలు' పై నిర్వహించిన అవగాహన సదస్సుకు సీఐతో పాటు ఎస్ఐ రవిశంకర రెడ్డి, ఎంఈఓ జయానాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే టీవీలు, సినిమాల ప్రభావంతో ఆకర్షణకు గురై ప్రేమ అంటూ జీవితాలను చేజేతులా నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ క్రిష్ణమాచారి, గుత్తి కో ఆర్డినేటర్ బాలాజీ, అశ్విని, రామకృష్ణ, నారాయణస్వామి, ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చదువు ఎదుగుపై విద్యార్థులకు అవగాహన

విడపనకల్లు: మండలంలోని మాళాపురం కేజీబీవీ, విడపనకల్లు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో చదువు-ఎదుగు అనే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి తిప్పయ్య మాట్లాడుతూ విద్యార్థులు మంచి జ్ఞానాన్ని ఇచ్చే పుస్తకాలను చదవడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. గ్రంథాలయాల్లో, పాఠశాలలో విలువైన పుస్తకాలను చదివి వాటి సారాంశాన్ని గ్రహించి ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ చలపతి, ప్రధానోపాధ్యాయులు, గ్రంథాలయాధికారి, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం చదువు-ఎదుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈఓ ఎర్రిస్వామి, తహసీల్దారు ఆదిలింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు చదువు ఆవశ్యకతను వివరించారు. ఉపాధ్యాయులు ఎస్ఎం మనోహర్, చంద్రశేఖర్, రవీంద్రనాయక్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాల విలువను వివరిస్తున్న ప్రత్యేక అధికారి తిప్పయ్య

తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

బెళుగుప్ప: స్థానిక తహసీల్దార్ కార్యాలయ నూతన భవనాన్ని నిర్మించేందుకు స్థలాలను ఆర్డీఓ రామారావు పరిశీలించారు. కార్యాలయం నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 90లక్షలు మంజూరు చేసింది. ప్రజలకు అనుకూలంగా ఉండే ప్రాంతాల్లో నూతన భవనాన్ని నిర్మించాలని 411, 588, 422సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములను తహసీల్దార్ వెంకటాచలపతితో కలిసి ఆర్డీఓ పరిశీలించారు. పూర్తి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీచేశారు. రోగులకు అందుబాటులో ఏఏ మందులు ఉన్నాయి, వైద్య పరీక్షల నిమిత్తం ప్రతిరోజు ఎంత మంది రోగులు వస్తున్నారు, సిబ్బంది హాజరు విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గోవిందరాజులు, ఆర్ఐలు జగన్నాథం, భాగ్యమ్మ, వీఆర్‌ఓలు తిమ్మప్ప, రమేష్ పాల్గొన్నారు.



తహసీల్దార్‌తో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రామారావు

నేడు ముత్యాలమ్మ దేవత ప్రతిష్ఠ

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని శ్రీకంఠపురం మజారా మరువపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం ముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఉదయం 6.45 గంటలకు ప్రాణ ప్రతిష్ఠ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం పలు హోమాలు నిర్వహించి మధ్యాహ్నం 12 గంటలకు మహాకుంభాభిషేకం, అన్నదానం చేపడతామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వైభవంగా వేణుగోపాలుడి రథోత్సవం


రథోత్సవం సాగుతున్న దృశ్యం

-కోలాహలంగా ఉట్టికొట్టే కార్యక్రమం

హిందూపురంఅర్బన్: పట్టణ పరిధిలోని చినమార్కెట్‌లో వెలసిన వేణుగోపాలస్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా గురువారం రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. మూలవిరాట్‌కు ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవ విగ్రహాలను ఊ రేగించారు. ఈ సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ హోమాలు చేశారు. గోవిందనామ స్మరణతో రథోత్సవం సాగింది. భక్తులు భ జన కీర్తనలు ఆలపించారు. అనంతరం చిన మార్కెట్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం కోలాహలంగా జరిగింది. పలు జట్లు పోటాపోటీగా ఉట్టికొట్టే పాల్గొన్నారు. గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జేపీకే రాము, ఈఓ శ్రీని వాసులు, కౌన్సిలర్ సరోజ, ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, శ్రీధర్, నంజయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ విద్యాసాగర్, టీడీపీ నాయకుడు గోపి, అర్చకులు సునీల్‌శర్మ, హరిప్రసాద్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న భక్తులు


ఉట్టి కొట్టడానికి పోటీపడుతున్న యువకులు


లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బఠాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.270.00, (బైవోల్టిన్) 308.00, గరిష్ఠం(సీబీ)360.00, (బైవోల్టిన్) 462.00, సగటు (సీబీ) 336.00, (బైవోల్టిన్) 378.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, విష్ణు - ఫిదా,
గురునాథ్- జయ జానకి నాయక, అమృత్ - దండుపాళ్యం,
లక్ష్మి - లై, బాలాజీ - గౌతమ్ నంద

నేడు రాజరాజేశ్వరీ ఆలయంలో క్షీరాభిషేకం

హిందూపురం అర్బన్ : పట్టణ పరిధిలోని శ్రీకంఠపురం పులమతి రోడ్డులో వెలసిన శ్రీరాజరాజేశ్వరీ ఆలయంలో శుక్రవారం అమ్మవారికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు నిర్వాహకులు రాజకిషోర్ తెలిపారు. శ్రావణమాసం ఆఖరి శుక్రవారం కావడంతో అమ్మవారి ఉదయం నుంచి మూలవిరాట్‌కు వివిధ అభిషేకాలతో పాటు క్షీరాభిషేకం ఉంటుందన్నారు. అనంతరం ప్రత్యేక అలంకరణ, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వయంగా భక్తులే అభిషేకం చేసే విధంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఉచితంగా జిప్సం పంపిణీ

లేపాక్షి : రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన వేరుశనగ, మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం ఉచితంగా జిప్సం పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయాధికారి సురేం ద్రనాయక్ తెలిపారు. మండలపరిధిలోని పులమతి పంచాయతీ గ్రామాలకు సంబంధించిన 30మంది రైతులకు గురువారం 120బస్తాల జిప్సం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎకరా పొలానికి 200కేజీల జిప్సంను ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. పంటలు సాగుచేసిన రైతులు ఆధార్, పట్టాదారు పాసుపుస్త కాలను తీసుకొచ్చి బయోమెట్రిక్ ద్వారా జిప్సం తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పులమతి సర్పంచ్ అశ్వత్థనారాయణ, ఏఈఓ అమర్‌నాథ్‌రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : సీఐ

హిందూపురం టౌన్ : డ్రైవర్లు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాల ని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ ఈదుర్‌బాషా హెచ్చరించారు. రోడ్డు భద్రత నియమావళికి సంబం ధించి గురువారం ఫ్లెక్సీలు, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ రోజురోజు కు రోడ్డు ప్రమాదాలు అధికమ వుతున్నాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందన్నారు. ఇందులో భాగంగానే ఎస్పీ ఆదేశాల మేరకు డ్రైవర్లకు కరపత్రాలు పంపిణీచేస్తామని, పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామని తెలిన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, మహ బూబ్‌బాషా, కౌన్సిలర్ రోషన్‌అలీ, సిబ్బంది కేశవ్, సునీల్, వెంకటరామిరెడ్డి, ఆదినారాయణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ' తహసీల్దార్‌కు సన్మానం


తహసీల్దార్ విశ్వనాథ్‌ను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

హిందూపురం టౌన్: ఉత్తమ అవార్డును అందుకున్న తహసీల్దార్ విశ్వనాథ్‌ను విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దైవాదీనంరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ సేవలు అందిస్తున్న తహసీల్దార్‌కు మూడేళ్ల వ్యవధిలో రెండుసార్లు అవార్డులు రావడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మల్లయ్య, పుల్లప్ప, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

విక్రయానికి వినాయకులు సిద్ధం

వివిధ ఆకృతుల్లో తయారవుతున్న విగ్రహాలు


వివిధ రూపాల్లో తయారైన గణనాథులు

హిందూపురం టౌన్ : వినాయక చవితి వచ్చిందంటే చిన్నారులతో మొదలుకుని యువత ఎంతో హడావుడిగా ఉంటుంది. పండగకు ఏర్పాటు చేసే గణనాథుడి విగ్రహాల వేటలో తలమునకలవుతారు. అలాగే వినాయక చవితి మరో ఎనిమిది రోజులు ఉండగానే యువకుల్లో ఉత్సాహం మొదలైంది. కావలసిన విగ్రహాలను కొనుగోలు చేయడానికి గ్రామీణ ప్రాంతాల నుంచి యువత హిందూపురం పట్టణానికి క్యూ కట్టారు. గతంలో అవసరమైన విగ్రహాలను ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి తెచ్చి విక్రయించేవారు. అయితే మూడేళ్లుగా కలకత్తా, ముంబాయికి చెందినవారు ఇక్కడికే మూడు నెలలు ముందుగా వచ్చి విగ్రహాలను త యారు చేసి విక్రయిస్తున్నారు. కలకత్తాకు చెందిన యువకులు మే ఆఖరున హిందూపురం చేరుకుని పట్టణంలో ఐదుచోట్ల విగ్రహాల త యారీ ప్రారంభించారు. స్థానికుల అభీష్టం మేరకు అడ్వాన్స్‌లు తీసుకుని విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం హిం దూపురంలో పదిచోట్లకుపైగా విగ్రహాలు తయారీ చేస్తున్నారు. కలకత్తాకు చెందినవారైతే అక్కడి నుంచే మట్టిని ఇక్కడికి తెచ్చి అద్దుతున్నారు. దాదాపు వెయ్యి విగ్రహాల వరకు తయారు చేస్తున్నట్లు తెలుస్తోంది. మూడు అడుగుల నుంచి 15అడుగుల విగ్రహం వరకు తయారు చేస్తున్నారు. వాటిని రూ.5 వేల నుంచి రూ.40వేల వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. అయితే ఈసారి అధికశాతం మట్టితో త యారుచేసిన విగ్రహాలనే హిందూపురంలో ప్రతిష్ఠించనున్నట్లు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహ కులు పేర్కొంటున్నారు. కానీ పెనుకొండ రోడ్డులో సుమారు 200వి గ్రహాల వరకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేస్తున్నారు. వివిధ ఆకృతులతో వినాయక విగ్రహాలు తయారవుతున్నాయి.

ఘనంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం


ముదిరెడ్డిపల్లిలో శ్రీకృష్ణుడి ప్రతిమను ఊరేగిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్ : పట్టణ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లిలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా హిందూ జ్ఞానవేదిక ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో గురువారం శ్రీకృష్ణ ప్రతిమను పురవీధుల్లో ఊరేగించారు. ఈ సందర్భంగా నృత్యాలు, భక్తిపాటలతో పరవశించారు. దేవుడు అదృశ్యరూపమని ఎవరికీ కనిపించడని సమితి సభ్యులు పేర్కొన్నారు. మానవరూపంలో అవతరించినపుడు మాత్రమే కనిపిస్తాడన్నారు. అలాంటి కోవకే చెందినవాడు కృష్ణుడన్నారు. భక్తి శ్రద్ధలతో ఆ దేవదేవుడిని కొలిస్తే కష్టాలు తొలుగుతాయని బోధించారు.

21, 23 తేదీల్లో రుణమేళా

చిలమత్తూరు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఈ నెల 21, 23 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివానందనాయక్ తెలిపారు. 21న చిలమత్తూరు సిండికేట్ బ్యాంక్, ఎస్‌బీఐ, దేమకేతేపల్లి ఎస్‌బీఐ పరిధిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23న కొడికొండ, కోడూరు, బూదిలి, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ పరిధిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఆధార్, రేషన్‌కార్డులు, ఇతర ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తును తమతో తీసుకురావాలన్నారు. సబ్సిడీ రుణాలకు గతంలో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే రావాలన్నారు.

నిరుపయోగంగా ఉన్న బోరుబావులను మూయించండి : ఎంపీడీఓ

హిందూపురం రూరల్: కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో తెరుచుకుని, నిరుపయోగంగా ఉన్న బోరుబావులను వెంటనే మూయించాలని గ్రామ రెవెన్యూ అధికారులు, కార్యదర్శులు, సిబ్బందికి తహసీల్దార్ విశ్వనాథ్ గురువారం సూచించారు. ఇటీవల చిన్న పిల్లలు ప్రమాదవశాత్తు బోరుబావుల్లో పడిన సందర్భాలు ఎక్కువగా జరుగుతున్నందున కలెక్టర్ చొరవచూపి జిల్లా వ్యాప్తంగా ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు.అనంతరం కలెక్టర్ విడుదల చేసిన సర్క్యులర్ ప్రతులను తహసీల్దార్ రెవెన్యూ సిబ్బందికి అందజేశారు.

ర్యాగింగ్ భూతాన్ని దరిచేరనివ్వద్దు : సీఐ

హిందూపురం రూరల్: ర్యాగింగ్ భూతాన్ని ధరిచేరనివ్వద్దని క్రమశిక్షణతో విద్యాభ్యాసం కొనసాగించి ఉన్నత స్థానాలకు ఎదగాలని హిందూపురం రూరల్ సీఐ రాజగోపాలనాయుడు విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక బిట్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ర్యాగింగ్, రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్ వల్ల జరిగే అనర్థాలు చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రతపై విద్యార్థులు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్‌ఐ ఆంజనేయులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పిల్లలకు పలకల పంపిణీ

పరిగి : మండలపరిధిలోని కొడిగెనహళ్లి ఎస్సీ కాలనీ అంగన్‌వాడీకేంద్రం లోని 28 మంది పిల్లలకు గురువారం ఉచితంగా పలకలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సీడీపీఓ నాగమల్లీశ్వరీ పాల్గొన్నారు. దాత ఎంపీటీసీ సభ్యుడు కిష్టప్ప పలకలను సమకూర్చారు. ఈ సందర్భంగా సీడీపీ ఓ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తోందని, విద్యాసామగ్రి, ఆటవస్తువులను దాతలు ముందుకొచ్చి సమకూర్చితే బాగుం టుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయమ్మ, దళితనాయకుడు గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

హిందూపురం టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు, యువ త క్రీడల్లో రాణించాలని హృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంజయ్‌రాం అన్నారు. మండలంలోని పైడేటిలో పలు పాఠశాలలకు గురువారం వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలను ప్రవేశపెట్టాయన్నారు. ఫౌండేషన్ సభ్యులు కిషోర్, భార్గవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు కలీముల్లా, లక్ష్మీపతి పాల్గొన్నారు.

'ఎంఆర్ వ్యాక్సినేషన్‌లో ఉపాధ్యాయులు కీలకం'



అజీజియా పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: ఎంఆర్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేయించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అనంతపురం వ్యాధి నిరోధక నియంత్రణ అధికారి పురుషోత్తం పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని అజీజియా పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. తనిఖీల్లో భాగంగా హిందూపురంలో ఆయన పరిశీలించి ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 58 శాతం టీకాలు పూర్తి అయినాయని తెలిపారు. పురం పరిధిలో 23వేలు టార్గెట్ ఉండగా ఇప్పటిదాకా 15వేల మంది చిన్నారులకు టీకాలు వేశామని తెలిపారు. పెనుకొండ, సోమందేపల్లి, హిందూపురంలలో వ్యాక్సిన్ తనిఖీ చేశామన్నారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించి ఈ టీకాలు వేయించాలని సూచించారు. అలాగే అంగన్‌వాడి కేంద్రాల్లో, పీహెచ్‌సీల్లో, ప్రభుతాసుపత్రుల్లో ఈ టీకాలు వేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు పద్మజ పాల్గొన్నారు.

వర్షాల రాకతో వ్యవసాయపనుల్లో నిమగ్నం



మందును పిచికారీ చేస్తున్న దృశ్యం



కలుపుమొక్కలు తొలగిస్తున్న మహిళా రైతులు



సాలు దున్నుతున్న రైతన్న

కాడెద్దులు కలిగిన రైతుకు భలే గిరాకీ

హిందూపురం రూరల్ : వారం రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో మండల వ్యాప్తంగా ఎటుచూసినా రైతులు పొలం పనులు, పంట కూర్పులతో బిజీ బిజీగా గడుపుతున్నారు. కాగా ఇప్పటికే అదును కాస్త దాటిపోవడంతో ప్రస్తుత సీజన్‌కు అనువైన పంటలు మొక్కజొన్న, ఉలవ, ఆముదం, జ్యోతిజొన్న విత్తుకోవడా నికి సిద్ధమవుతున్నారు. ఒక్కసారిగా వర్షం కురయడంతో కాడెద్దులు కలిగిన రైతులకు ప్రస్తుతం చేతినిండా పనిదొరి కి గిరాకీ బాగా పెరిగింది. పంటలు విత్తడానికి కాడెద్దులు, మడక, మనిషి ఉన్నట్లయితే రోజుకు రూ.600 నుంచి రూ.800దాకా కూలీ గిట్టుబాటు అవుతోందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే యంత్రాలతో పొలాలు దున్ని దుక్కిచేసుకున్న రైతులు పంట విత్తుకోవడానికి మాత్రం కాడెద్దులు కలిగిన రైతులపై ఆధార పడుతున్నారు. అలాగే పొలాల్లో పంటలు వేసుకున్న రైతులు వర్షాల రాకతో పొలాల్లో కలుపు మొక్కలను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే మొలకెత్తిన మొక్కజొన్న, వేరుశనగ, కంది, మినుప తదితర పంటలు ప్రస్తుతం కురిసిన వర్షాలకు ఏపుగా పెరిగి మంచి దిగుబడి వచ్చేలా రైతులు యూరియా, డీఏపీ, పాస్పరస్, వంటి రసాయనిక ఎరువులను పంట పొలాల్లో చల్లుతున్నారు. భూమిలో తేమశాతం అధికంగా ఉండటంతో గరిక మొలవకుండా నివారించే అట్రావిటీ అనే పెస్టిసైడ్‌ను కొందరు రైతులు మట్టితో కలిపి పంటపొలాల్లో చల్లుతున్నారు. మరికొందరు నీటిలో కలిపి పిచికారి చేస్తున్నారు. ఏది ఏమైనా వర్షాల రాకతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

గుర్తుతెలియని వాహనం ఢీకొని విరిగిన విద్యుత్ స్తంభం

హిందూపురం రూరల్ : కిరికెర అప్పులకుంట రోడ్డులో బుధవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఓ విద్యుత్ స్తంభం పాక్షికంగా దెబ్బతింది. గురువారం ఉదయం స్థానికులు గమనించి ఓవైపు ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం విషయం విద్యుత్ శాఖా అధికారులకు ఫోన్‌ద్వారా తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే లైన్‌మన్ మల్లికార్జున విషయాన్ని ట్రాన్స్‌కో ఏఈ హేమచంద్రకు తెలిపారు. ఆయన సూచన మేరకు పాత స్తంభం స్థానంలో కొత్త స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.



పాక్షికంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభం

రైతు సేవలో రెవెన్యూశాఖ

పరిగి : రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం తహసీల్దార్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. రైతులకు భూములకు సంబంధించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సుబ్బారావు, హారతి, వీఆర్‌ఏ, రైతులు పాల్గొన్నారు.

లేపాక్షి : రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని మండలపరిధిలోని చోళసముద్రం గ్రామంలో గురువారం తహసీల్దార్ ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టాదారు పాసుపుస్తకాలకు 5, ఆధార్ అనుసంధానానికి 4, సర్వేకు, అడంగల్‌కు ఒక్కొక్కటి చొప్పున అర్జీలు అందాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ మురళీ, సర్వేయర్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

హిందూపురం రూరల్ : మండల పరిధిలోని బేవన హళ్లి, నక్కలపల్లిలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో కొత్తపాసుపుస్తకాలకు 5, పేరుమార్పునకు 4, ఆన్‌లైన్‌లో అడంగల్ నమోదుకు 2, పేర్ల మార్పు చేర్పులకు 3 వినతులు అందిన ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ మైనుద్దీ న్, ఆర్‌ఐ రామాం జనేయులు, ఎంపీపీ సుభద్రమ్మ, వీఆర్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగం చేసిన లేపాక్షి ఏపీఎం

గ్రామ సమైక్య సభ్యుల ఆరోపణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న లేపాక్షి గ్రామ సమైక్య సభ్యులు

హిందూపురం అర్బన్: లేపాక్షి మండల ఏపీఎం సురేఖ నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని గ్రామ సమైక్య సభ్యులు పేర్కొన్నారు. హిందూపురంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలోని చాలా గ్రామా ల్లో ఏపీఎం నిధుల దుర్వినియోగానికి పా ల్పడ్డారని, బినామీల పేర్లతో గ్రూపుల్లో డబ్బులు తన సొంతానికి ఉపయోగించార ని ఆరోపించారు. అలాగే పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రతకు సంబంధించిన బిల్లుల విషయంలోనూ అవకతవకలకు పాల్పడ్డారని, యానిమేటర్ల బ్యాంక్ ఖాతాల్లో డబ్బు జమచేసి వారి నుంచి డ్రా చేయించి తనే ఉపయోగించుకుంటున్నారని అన్నారు. తనకు కావాలసిన గ్రూపులకు మాత్రమే ఎక్కువ మొత్తంలో లోన్లు అందిస్తున్నారని ఆరోపించారు. వీటిపై గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సమావేశంలో గ్రామ సమైక్య సంఘం లీడర్ మంజుల, సభ్యులు మల్లికాబాను, ధనలక్ష్మమ్మ, రత్నమ్మ, ప్రమీళమ్మ, షాహీన, జుబేదాబీ, గంగమ్మ తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత నిర్మాణాలు సత్వరం పూర్తి చేయాలి

చిలమత్తూరు : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను సత్వరం పూర్తి చేయాలని ఎంపీడీఓ శివానందనాయక్ సూచించారు. నిర్మాణ పనులు పూర్తి అయిన వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు. మండలంలోని ఆదేపల్లి, పాతచామలపల్లి, కొత్తచామలపల్లి, చిలమత్తూరు, సోమఘట్ట గ్రామాల్లో గురువారం ఎంపీడీఓ శివానందనాయక్ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ అమరావతి, ఫీల్డ్ అసిస్టెంట్ చలపతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా తక్షణ సాయం పంపిణీ

లేపాక్షి : అనారోగ్యంతో బాధపడుతున్న గొంగటిపల్లికి చెందిన పూజారి అంజనమ్మ(40)అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించిందని భర్త చిన్నప్ప తెలిపాడు. ఎంపీపీ హనోక్, సర్పంచ్ జయప్ప చంద్రన్న బీమా కింద తాత్కాలిక సాయంగా రూ.5వేల నగదు అందజేశారు. మిగిలిన రూ.25వేలు కుటుంబ సభ్యుల ఖాతాలో జమ అవుతుందని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

నేడు శ్రీవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీవ్రతం

కదిరిటౌన్ : శ్రావణమాస పూజల్లో భాగంగా శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నాలుగో శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే శ్రీవారికి నూతనంగా బహూకరించిన బంగారు కవచాలతో మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకరణ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

‘ఉపాధి’ బిల్లుల కోసం నిరీక్షణ

రెండు నెలలుగా అందని కూలి సొమ్ము - పనులకు మొగ్గుచూపని కూలీలు



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

నంబులపూలకుంట : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు నిధుల కొరత ఉండటంతో మండలంలో పనులు వేగవంతంగా జరగడం లేదు. రెండు నెలలుగా చేసిన పనులకు బిల్లుల కోసం కూలీ లు నిరీక్షించే పరిస్థితి నెలకొంది. మండల వ్యాప్తంగా 13 పంచాయతీల పరిధిలో ఏడు వేలకు పైబడి జాబ్ కార్డులు పొందిన ఉపాధి కూలీలు ఉన్నారు. కేంద్ర ప్ర భుత్వం, రాష్ట్రంలోని ప్రజల వలసల నివారణకు జా తీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చే స్తోంది. అయితే కూలీలు చేసిన పనులకు రెండు నె లలుగా బిల్లులు అందలేదు. దీంతో తాము ఎలా బతకాలని కూలీలు నాగరత్నమ్మ, వరలక్ష్మి, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, హరి తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఉపాధి సిబ్బంది ఇచ్చిన టార్గెట్‌ను చేరుకోవా లనే ఉద్దేశ్యంతో నేడు, రేపు బిల్లులు ఇస్తామని చెబు తూ క్షేత్ర స్థాయి సిబ్బంది కూలీలతో పనులు చేయిం చారు. ఎనిమిది వారాలుగా బిల్లులు అందక పోవడం తో కూలీలకు సమాధానం చెప్పలేక మొహం చాటేసే పరిస్థితి సిబ్బందికి నెలకొంది. బిల్లులు సకాలంలో చెల్లించే రోజుల్లో నాలుగు వేల మందికి పైగా కూలీ లు పనులు చేశారు. అయితే ఈ నెలలో 800 మంది మాత్రమే ఉపాధి పనులు చేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురువక వ్యవసాయ పనులు లేక పోవడంతో అప్పు, సప్పు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్న వారు మాత్రమే ప్రస్తుతం ఉపాధి పనులకు వెళ్తున్న ట్లు సమాచారం. ఇదిలా ఉండగా.. గతంలో చేసిన ప నులకు మంజూరైన బిల్లులను బ్యాంక్‌లో జమ చే శా రు. అయితే కూలీ పేరుతో ఉన్న నగదు మొత్తాన్ని వారి కుటుంబ సభ్యుల బకాయిలకు జమ చేసుకుంటున్నారని కొందరు కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామాలు ఖాళీ చేసి పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లక తప్పదని కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉ పాధి కూలీలు చేసిన పనులకు బిల్లులు వెంటనే చె ల్లించి, వలసలను నివారించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఏపీఓ రమణారెడ్డిని ఆంధ్రజ్యోతి వివరణ కోరగా... రెండు నెలలుగా చేసిన పనులకు బిల్లులు ఇవ్వాల్సిన విషయం వాస్తవమేనన్నారు. డబ్బులు ఎక్కడకి వెళ్ళవని, చేసిన పనులకు తప్పకుండా బిల్లు లు చెల్లిస్తామన్నారు. అయితే వర్షాలు కురవడంతో వ్యవసాయ పనులకు వెళ్తున్నారని, దీంతోనే ఉపాధి ప నులలో కూలీల శాతం తగ్గిందన్నారు.

బిల్లులు ఇవ్వక పోతే ఎలా బతకాలి?



రెండు నెలలుగా చేసిన ఉపాధి పనులకు బిల్లులు ఇవ్వక పోతే మీము ఎలా బతకాలి? మా కుటుంబాలను ఎలా పోషించుకోవాలి. రోజూ పనికి రమ్మని చెబుతున్నారు. చేసిన పనులకు బిల్లులు ఇవ్వడం లేదు. కుటుంబ పోషణ కష్టంగా మారుతోంది. బిల్లులు అడుగుతుంటే నేడు, రేపు ఇస్తామని చెబుతున్నారు. బిల్లులు చెల్లించక పోతే వలస వెళ్లక తప్పేట్లు లేదు.

: నాగరత్నమ్మ, ఉపాధి కూలీ, గొలపల్లి

బ్యాంక్‌లో అమ్మ రుణానికి జమ చేశారు



గతంలో మా అమ్మ బ్యాంక్‌లో పంటరుణం పొందింది. ఇటీవల అనారోగ్యంతో ఆమె చనిపోయింది. నేను చేసిన ఉపాధి పనులు, ఎన్టీఆర్ గృహనిర్మాణలు పనుల బిల్లులు ఖాతాల్లో జమ అయ్యాయి. బ్యాంక్ వారు మా అమ్మ బకాయి ఉందని, నా ఖాతాలో ఉన్న నగదను జమ చేసుకున్నామని చెప్పారు.

- శ్రీనివాసులు ఉపాధి కూలీ, హరిజనవాడ, ఎన్పీకుంట

బిల్లులు ఇస్తే.. పనులు చేసుకుంటాం



చేసిన ఉపాధి పనులకు బిల్లు లు చెల్లిస్తే.. పనులు చేసుకుంటాం... డబ్బులు ఇవ్వక పోయినా వేరే పనులు లేక పోవడంతో గత్యంతరం లేక ఉపాధి పనులకు వెళ్తున్నాం. ఎక్కడకీ వెళ్లకండి మీ ఊరిలోనే పనులు కల్పిస్తామని చెప్పిన ఉపాధి సిబ్బంది, చేసిన పనులకు బిల్లులు చెల్లిస్తే.. వలసలు వెళ్లకుండా నూరు రోజులు పనులు చేసుకుంటాం.

- వరలక్ష్మి, ఉపాధి కూలీ, ధనియానిచెరువు

అధునిక వ్యవసాయ పద్ధతులపై ఒక్కరోజు శిక్షణ

తలుపుల : మండలంలోని యర్రసానివారిపల్లిలో గురువారం వ్యవసాయ ఆధునిక పద్ధతులపై రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతపురం రైతు శిక్షణ కేంద్రం ఏఓ చంద్రశేఖ ర్‌రెడ్డి హాజరై శిక్షణ కల్పిస్తూ... కొత్త పద్ధతులు, మెళకువలు, లాభాలు, పంటల రక్షణ వంటి అంశాలపై వివరించారు.

సుస్థిర వ్యవసాయంపై...

గాండ్లపెంట : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం వ్యవసా యాధికారులు పొలాల్లో తిరిగి సుస్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఏడీఏ రామసురేష్‌బాబు, ఏఓ షాదాబ్ తదిత రులు మండల పరిధిలోని మలమీదపల్లికి చెందిన రైతు చంద్రన్న పొలాన్ని పరిశీలించారు. సుస్థిర వ్యవసాయం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన సీడీపీఓ



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించిన సీడీపీఓ సాజిదాబేగం

తనకల్లు : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ‘రెండు నెలలుగా అందని పాలు, గ్రుడ్లు’ అనే కథనం ఆంధ్రజ్యోతిలో గురువారం ప్రచురిత మైంది. ఈ కథనానికి కదిరి తూర్పు సీడీపీఓ సాజిదాబేగం స్పందించారు. మండలంలోని కోటూరు అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి తల్లిదండ్రులు, బాలింతలు, చిన్నారులతో సమావేశాన్ని నిర్వహించారు. పౌష్టికాహారం కాంట్రాక్టర్ సకాలంలో సరఫరా చేయకపోవడం వల్లే వారికి అందించలేదన్న విషయాన్ని తెలుసుకున్నారు. ఇకపై ఆలస్యం కాకుండా ప్రతి నెలా సక్రమంగా పాలు, గ్రుడ్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అం గన్‌వాడీ సూపర్‌వైజర్, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పంతులచెరువులో వ్యక్తిగత మరుగుదొడ్లపై గ్రామసభ

నల్లచెరువు : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించేందుకు మండలపరిధిలోని పంతుల చెరువులో సర్పంచు పార్వతమ్మ అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీఓ మక్బుల్‌బాషా ,అధికారులు హాజరై వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వారంలోగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, వెంటనే వారి ఖాతాల్లోకి రూ. 15 వేలు జమ చేస్తామన్నారు. వారం రోజుల్లో నిర్మించుకోక పోతే మరుగుదొడ్లు రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జయమ్మను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శు లు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

తలుపుల : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు తల్లిదండ్రులు తప్పని సరిగా ప్రభుత్వం అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సర్పంచు డీపీ ఫయాజ్ అహ్మద్ పేర్కొన్నారు. తలుపుల అంగన్‌వాడీ -3వ కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సర్పంచు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్నా రులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసి లాంచనంగా ప్రారంభించారు. అలాగే తలుపులలోని 10 అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆదిలక్ష్మమ్మ, కవిత, భారతి, అంగన్‌వాడీ కార్యకర్త సుశీల తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండలంలోని పంతులచెరువు, రాట్నాలపల్లి, ఇందుకూరుపల్లి, అల్లుగుండు గ్రామాల్లో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు బాల, బాలికలకు డాక్టర్ గణేనాయక్ ఆధ్వర్యంలో గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేనాయక్ మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్ వ్యాక్సిన్ వల్ల తట్టు, రుబెల్లా, వ్యాధులు రావన్నారు. చిన్నారులకు తల్లిదండ్రులు ఈ వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు.

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.25, టమోటా 45, బెండ 42, బీరకాయ 35, కాకరకాయ 45, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 45, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - లై, **రాధిక** - నేనే రాజు నేనే మంత్రి
,వేమల - ఫిదా , **మౌనిక -** జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా శుక్రవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

రైతుసేవలో రెవెన్యూశాఖ


కదిరి రూరల్ : మీ సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా గురువారం కదిరి రూరల్ మండలం కాళసముద్రంలో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ పీవీ రమణ, ఎంపీపీ లలితమ్మ, ఆర్ఐ హుసేన్ పీరా, వీఆర్ఓ అమానుల్లా పాల్గొన్నారు. అంతకు ముందు అధికారుల బృందం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కోతకు గురయ్యే ఇళ్లు, భూములను పరిశీలిం చారు. ఇళ్లు కోల్పోతున్న 16మందికి పట్టాలు జారీ చేస్తామని తహసీల్దార్ తెలిపారు. అదే విధంగా శ్మశాన వాటిక ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. గ్రామసభలో 12మంది పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇంకా మరికొన్ని సమస్యలపై వచ్చిన అర్జీలపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వివరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తలుపుల : మండలంలోని పులిగుండ్లపల్లి గ్రామ సచివాలయంలో గురువారం తహసీల్దార్ శివయ్య రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. రైతుల నుంచి భూసమస్యలపైన ఐదు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. అందులో రెండు మ్యూటేషన్‌లు, రెండు అసైన్‌మెంట్ కోసం, ఒకటి ఆన్‌లైన్ నమోదుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రప్ప, ఆర్ఐ కిష్టప్ప, యూనిష్‌బాబు, వీఆర్ఓ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయురాలికి సన్మానం

తలుపుల : మండలంలోని కాయలపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయురాలు గౌసియాను గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ ఎనిమిదేళ్లుగా పాఠశాలలో పనిచేసిన గౌసియా సేవలను కొనియాడారు. అనంతరం ఆమెకు గ్రామస్థులు చీరలు అందించి, దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయురాలు గౌసియా పెద్దవడుగూరు మండలం అపేచెర్లకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పవన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

సర్వర్ డౌన్ - బ్యాంక్ షట్ డౌన్



కంప్యూటర్లు పనిచేయడం లేదని తెలుపుతూ వేలాడదీసిన బోర్డు

తనకల్లు: మండల కేంద్రంలోని భారతీయ స్టేట్‌బ్యాంకు బ్రాంచి కార్యకలాపాలు గురువారం నిలిచిపోయాయి. బ్యాంకు సర్వర్ మొరా యించడంతో కార్య కలాపాలన్నీ నిలిపివేస్తున్నట్లు బ్రాంచి మేనేజర్ వైవీఆర్ నాయుడు తెలిపారు. ఇదే విషయాన్ని తెలియ పరుస్తూ బ్యాంక్ ప్రధాన గేట్‌కు బోర్డు వేలాడదీశారు. బ్యాంకు ద్వారాన్ని మూసివేశారు. దీంతో బ్యాంకు కార్యకలాపాల నిమిత్తం వివిధ గ్రామల నుంచి తనకల్లుకు విచ్చేసిన ఖాతాదారులు పడిగాపులు కాశా రు. పొదుపు సొమ్ము జమ చేయడానికి, డ్రా చేయడానికి విచ్చేసిన డ్వాక్రా మహిళలు బ్యాంకు బయటే వేచి చూశారు. మధ్యాహ్నమైనా సర్వర్ పనిచేయకపోడంతో ఉసూరుమంటూ వెనుదిరిగారు.

రేపు పాలపాటిదిన్నెకు ప్రత్యేక బస్సులు : డీఎం

కదిరి అర్బన్ : శ్రావణమాసపు ఆఖరు శనివారం సందర్భంగా నల్లచెరువు మండలం పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయానికి కదిరి ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఒక్కో బస్సు 20 ట్రిప్పుల ప్రకారం కదిరి డిపో నుంచి మొత్తం 20 బస్సులు నడపనున్నట్లు తెలి పారు. ప్రతి 15నిముషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మోటారు వాహనాల తనిఖీ అధికారులతో పాటు ఆర్టీసీ పరిరక్షణ దళ సభ్యులు అక్రమ వాహనాలు, జీపులు, ఆటోలను నిలువరించనున్నారన్నారు. ప్రయాణికులు కూడా ఆర్టీసీ బస్సులో సురక్షితంగా ప్రయాణించాలని ఆయన కోరారు.

శాస్త్రోక్తంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ



ఆలయంలో ప్రతిష్ఠించిన సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలు

తనకల్లు : మండలంలోని మార్ప్రారివాండ్లపల్లిలో గురువారం గ్రామస్థులు, నూతనంగా నిర్మించిన ఆలయంలో వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు నిర్వహించారు. ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ హాజరై పూజా కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈశ్వరరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి, తవలం ట్రస్టు బోర్డు ఛైర్మన్ రమణయ్య, తెలుగు యువత నాయకులు అంజి, గిరిజన పోరాట సమితి నాయకులు సుధాకర్‌నాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నారాయణ, గ్రామ పెద్దలు వెంకటరమణ, శంకర్‌రెడ్డి, మహదేవరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న కందికుంట

విక్రయానికి సిద్ధంగా గణనాథులు



విక్రయానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

కదిరిఅర్బన్ : రానున్న వినాయక చవితి పండుగకు ముస్తాబయ్యే గణనాథుడి విగ్రహాలు పట్టణంలోని వాడవాడలా అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. ఐదు అడుగుల నుంచి 15 అడుగుల ఎత్తున్న వినాయకుడి విగ్రహాలను వివిధ రంగుల్లో ముస్తాబు చేశారు. పట్టణంలోని జీవిమాని సర్కిల్, మేదరవీధి, సింహకోట, తేరుబజార్ తదితర ప్రాం తాల్లో వినాయక విగ్రహాలను విక్రయిస్తున్నారు. రెండు మూడు చోట్ల తప్ప కదిరి పట్టణంతో పాటు పరిసర పదిమండలాల్లోని వీధుల్లో ప్రతిష్ఠించే విగ్రహాలను ఇక్కడే కొనుగోలుచేస్తుంటారు. పదుల సంఖ్యలో కుటుంబాలు వీటి వ్యాపారంపై ఆధారపడ్డాయి. ఇందులో కొందరు వినాయకుడి ప్రతిమలను కూలీల సాయంతో ఇక్కడే తయారు చేయిస్తుండగా మరి కొందరు హైదరాబాదు, తమిళనాడులోని మంగళం, గుడియాత్తం నుంచి తెప్పించి విక్రయిస్తున్నారు. ఐదు అడుగల విగ్రహం రూ. 7వేల నుంచి రూ. 10 వేల వరకు ధర పలుకుతుండగా 15 అడుగుల విగ్రహం రూ.20వేల వరకు ధర ఉంటోంది. అయితే ఈ ఏడాది కరువు దెబ్బకు విగ్రహాల విక్రయాలు ఆశాజనకంగా లేవని వ్యాపారులు వాపోతున్నారు. ఇళ్లలో ప్రతిష్ఠించుకునే చిన్న విగ్రహాల ధర రూ.200 నుంచి రూ.500లోపు ఉంది. కాగా ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న విగ్రహాలన్నీ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసినవే కావడం గమనార్హం. మట్టి విగ్రహాల తయారీ, వినియోగం అంతా కేవలం ప్రచారానికే పరిమితం అవుతోంది. పట్టణం లోని సింహకోటలో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాన్ని మాత్రమే మట్టితో తయారు చేయిస్తున్నారు.

ఈ యేడు వ్యాపారం కష్టంగా ఉంది

నేను ఐదేళ్ళుగా విగ్రహాలు అమ్ముతున్నా. తమిళ నాడు, హైదరాబాద్‌ల నుంచి తెప్పిస్తాం. ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితుల్లో వినాయకుడి విగ్రహాలు అమ్ముడుపోవడం లేదు. 15రోజుల నుంచి వినాయక విగ్రహాలను అమ్మకానికి పెట్టినా అంతంత మాత్రంగానే స్పందన కన్పిస్తోంది. పెద్ద విగ్రహాలు ఎవరైనా కొంటారో? లేదో?

- రాధమ్మ, వ్యాపారి

17ఏళ్లుగా ఇదే వ్యాపారం



నేను 17ఏళ్లుగా వినాయక విగ్రహాల వ్యాపారం చేస్తున్నా. మొదట్లో కొని విక్రయించేవా డిని. ఐదేళ్లుగా తమిళనాడు నుంచి కూలీలను పిలిపించి ఇక్కడే తయారు చేయిస్తున్నా. ఈ ఏడాది 150 దాకా తయారు చేయించా. కొన్ని సార్లు లాభం వచ్చినా... మరి కొన్ని సార్లు విగ్రహాలు మిగిలిపోతే నష్టం భరించాల్సిందే.

- బొమ్మల రవి, విగ్రహాల వ్యాపారి

ప్రత్యామ్నాయ విత్తనం పంపిణీకి సర్వం సిద్ధం



వేరుశనగ సాగు చేయక పోవడంతో బీడుగా ఉన్న పొలాలు

కదిరిరూరల్ : అదును దాటిపోయినా వరుణుడు కరుణించకపోవడంతో ఇక వేరుశనగ సాగు చేయకపోవడమే మేలని ప్రభుత్వం భావిస్తోంది. ఇదే తరుణంలో ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు 100శాతం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేయడానికి రంగంసిద్ధం చేసింది. ఇందులో భాగంగానే రెండు రోజుల్లో కదిరి వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతుల ముంగిట్లోకి విత్తనాలు తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డివిజన్ పరిధిలోని 10మండలాల్లో సాధారణ వేరుశనగసాగు విస్తీర్ణం 95,847 హెక్టార్లు. కానీ ఈ ఏడాది తీవ్రవర్షాభావం కారణంగా ఇప్పటివరకు కేవలం 37,644 హెక్టార్లలో మాత్రమే వేరుశనగ, కంది పంటలను సాగు చేశారు. మిగిలిన 58,203 హెక్టార్లలో విత్తు పడలేదు. ఈ భూముల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయించాలని అధికారులు అంచనాలు రూపొందించారు. జొన్న-170 క్వింటాళ్లు, ఉలవ-2790 క్వింటాళ్లు, అలసంద- 570క్వింటాళ్లు, కొర్ర- 34క్వింటాళ్లు, సజ్జ-78.50 క్వింటాళ్లు, రాగి-44 క్వింటాళ్లు, పొద్దుతిరుగుడు-52.50 క్వింటాళ్లు, పెసర-1807 క్వింటాళ్లు కావాలని అంచనా వేసి విత్తనాల కోసం ప్రతిపాదనలు పంపించారు. ఈ మేరకు జిల్లా అధికారులు విత్తనాలను డివిజన్ కేంద్రాలకు పంపించనున్నారు. కాగా ప్రత్యామ్నాయ విత్తనాలను తీసుకున్న రైతులను బయోమెట్రిక్ ద్వారా గుర్తించనున్నందున పంటలు సాగు చేయని రైతులకు మాత్రమే ప్రత్యామ్నాయ విత్తనాలు అందనున్నాయి. అన్నీ సవ్యంగా జరిగితే ఆది లేదా సోమవారం నుంచి పంపిణీ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

రెండు రోజుల్లో పంపిణీ ప్రారంభిస్తాం



ప్రత్యామ్నాయ విత్తనం కోసం మేము పంపిన ఇండెంట్ మేరకు జిల్లా అధికారులు విత్తనాలు పంపిస్తున్నారు. వచ్చిన విత్తనాలను మండల కేంద్రాలకు చేర్చాలి. రెండు రోజుల్లోగా విత్తనాల పంపిణీ ప్రారంభిస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు కూడా ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకు రావాలి. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- రామసురేష్‌బాబు, ఏడీఏ, కదిరి

బస్టాండులో వాణిజ్య సముదాయాల ప్రారంభం



ఆర్టీసీ బస్టాండులో నిర్మించిన షాపులను ప్రారంభిస్తున్న డీఎం సూర్యనారాయణ

కదిరి అర్బన్ : స్థానిక ఆర్టీసీ బస్టాండులో బీఓటీ పద్ధతిలో నిర్మించిన 11 వాణిజ్య భవనాలను గురువారం కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసీ కార్యాలయం వెనుక భాగంలో ఖాళీగా ఉన్న స్థలాన్ని ఔత్సాహిక వ్యాపారులకు అద్దెకు ఇవ్వాలంటూ ఉన్నతాధికారులు జారీ చేసిన ఆదేశాల మేరకు టెండర్ల ద్వారా షాపులు కేటాయించామని తెలిపారు. ఇంకా తొమ్మిది భవనాలకు టెండర్లు ఆహ్వా నించామన్నారు. కాగా బస్టాండు ప్రాంగణంలో డిజిటల్ సినిమా థియేటర్ ఏర్పాటు చేసుకోదలచిన వారు ఈనెల 20లోగా టెండర్లు దాఖలు చేయవచ్చు న్నారు. వ్యాపారులకు ఆర్టీసీ స్నేహపూర్వకంగా ఇస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిపో కార్యాలయ సూపరింటెండెంట్ ఎం హరిమోహన్, సూపర్‌వైజర్లు వేమారెడ్డి, హంపన్న, కార్మిక నాయకులు భైరిశెట్టి, నాగేష్, జీవైపీ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే అమరాపురానికి రాక

అమరాపురం: మండల సమీపంలోని హాలుకూరు వద్ద నిర్మించిన ఆదర్శ పాఠశాల నూతన భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ఈరన్న ప్రారంభించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మంజునాథ్ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మూయని బోరు బావులు

ప్రభుత్వం ఆదేశించినా పట్టించుకోని అధికారులు

మడకశిర రూరల్: వేసిన బోరు బావుల్లో నీరు లభ్యం కాకపోవడంతో వాటిని అలాగే మూతలు వేయకుండా వదిలేశారు. రెండు మూడు నెలల వ్యవధిలోనే రాష్ట్రంలో ఇలా ఓపెన్‌గా ఉన్న బోరు బావుల్లో పిల్లలు పడి మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయినా ఇక్కడి బోరుబావులను మూసివేయడం లేదు. అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. తరచూ జరుగుతున్న బోరుబావుల సంఘటనలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సత్వరమే వాటిని పూడ్చే చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారిచేసింది. అయితే అధికారులు మాత్రం ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదు. మండల పరిధిలోని అగ్రంపల్లి గ్రామానికి దాహార్తిని తీర్చేందుకు బోరు వేశారు. అయితే బోరులో నీటిమట్టం పడిపోవడంతో బోరు ఎండిపోయింది. అందులోని మోటారు, పైపులు తొలగించారు. అయితే బోరుబావిని ఓపెన్‌గా ఉంచారు. సమీపంలో పాఠశాల ఉండడం వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు వాపోతున్నారు. అదేవిధంగా చెరువులో తాగునీటి కోసం రెండు బోర్లు వేశారు. జూన్ నెలలో ఒక బోరులో నీరు పడ్డాయి. మరో బోరులో పడలేదు. నీరు పడిన బోరు ఎండిపోయింది. దీంతో బోరుకు అమర్చి మోటారు, పైపులను తీసి అలాగే వదిలేశారు. చెరువు గుండానే రైతులు, పిల్లలు వెళ్తుంటారు. బోరు బావి సమీపంలోనే ఆడుకుంటుంటారు. చీపులేటి సమీపంలో చివరలో రోడ్డు పక్కన బోరు వేశారు. కానీదానిని ఇప్పటి వరకు పూడ్చలేదు. ఈ గొట్టంబావి సమీపంలోనే అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉంది. ఓపెన్ బోరు బావుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకముందే వాటిని పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అగ్రంపల్లి చెరువులో తెరిచే ఉన్న రెండు బోరుబావులు

రైల్వేలైన్ భూ సేకరణ పనుల పరిశీలన

మడకశిర రూరల్: రైల్వేలైన్ భూ సేకరణ పనులను ఆర్డీఓ రామ్మూర్తి గురువారం పరిశీలించారు. మండలంలోని హరేసముద్రం, గొల్లపల్లి గ్రామాల సమీపంలో రైల్వేలైన్ కోసం సేకరించిన భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... రైల్వేలైన్ కోసం భూములు కోల్పోయే తమకు పరిహారం మొత్తం అధికంగా చెల్లించాలని ఆర్డీఓ తీసుకువచ్చారు. భూ సేకరణ కోసం మూడు బృందాలను ఏర్పాటుచేశారు. ఆమిదాలగొంది, మల్లినాయకనపల్లి, మడకశిర, చందకచర్ల, బుళ్లసముద్రం, వైబీహళ్లి, జాడ్రహళ్లి గ్రామాల పరిధిలో 120.70 ఎకరాల భూములను సేకరించారు. సంబంధిత రైతులతో సమావేశం ఏర్పాటుచేసి వారి వద్దనుంచి భూములకు సంబంధించిన పట్టాదారుపాసుపుస్తకం, ఆధార్, సెల్‌ఫోన్ నెంబరు, బ్యాంకు పాసుపుస్తకాలను సేకరించారు. ఆర్డీఓ వెంట సర్వేయర్లు పణికుమార్, బాలగంగయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

23న మెగా లైసెన్స్ మేళా

అగళి: మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో హిందూపురం ఆర్డీఓ ఆధ్వర్యంలో ఈ నెల 23న జరిగే మెగా లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రాంబాబు గురువారం తెలిపారు. ఆటోడ్రైవర్లు, ఓనర్లు, ద్విచక్రవాహనదారులు ఈ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లైసెన్స్‌లేని వాహనదారులు ఈ మెగా లైసెన్స్‌మేళా కార్యక్రమంలో పాల్గొని లైసెన్స్‌లు తీసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఉచిత శిక్షణ

మడకశిర టౌన్ : నిరుద్యోగ యువతీ, యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్‌పై బెంగుళూరుకు చెందిన గురుకుల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శివశంకర్ తెలిపారు. డిగ్రీ, ఇంటర్, ఐటీఐతో పాటు పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు గురుకుల్ క్యాంపస్‌లో వంద రోజుల పాటు బ్యూటీషియన్, కార్‌డ్రైవింగ్, ప్లంబింగ్, కంప్యూటర్, సేల్స్ మేనేజ్‌మెంట్‌తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, లైఫ్‌స్కిల్స్ నందు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. అనంతరం వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు సైతం కల్పించనున్నట్లు వివరించారు. ఇతరత్రా వివరాల కోసం ఫోన్: 9900864488, 7022252899 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

రొళ్లలో రైతుసేవలో రెవెన్యూశాఖ

రొళ్ల: రొళ్లలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల పట్టాదారుపాసుపుస్తకాలు, అడంగల్‌కు సంబంధించి దాదాపు 10 మంది రైతులు అర్జీలు అందజేశారు. చేర్పులు, మార్పుల కోసం వచ్చిన అర్జీలను పరిశీలించారు. త్వరలో సమస్యలు పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ లక్ష్మానాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్ఓ సోమశేఖరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాదవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

టార్పాలిన్‌ల కోసం దరఖాస్తు చేసుకోండి

రొళ్ల : మండలాల్లో పండ్లతోటలు సాగుచేసిన రైతులకు ఉద్యానశాఖ పథకంలో భాగంగా టార్పాలిన్‌లను పంపిణీ చేయనున్నట్లు ఉద్యానశాఖాధికారిణి అనిత, ఎంపీఈఓ వెంకటేష్ గురువారం తెలిపారు. ఇందు కోసం రూ.1250ల చెల్లించి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్, పెనుకొండ వారి పేరుమీద డీడీ తీయాల్సి ఉంటుందన్నారు. రైతులు పట్టాదారాపాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ బుక్కు, జిరాక్స్‌లతో పాటు పాసుపోర్టుసైజు ఫొటో తదితర వివరాలను జతచేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిగుతుర్తిలో తాగునీటి సమస్య పరిష్కారం

గుడిబండ: మండలంలోని చిగతుర్తి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారమైందని ఎంపీటీసీ భోజరాజు తెలిపారు. ఆర్టీటీ సంస్థ ఆధ్వర్యంలో కొత్త బోరు తవ్వించడంతో అందులో సమృద్ధిగా నీరు లభ్యమైనట్లు తెలిపారు. గ్రామానికి కొత్త బోరు మంజూరు చేసి బోరు తవ్వించడంతో గ్రామ ప్రజలు ఆర్టీటీ ఆర్‌డీ క్రిష్ణవేణి, ఏటీఎల్ రామాంజనేయులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



చిగతుర్తిలో బోరు నుంచి పుష్కలంగా వస్తున్న నీరు

ఎమ్మార్ వ్యాక్సిన్లను సద్వినియోగం చేసుకోండి

అమరాపురం: పిల్లలు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌లను తప్పకుండా వేయించుకోవాలని డాక్టర్ నరేష్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గురుకుల బాలికల సంక్షేమ పాఠశాల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. ఎంఆర్ వ్యాక్సిన్ వేయిం చుకోవడం ద్వారా రక్తహీనత, మీజిల్స్, రుబెల్లా తదితర వ్యాధుల నుంచి రక్షించుకోవచ్చని తెలిపారు.

రొళ్ల: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి దివాకర్ తెలిపారు. గురువారం రత్నగిరి, కాకి గ్రామాలలో పిల్లలకు పంపిణీ చేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం పిల్లలకు వ్యాక్సిన్‌లను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఎంఆర్ వ్యాక్సిన్‌లు, పరిశుభ్రతపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



అమరాపురం, రొళ్లలో టీకాలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

క్రీడలతో మానసిక ఉల్లాసం

పావగడ : ఆటల పోటీలలో పాల్గొనడంతో దేహానికి ఎంతో మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని, గెలుపు ఓటములు ముఖ్యం కాదని హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మానం శశికిరణ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని జ్ఞానబోధిని పాఠశాలలో జరిగిన వాలీబాల్ టోర్నమెంటులో గెలుపొందిన జట్టుకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ట్రోఫి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తాలూకా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయిలో రాణించేందుకు ఇక్కడ జరుగుతున్న ఆటల పోటీలు చాలా ఉపకరిస్తాయని ఆయన తెలిపారు. వాలీబాల్ టోర్నమెంటులో పది జట్లు పాల్గొనగా గెలుపొందిన జట్లకు ట్రోఫీ, ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నడ రక్షణవేదిక అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి నాగేంద్రబాబు, సంతోష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా జ్యోతుల ఉత్సవం

మడకశిర రూరల్: మండలంలోని బుళ్లసముద్రం పంచాయతీ కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి విగ్రహప్రతిష్ఠాపన జరిగింది. కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామికి జ్యోతుల ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు గ్రామ సర్పంచు జయపాల్ ఆధ్వర్యంలో జరిగాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను సిద్ధంచేసుకుని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కుడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నర్సేగౌడు,మాజీ సర్పంచు సంజీవప్ప, భక్తులు పాల్గొన్నారు.

జ్యోతులతో ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న మహిళలు →



భూసమస్యలు పరిష్కరించడమే ధ్యేయం

పెనుకొండ రూరల్ : గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తహసీల్దార్ హసీనాసుల్తానా పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొండంపల్లిలో రైతు సేవలో గ్రామసభ నిర్వహించారు. అందులో భాగంగా భూమస్యలపై గ్రామసభ నిర్వహించి 1బీ, అడంగల్ తదితర వాటిపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ప్రభావతి, సీపీఎం శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు సన్మానం

పెనుకొండ : పట్టణంలోని మడకశిర రహదారి పక్కన ఏడిళ్ల కాలనీలో నివాసముంటున్న హజరత్ వారి కుటుంబ సభ్యులు గురువారం ఉదయం మక్కా యాత్రకు బయలుదేరారు. వారిని కాలనీకి చెందిన రామాంజినేయులు, కాలనీవాసులు వారికి పూలమాలలు వేసి యాత్ర దిగ్విజయంగా ముగించుకురావాలని ప్రార్థించారు.

సానిపల్లిలో పంట నమోదు

రొద్దం : సానిపల్లి గ్రామంలో వర్షాధార పంటల క్రాప్ బుకింగ్ నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నయాజ్ తెలిపారు. గ్రామంలో గురువారం 20 ఎకరాల్లో క్రాప్ బుకింగ్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం సర్వే నంబర్ 1 నుంచి 100వరకు క్రాప్ బుకింగ్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు ఆధార్, పట్టాదారు పాసుపుస్తకాలతో తమ పొలంలో హాజరు కావాలని కోరారు.

బెల్ట్ షాపు నిర్మూలనపై అవగాహన సభ

పెనుకొండ : ప్రభుత్వం బెల్ట్‌షాపులను నిషేధించడంతో వాటి నిర్మూలన కోసం ఎక్సైజ్‌శాఖ వారు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం పెనుకొండ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని రొద్దం, పెనుకొండ, సోమందేపల్లి, కొత్తచెరువులోని 22 గ్రామాల్లో సీఐ రేవతి, ఎస్ఐ శ్రీధర్, జబీవుల్లా తదితరులు పాల్గొని బెల్ట్‌షాపులు నిర్వహించరాదని ఎవరైనా నిర్వహిస్తే తమకు తెలియజేయాలని బెల్ట్‌షాపు నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రజలతో ప్రమాణం చేయించారు.

ఎస్‌బీఐ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

గోరంట్ల రూరల్ : వర్షాభావంతో విలవిలలాడుతున్న రైతుల పట్ల గోరంట్ల స్టేట్ బ్యాంక్ సిబ్బంది అనుసరిస్తున్న విధానంపై పలువురు రైతులు గురువారం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత యేడాది వేరుశనగ పంట నష్టపోవడంతో 2,961 మంది రైతులకు రూ.6కోట్లు క్రాప్ ఇన్సురెన్స్ గోరంట్ల స్టేట్ బ్యాంక్ వచ్చింది. బీమా మొత్తాన్ని పంట రుణానికి జమచేసుకోవడంతోపాటు అడక్కుండానే సంతకాలు సేకరించి ఎస్‌బీఐ లైఫ్ ఇన్సురెన్స్ ప్రీమియం పేరుతో మొత్తాన్ని జమచేసుకుంటున్నట్లు రైతులు ఆరోపించారు. బూచేపల్లి రంగయ్య అనే రైతుకు రూ.60వేల బీమా రాగా అందులో ఎస్‌బీఐ లైఫ్ పేరుతో రూ.4100పట్టుకున్నారు. అలాగే కరావులపల్లికి చెందిన ప్రతాప్‌కు రూ.2600 జమ చేసుకున్నారు. బీమా మొత్తం కష్టాల్లో ఉన్న రైతులకు చెల్లించకుండా లైఫ్ ఇన్సురెన్స్ ప్రీమియం పట్టుకోవడంతో బ్యాంక్ అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రైతులు గోవిందరెడ్డి, వెంకటరామిరెడ్డి, అరుణ్, ప్రకాశ్‌రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మీనారాయణ, పెద్ద రంగారెడ్డి, తదితరులు బ్యాంక్ అధికారులతో తీవ్ర వాగ్వాదం చేశారు. అనంతరం మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బీమా మొత్తాన్ని రైతుల ఎస్‌బీ ఖాతాల్లో జమచేస్తామని తెలుపడంతో వారు శాంతించారు.

పెనుకొండ చెరువుకు జలకళ



పెనుకొండ : రెండు రోజులుగా పెనుకొండ, సోమందేపల్లి ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో పెనుకొండ బోగసముద్రం చెరువుకు కాలువల ద్వారా నీరు చేరి జలకళ సంతరించుకుంది. నాలుగేళ్లుగా వర్షాభావం కారణంగా ఎండిపోయిన బోగసముద్రం చెరువును స్థానిక బోగసముద్రం జలవనసంరక్షణ ఆధ్వర్యంలో భారీగా పూడికతీత పనులు చేపట్టడంతోపాటు మరమ్మతు పనులు చేపట్టారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కట్టకాలువల ద్వారా నీరు చేరుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేపట్టండి

పెనుకొండ : పట్టణంలోని దర్గా సర్కిల్‌లో జాతీయ రహదారికి చెందిన కల్వర్టు పూడికతో నిండి డ్రైనేజీ నీళ్లు రోడ్డుపైకి వస్తూ దుర్గంధం వెదజల్లుతోందని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని గ్రామ పంచాయతీవారు ఆర్‌అండ్‌బీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై సర్పంచ్ అశ్వర్థనారాయణ, కార్యదర్శి అశ్వర్థప్ప మాట్లాడుతూ... రహదారికి చెందిన కల్వర్టు ద్వారా పట్టణంలోని డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్నాయన్నారు. కొద్దిరోజులుగా కల్వర్టు పైపులు పూడికతో నిండిపోయి ఉండటంవల్ల మురుగునీరు రోడ్డుపైకి వస్తోందన్నారు. పంచాయతీవారు పూడికతీత పనులు చేపట్టినప్పటికీ అది పూర్తిగా సాధ్యం కావడం లేదన్నారు. రహదారిని పగలకొట్టి కల్వర్టు మరమ్మతు పనులు చేస్తేనే కాలువ నీరు ప్రవహించడానికి వీలు అవుతుందని అన్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ అధికారులను సంప్రదించగా ఆ శాఖ డీఈ వేణుగోపాల్, జేఈ నాగరాజుతో కలిసి కల్వర్టును పరిశీలించారు. ఆయన వెంట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కుమారస్వామి, దేశం నాయకులు శశిభూషణ్, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



కల్వర్టును పరిశీలిస్తున్న ఆర్‌అండ్‌బీ అధికారులు

కాలుష్య నివారణపై వ్యాసరచన పోటీలు

పెనుకొండ : స్థానిక షిర్డీసాయి గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు వినాయక చవితి కాలుష్య నివారణ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గురువారం ఆశ్రమ ఆవరణంలో ట్రస్ట్ చైర్‌పర్సన్ శిల్పాకాళేశ్వర్ 8 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహించారు. వినాయక పండగ సందర్భంగా ఉపయోగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ) విగ్రహాల వల్ల జరిగే అనర్థాలు, మట్టి వినాయకుల వల్ల జరిగే లాభాల గురించి విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వర్షాభావం కారణంగా చెరువులు, కుంటలు, పూర్తిగా ఎండిపోయాయన్నారు. ఉన్న కొద్దిపాటి నీళ్లలో పీఓపీతో చేసిన విగ్రహాలను వేయడంవల్ల నీరు కలుషితమై అనేక రోగాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డా.నీలిమా రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు చిట్టిబాబు, హరి, బాబు, వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

రొద్దం : మండలంలోని కంబాలపల్లి గ్రామంలో పావగడ జపానందస్వామిజీ నిర్వహించే శారద కంటి ఆసుపత్రిలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీదానిపల్లి, శ్యాపురం, కంబాలపల్లి గ్రామానికి చెందిన కంటిచూపు కోల్పోయిన 29 మందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వారికి ప్రత్యేక వాహనంలో పావగడకు తరలించారు. ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించి కంటి అద్దాలు అవసరమున్నవారికి మందులు అందజేసి అదే వాహనంలో గ్రామాల్లో వదలనున్నట్లు టెక్నీషియన్ మల్లికార్జున తెలిపారు. ఇందులో కంబాలపల్లి సర్పంచ్ పెద్దప్పయ్యను సైతం శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

పెనుకొండ రూరల్: పరమేశ్వరపురం గ్రామానికి చెందిన లక్షయ్య (55) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... లక్షయ్య గత కొన్నేళ్ళుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతని భార్య లక్ష్మ మ్మ మూడు నెలల క్రితం చనిపోయింది. అప్పటి నుంచి అతని ఆరోగ్యం మరింత క్షీణించి వైద్యానికి కూడా డబ్బులు లే క మనస్తాపంతో ఇంట్లో ఇనుప దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతనికి సంతానం లేదు. తన భా ర్య చెల్లెలు కూతురైన అశ్వనిని పెంచి పోషించుకుంటున్నా డు. స్థానికుల సమాచారంతో ఎస్ఐ జనార్ధన్ సంఘట నా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

రొద్దం : తురకలాపట్నం ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన పది మంది ఉపాధ్యాయులకు పాఠశాలలో గురువారం ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులందరికీ పూలమాలలువేసి సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి హెచ్‌ఎం జ్యోతిలత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు పోతులయ్య, ఆంజనేయులు, గోపాలక్రిష్ణ, సుమలత, జహీరుద్దీన్, జైనుల్లా, గంగాభావానీ, అఫ్రీన్, నళినాక్షి, ముబీన్‌తాజ్‌లు ప్రస్తుతం విధులు నిర్వహించే రమణానాయక్, శ్రీనివాస్, శ్రీదేవి, తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన తపాలా సమ్మె



సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు

పెనుకొండ : సమస్యలు పరిష్కరించాలంటూ గ్రా మీణ తపాలా ఉద్యో గుల దేశవ్యాప్త సమ్మె రెండో రోజైన గురువారం కొనసాగింది. స్థానిక త పాలా కార్యాలయం వద్ద నాయకులు శ్యామ్ ప్రసాద్, జయశ్రీ, వెంక టేశ్, నూర్‌బాషా ఆధ్వ ర్యంలో పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి మండ లాలకు చెందిన గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మె చేపట్టారు. కమ లేష్ చంద్ర కమిటీ సిఫార్సు వెంటనే అమలు చేయాలని 8గంటలు ప ని కల్పించాలని ఏఓఎస్‌లను రెగ్యులరైజ్డ్ చేయాలని డిమాండ్ చేశారు.

తీవ్ర జ్వరంతో కూలీ మృతి

కుటుంబానికి చంద్రన్న బీమా అందజేత

సోమందేపల్లి : మండలంలోని రంగేపల్లికి చెందిన శ్రీనివాసులు (47)అనే కూలీ తీవ్ర జ్వరంతో గురువారం మృతిచెందాడు. గత కొంతకాలంగా జ్వరం వస్తుండటంతో అతని కుటుంబ సభ్యులు బెంగళూరు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందడంతో మృదేహాన్ని స్వగ్రా మానికి తరలించారు. డెంగ్యూ లక్షణాలతో మృతిచెందినట్లు స్థానికులు పేర్కొంటు న్నారు. చంద్రన్న బీమా కింద మృతుని కుటుంబానికి తక్షణ సాయంగా రూ.5వేలు అతని భార్య అరుణకు జెడ్పీటీసీ వెంకట రాముడు, మండల సమైఖ్య అధ్యక్షులు అనసూయమ్మలు అందించారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సీహెచ్ఓ వన్నప్ప మాట్లాడుతూ శ్రీనివాసులు డెంగ్యూ లక్షణాలతో మృతిచెందలేదని మెదడుకు సంబంధించిన వ్యాధితో మృతిచెందినట్లు అక్కడి వైద్యులు మరణ ధృవీకరణ పత్రాన్ని అందించారని తెలిపారు.

కొనసాగిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె

పుట్టపర్తి : దీర్ఘకాలికంగా విధులు నిర్వర్తించిన పోస్టల్ ఉద్యోగులకు రిటైర్మెంట్ తరువాత పింఛన్ సౌకర్యం కల్పించాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు డిమాండ్ చేశారు. రెండవరోజు గురువారం ర్యాలీ నిర్వహించి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...7వ వేతన సిఫార్సును అమలు చేయాలని, పింఛన్ ఇవ్వాలని, డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంనాయక్, అల్లాబకాష్, ప్రకాశ్, మునాఫ్, నాగరాజురావు, చెన్నకేశవులు, కృష్ణానాయక్, భారతి, వసంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు సత్యసాయి జాతీయ వైద్య సమ్మేళనం

పుట్టపర్తి : శ్రీసత్యసాయి సేవాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ప్రశాంతి నిలయంలో జాతీయ వైద్యసమ్మేళనం నిర్వహిస్తున్నట్టు సేవాసంస్థల జాతీయ అధ్యక్షుడు నిమీష్‌పాండే ఓ ప్రకటనలో తెలిపారు. రెండురోజుల పాటు సత్యసాయి మహాసమాధి సన్నిధిలో సాయికుల్వంత్‌లో వైద్య సదస్సు జరుగుతుందని, సదస్సుకు కర్ణాటక ఆరోగ్యశాఖ మంత్రి రమేశ్‌కుమార్, హైదరాబాద్ కేర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ సోమరాజు, వివిధ ప్రాంతాలకు చెందిన 1500 మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది హాజరవుతారన్నారు. 20వ తేదీన ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసులు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు.

అర్హులందరికీ మరుగుదొడ్లు

కొత్తచెరువు : అర్హులందరూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు మంజూరు చేస్తున్నట్టు పెనుకొండ ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ సత్యశ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని కే.నాగిరెడ్డిపల్లిలో సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అర్హులు ఎంత మంది ఉన్నా, అందరికీ మంజూరు చేయడంతో పాటు బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీనివాసులు, ఎంపీడీవో రఘునాథగుప్తా, సర్పంచ్ కృష్ణవేణి, కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనాసామర్థ్యం పెరగాలి

బుక్కపట్నం : విద్యార్థులలో పఠనాసామర్థ్యం పెరిగినప్పుడే జ్ఞానవంతులు అవుతారని బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ తెలిపారు. గురువారం బాలికల ఉన్నతపాఠశాలలో లైబ్రేరియన్ లలిత ఏర్పాటు చేసిన చదువు-ఎదుగు కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు లైబ్రేరిలో ఉన్న పుస్తకాలను చదవి జ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పుస్తకాలను చదివితే జ్ఞానం పెంపొందుతుందన్నారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి పఠనాసామర్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొంది.

మూడు రోజుల్లో ఇన్‌పుట్ సబ్సిడీ

ఓబుళదేవరచెరువు : మండల వ్యాప్తంగా మిస్‌మ్యాచ్, ఖాతాలు మార్పులతో పడని ఇన్‌పుట్ సబ్సిడీని మూడు రోజుల్లో ఆయా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని వ్యవసాయ శాఖ ఏడీ రామసురేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రధానంగా ఇనగలూరు పంచాయతీలో డమ్మీ ఖాతాల్లో పడిన మొత్తాన్ని రైతుల పేరిట వారి వారి ఖాతాల్లోకి ఇన్‌పుట్ సబ్సిడీని బదిలీ చేశామన్నారు. పంచాయతీలో 178 మంది రైతులకు 24 రోజుల్లో పరిహారం మొత్తం జమ అవుతుందన్నారు. అయితే కేవలం 25 మంది రైతులకు మాత్రం కొద్దిగా ఆలస్యం అవుతుందని వాటిని కూడా నాలుగు, ఐదు రోజుల్లో వారి ఖాతాల్లోకి పరిహారం పడే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కొండకమర్లలో చాలా మందికి ఖాతాల్లో పరిహారం పడలేదని విలేకరులు చెప్పగా.. ఆ రైతులకు సోమవారం వ్యవసాయ కార్యాలయంలో 1బీ, ఆధార్, బ్యాంక్ ఖాతా నెంబర్లు సమర్పిస్తే సాధ్యమైనంత త్వరలో వారికి కూడా పరిహారం పడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇనగలూరు పంచాయతీలో చాలా మందికి పరిహారం ఉన్న భూమి కంటే ఎక్కువ శాతం పడిందని వాటిని రికవరీ చేస్తామని, అవసరమైతే వాతావరణ బీమా మొత్తంలో ఎక్కువ వచ్చిన రైతుల నుంచి పరిహారం జమచేసుకుంటామని అన్నారు. మండల వ్యాప్తంగా 90 శాతం పరిహారం రైతుల ఖాతాల్లోకి మూడు , నాలుగు రోజుల్లో పడుతుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే తనకు గాని, స్థానిక వ్యవసాయ కార్యాలయంలో కాని సంప్రదించాలని ఆయన కోరారు.

అర్హులందరికీ స్థలాలు కేటాయించాలి

బుక్కపట్నం : మండలంలోని ఇళ్లులేని నిరుపేదలందరికీ ఇంటిస్థలం కేటాయించడంతో పాటు గృహనిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు తెలిపారు. గురువారం బుక్కపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 2012లో అప్పటి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి బుక్కపట్నంలోని 120 మంది నిరుపేదలకు ఇంటిస్థలాలను మంజూరు చేశారని, అయితే ఇప్పటికీ ఇంటి స్థలాలను చూపలేదని అన్నారు. స్థలాల కోసం రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం శూన్యమన్నారు. ప్రస్తుతం మండలానికి 1227 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, ఇప్పటికైనా నిరుపేదలందరికీ ఇంటిస్థలాలు వెంటనే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నాగభూషణ, షెక్షావలి, కిష్ట, చాంద్‌బాషా, నబీరసూల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

బుక్కపట్నం : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ గోపాల్‌నాయక్ సూచించారు. గురువారం ఎమ్మార్సీలో ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని ఎంఈఓ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులకు విద్యార్థుల యూనిఫాంలను పాఠశాలలవారీగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి

మాజీ మంత్రి పల్లె

కొత్తచెరువు : తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. టీడీపీ కార్యాలయాన్ని కొత్తచెరువులో గురువారం ఆయన ప్రారంభించారు. తొలుత నాలుగురోడ్ల కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకటో తేదీ నుంచి చేపట్టే ఇంటింటా టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దామోదర్, ఎంపీపీ వాణిశ్రీనివాస్, ఆస్పత్రి కమిటీ చైర్మన్ వేణు, నాయకులు సాలక్కగారి శ్రీనివాసులు, దాల్‌మి ల్ సూరి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీనారాయణ, మాజీ కన్వీనర్ రమేశ్‌నాయుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు శంకరనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కొత్తచెరువు, ఓడీసీ సభల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె

ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టిన కృష్ణాష్టమి వేడుకల్లో మాజీమంత్రి, ఎమ్మెల్యే పల్లె పాల్గొని పూజలు చేశారు. ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో వారం పాటు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కొత్తచెరువమ్మ ఆలయం వద్ద కృష్ణుడి ప్రతిమను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈనెల 20న గ్రామోత్సవం, అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

నల్లమాడ : మండలంలోని దొన్నికోటలో సత్యసాయి సుద్దజల ప్లాంట్‌ను శాసన సభ్యులు పల్లె రఘునాథరెడ్డి, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్‌రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొన్ని లక్షల మందికి సత్యసాయి తాగునీటి ట్రస్ట్ దాహార్తి తీర్చుతోందన్నారు. విద్య, వైద్య సేవలతో అనేక కుటుంబాలలో వెలుగులు నింపుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 సుద్ద నీటి ప్లాంట్‌లను ఏర్పాటు చేశామని, మరిన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయడానికి ట్రస్ట్ చొరవ తీసుకోవాలని రత్నాకర్‌రాజును కోరారు. రత్నాకర్ రాజు మాట్లాడుతూ.. పేదలకు సేవ చేయాలన్నదే భగవాన్ సత్యసాయిబాబా సంకల్పమని, ఆయన చేపట్టిన సేవలను ప్రస్తుతం ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ రాజు, సత్యసాయి సెంట్రల్ సభ్యులు ప్రసాద్, శ్రీనివాసులు, రామాంజినప్ప, దొన్నికోట నాయకులు మహేంద్రరెడ్డి, కేశవరెడ్డి, వెంకటరమణ, సర్పంచు మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : మండలంలోని కొక్కంటివారిపల్లి, మామిళ్ళకుంట్లపల్లి గ్రామాల్లో సత్యసాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత యేడు రూ. 80 కోట్లతో 129 గ్రామాలకు తాగునీరు ట్రస్ట్ అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ప్రసాద్‌రావు, శ్రీనివాసులు మాట్లాడుతూ.. మంచినీటి మందిరాలను గ్రామస్థులు కమిటీలు వేసుకుని సక్రమంగా నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్యసాయి జిల్లా సేవా అధ్యక్షులు రామాంజప్ప, ఎంపీడీఓ నాగరాజు, ఎంపీపీ ఇస్మాయిల్, జడ్పీటీసీ ఓబుళరెడ్డి, సర్పంచు భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఇందిరమ్మ, టీడీపీ కన్వీనర్ శంకర్‌నాయుడు, కార్యదర్శి జయచంద్ర, నాయకులు నిజాం, రాజారెడ్డి, నరసింహారెడ్డి, గంటా శ్రీనివాసులు, నరసింహబాబు, రవీంద్రారెడ్డి, రాజగోపాల్, సుధాకర్‌రెడ్డి, కంచి సురేష్, ఇర్షాద్ జయచంద్ర పాల్గొన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి'

పుట్టపర్తి : ఎస్సీ, ఎస్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని లంబాడిహ క్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్ డిమాండ్ చేశారు. గురువారంసాయి ఆరామంలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ... అగ్రవర్ణానికి చెందిన ఆదినారాయణరెడ్డి మంత్రి పదవిలో ఉంటూ ఎస్సీ, ఎస్టీలను కించ పరిచేలా వ్యాఖ్యానించడం సిగ్గుచేట న్నారు. దీనిపై ఈనెల 19న అమరావతిలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయ్‌కుమార్, గణేనాయక్, లక్ష్మేనాయక్, రవీంద్ర పాల్గొన్నారు.

నల్లమాడ : ఎస్సీ , ఎస్టీ కులాలను మంత్రి ఆదినారాయణరెడ్డి జమ్మలమడుగు ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమం లో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వెంట నే క్షమాపణ చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు. గురువా రం నల్లమాడ బస్టాండ్ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్షమాపణ చెప్పక పోతే తమ కులాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రమణానాయక్, చిన్నాగ ప్ప, సురేష్, తిప్పన్న, గంగాధర్, బాలాజీనాయక్, రామ్‌జీనాయక్, దేవలానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అధికారిక లాంఛనాలతో భాస్కర్ అంత్యక్రియలు

పుట్టపర్తి : విధి నిర్వహణలో ఉంటూ మిస్‌ఫైరింగ్‌లో మృతి చెందిన సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్ లెక్కల భాస్కర్ అంత్యక్రి యలను అధికార లాంచనాలతో నిర్వహించారు. గురువారం నగర పంచాయతీ పరిధిలోని స్వగ్రామం పెద్దకమ్మవారిపల్లిలో భాస్కర్ మృతదేహాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు అధికారిక లాంఛనాలతో మృతదేహాన్ని ఊరేగించి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ కడియాల రాము, డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి, సీఐ బాలసుబ్ర హ్మణ్యంరెడ్డి, ఎస్ఐ వెంకటేశునాయక్, టీడీపీ నాయకులు చెన్నకేశవులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

నల్లమాడ : నల్లమాడ తహసీల్దార్ అబ్దుల్‌హమీద్ ఉత్తమ ఉద్యోగిగా అవార్డు పొందిన సందర్భంగా గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యాలయంలో నిర్వహించి న ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు మురళీమోహన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు చేసిన సేవలను గుర్తింపునకు గాను ప్రభుత్వం ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపిక చే సి అవార్డు ఇవ్వడం సంతోషమన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరసింహులు, హనుమంత్‌రెడ్డి, గోపాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన టైపిస్టు నూర్జహాన్, ఏపీఓ మంజులను గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఘ నంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఇస్మాయిల్ మాట్లాడుతూ... ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తూ విశేష సేవలు అందించిన వీరికి అవార్డు రావడం హర్షనీ యమన్నారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు ఈసీ సుబ్బారెడ్డి, సాంకేతిక సహా యకులు లక్ష్మీకర్‌రెడ్డి, మోహన్ బాబు, శివప్రతాప్‌రెడ్డి, రామలింగారెడ్డి, జ హీర్, మేట్‌ల సంఘం అధ్యక్షులు మహేష్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శంకర్‌నాయుడు, నాయకులు జయచంద్రారెడ్డి, రాజప్ప, అయ్యప్ప, ఇర్షాద్, అంజనేయులు, పీఓలు ఫిరోజ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

తలమర్లలో రెవెన్యూ గ్రామసభ

కొత్తచెరువు : రైతుల సమస్యలు పరిష్కరించడానికి గ్రామసభలను వేదిక గా చేసుకోవాలని తహసీల్దార్ వసంతకుమార్ తెలిపారు. మండలంలోని కే.తలమర్లలో రైతుసేవలో రెవెన్యూశాఖ ద్వారా గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకాల కోసం 8 మంది రైతులు అర్జీలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి రామయ్య తాత విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

చెన్నేకొత్తపల్లి: మండలంలోని బసంపల్లి క్రైవారం అమర నారాయణ స్వామి తాత ఆశ్రమంలో శుక్రవారం నుంచి రెండురోజుల పాటు రామయ్య తాత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. క్షేత్ర ధర్మాధికారి జయరాం, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఉత్సవాలు కొనసాగుతాయన్నారు. మొదటిరోజు గంగపూజ, గోపూజ, నవగ్రహ ఆరాధన, విగ్రహశుద్ధి, అభిషేకం, బుర్రకథ, భజనలు ఉంటాయన్నారు. శనివారం తెల్లవారుజామున రామయ్యతాత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం జరుగుతుందని, అందరూ తరలిరావాలన్నారు.

విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీపీ




రాప్తాడులో కూరగాయలు పరిశీలిస్తున్న ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్, రామగిరిలో హాజరైన విద్యార్థినులు

రాప్తాడు: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం పౌష్టికాహారంతో పాటు కోడిగుడ్డు తప్పనిసరిగా అందించాలన్నారు. తాజా కూరగాయలు వాడాలన్నారు. కుళ్లిన కూరగాయలతో భోజనాన్ని తయారుచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. బాలికలకు శుద్ధమైన తాగునీరు అందించాలన్నారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచి కస్తూర్బా పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు ముత్యాలమ్మ, మాజీ మండల కన్వీనర్ నారాయణస్వామి, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చదువు-ఎదుగుపై అవగాహన

రామగిరి: మండలంలోని కేజీబీవీ పాఠశాలలో గ్రంథాలయాధికారి శీనానాయక్ ఆధ్వర్యంలో గురువారం చదువు-ఎదుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వల్ల విజ్ఞానం కలిగి సమాజాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కనగానపల్లి: విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు ఏకాగ్రతను అలవరచుకుంటే సత్ఫలితాలు సాధించవచ్చని ప్రధానోపాధ్యాయురాలు అనితాకుమారి పేర్కొన్నారు. స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో గురువారం చదువు-ఎదుగు కార్యక్రమం నిర్వహించారు. పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలని, ప్రతిరోజూ పుస్తకపఠనంతో జ్ఞానం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కిష్టప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభం

కనగానపల్లి: స్థానికంగా తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. శ్రీశక్తి భవనం పక్కనే స్థలాన్ని ఎంపిక చేశారు. పంచాయతీరాజ్ జేఈ మాధవకృష్ణ గురువారం పనులు ప్రారంభించారు. సర్పంచ్ బాలయ్య, టీడీపీ నాయకులు చల్లా సోము, బాబు, నాగభూషణ పాల్గొన్నారు.

నేడు దంత వైద్య శిబిరం

చెన్నేకొత్తపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సీఓ మంజునాథ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందన్నారు. దంత సమస్యలు ఉన్న వారు రూ.10 ప్రవేశ రుసుం చెల్లించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెవెన్యూ గ్రామసభలతో భూ సమస్యల పరిష్కారం

రాప్తాడు: గ్రామాల్లో రైతుల భూ సమస్యలు పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరమ్మ తెలిపారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం గ్రామాల్లోనే గ్రామ సభలు నిర్వహిస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీఆర్ఓ సుధాకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మదిగుబ్బలో విద్యార్థులకు వ్యాక్సిన్

ఆత్మకూరు: మండలంలోని ముదిగుబ్బ పాఠశాలలో గురువారం విద్యార్థులకు వైద్య సిబ్బంది మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయసున్న విద్యార్థులందరికి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో 50 శాతం వేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కలుపు మొక్కల నివారణతోనే అధిక దిగుబడులు

ఆత్మకూరు: మండలంలో ముందస్తుగా సాగుచేసిన వేరుశనగ, అంతర పంటల్లో కలుపు మొక్కలు నివారించుకుంటే అధిక దిగుబడులు వస్తాయని గురువారం వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పంటలు పచ్చగా ఉన్నాయన్నారు. పంటల్లో సస్యరక్షణ పద్ధతులు చేపట్టి దిగుబడులు పెంచుకోవాలన్నారు.

గాలి మిషన్ పేలి ఒకరికి గాయాలు



పేలుడుకు ధ్వంసమైన సైకిల్‌షాపు

అనంతపురం సప్తగిరి సర్కిల్: అనంతపురం రూరల్ మండలం పాపంపేట సమీపంలో గురువారం తెల్లవారుజామున గాలిమిషన్ పేలింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు గాయపడ్డాడు. వికలాంగుడు మల్లికార్జున గత కొన్నేళ్లుగా సైకిల్ షాపు నిర్వహిస్తున్నాడు. తండ్రి శ్రీనివాసులు షాపును తీసి గాలిమిషన్ ఆన్ చేశాడు. కొద్దిసేపటికి దాన్ని ఆఫ్ చేయడానికి వెళ్లగా ఉన్న ఫళంగా మిషన్ పేలిపోయింది. ప్రమాదంలో షాపు ధ్వంసం కాగా శ్రీనివాసులుకు కాలువిరిగింది. దాదాపు రూ.లక్ష వరకూ ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

వైద్య విద్యార్థి మృతికి టీడీపీ నాయకుల సంతాపం

ఆత్మకూరు: మండల కేంద్రానికి చెందిన వైద్య విద్యార్థి యశ్వంత్ మహేంద్రకుమార్ మృతికి మండల టీడీపీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురువారం మండల టీడీపీ ఇన్‌చార్జి బాలాజీ, నాయకులు అనిల్ చౌదరి, మనోరంజన్ వైద్య విద్యార్థి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తండ్రి చంద్రశేఖర్‌తో కుమారుడి మృతికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య వృత్తి చేయాల్సిన యువకుడు ఉన్నఫళంగా మృతి చెందడం బాధాకరమన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబీకులను పరామర్శించి పరిస్థితిపై నాయకులు విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ సూరి, సుధాకర్, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ బలోపేతానికి కృషి : ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాశ్‌రెడ్డి

రాప్తాడు: నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానికంగా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిగా విస్మరించారన్నారు. రైతులు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డ్వాక్రా మహిళలకు రూ. 10 వేలు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ కేవలం రూ.6 వేలు మాత్రమే అందించారన్నారు. నిరుద్యోగుల ఉద్యోగభృతి అటకెక్కిందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, వాతావరణ బీమా సకాలంలో అందడం లేదన్నారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి, కన్వీనర్ బోయ రామాంజినేయులు, మహానందరెడ్డి, పార్వతమ్మ, మోహన్‌రెడ్డి, ఎర్రిస్వామి, చెర్లోపల్లి నరసింహ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఆత్మకూరు: వైసీపీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు నియోజకవర్గ వైసీపీ సమన్వయ కర్త ప్రకాశ్‌రెడ్డి సూచించారు. గురువారం స్థానికంగా ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందన్నారు. జగన్‌ను సీఎంను చేసేందుకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మల్లన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- అధికారులు, సిబ్బందికి డీఈ ఆదేశం
- పైప్‌లైన్ మార్పు పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని వాటర్ సప్లై డీఈ కిష్టప్ప అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రాంనగర్ ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం నేపథ్యంలో జడ్జి బంగ్లా సమీపంలో వంతెన కింది భాగంలో వచ్చే తాగునీటి పైప్‌లైన్ల మార్పు పనులను గురువారం అధికారులు చేపట్టారు. డీఈ కిష్టప్ప, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ ఖాదర్ బాషా పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం నేపథ్యంలో వంతెన పరిధిలో దాని కింద సుమారు ఐదు పైప్‌లైన్లు వస్తాయన్నారు. పీఏబీఆర్ పంపింగ్ లైన్, సత్యసాయి పంపింగ్ లైన్, అరవింద్ నగర్, ఆర్అండ్‌బీ, హాస్పిటల్ పైప్‌లైన్ వస్తాయన్నారు. ఫ్లై ఓవర్ వంతెన పనుల క్రమంలో వీటిని మారుస్తున్నామన్నారు. సుమారు 8 అడుగుల లోతులో పైపులు ఉన్నాయని చెప్పారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.

ఓసీలకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

అనంతపురం ప్రెస్‌క్లబ్: ఇటీవల పుట్టపర్తి ఎయిర్‌పోర్టులో ఓసీ జాతికి అవమానం జరిగినప్పుడు ఏ రాజకీయ పార్టీ స్పందించలేదని, మంత్రి ఆదినారాయణరెడ్డి విషయంలో ప్రతి ఒక్కరూ తప్పుపట్టడం బాధాకరమని ఓసీ సంక్షేమ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి బుర్రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు.అగ్రవర్ణాలకూ ఆత్మగౌరవం ఉంటుందని, ఓసీలకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చేలా నాయకులు కృషి చేయాలన్నారు. రిజర్వేషన్ల వల్ల 62 సంవత్సరాలుగా ఓసీలు నష్టపోతూనే ఉన్నారన్నారు. ఓసీలకు అవమానం జరిగినప్పుడు ఓసీ నేతలు నోరుమెదపడం లేదన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉద్యోగాలు

హంపాపురం(రాప్తాడు): ఉద్యోగమేళాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్లేస్‌మెంట్ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం హంపాపురం సమీపాన ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో బైనరీ టైటాన్స్ మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్రతినిధులు బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ అధికారి మాట్లాడుతూ మొదటి రోజు 180 మంది విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించామన్నారు. ఎంపికైన విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సూర్యశేఖర్‌రెడ్డి, హెచ్ఆర్‌లు అరుణ్, నరహరి, అనిత, సీఈఓ అశ్విని, వేణుగోపాల్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సన్మాన గ్రహీతలతో ఉపాధ్యాయులు

రామగిరి: మండలంలోని కుంటిమద్ది ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, శివమ్మ, సదాశివయ్య, రామ్మోహన్, జానకి, పీఈటీలు గోవిందు, గోపీనాథ్, రికార్డ్ అసిస్టెంట్ నారాయణస్వామిలను పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సన్మాన కార్యక్రమం చేపట్టారు. విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులను వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అనంతపురం సప్తగిరిసర్కిల్: సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి, ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ పేర్కొన్నారు. గురువారం అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డిలో మండల అధికారులు, వైద్యాధికారులు పర్యటించారు. వ్యాధులపై గ్రామంలోని ప్రజలకు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు పడిన నేపథ్యంలో దోమలువృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, మెదడు వ్యాపు, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయన్నారు. వ్యాధులు ప్రబలకుండా, దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉపాధి పనులు నాణ్యతగా చేయించండి : ఎంపీడీఓ

శింగనమల: ఉపాధి పనులు నాణ్యతగా చేయాలని ఏపీడీఓ శైలజ కుమారి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం ఏర్పాటుచేశారు. ఆమె మాట్లాడుతూ మండలంలో ఉపాధిహామీ పనులు రెండో స్థానంలో ఉన్నామని అన్నారు. కూలీలకు అడిగిన చోట పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పనులు నాణ్యతగా లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఓ ఓబన్న, రఘునాథ్ రెడ్డి, ఈసీ నరసింహులు, టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయండి

గార్లదిన్నె: మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలని లబ్ధిదారులకు ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని కోటంక గ్రామంలో ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డిని నిర్మించాలని ప్రభుత్వం స్వచ్ఛభారత్ కింద 2400 మరుగుదొడ్లు మంజూరయ్యాయన్నారు. మండలంలోని కనుంపల్లి, ముంటిమడుగు, కోటంక, తిమ్మంపేట, బూదేడు, ఒక్కో మరుగుదొడ్డికి రూ. 15వేలు చెల్లిస్తోందన్నారు.

పెరవలి (శింగనమల)లో : మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసిన వెంటనే బిల్లులు లబ్ధిదారుల ఖాతాల్లో జమవుతాయని ఎంపీడీఓ ఆర్ జయరాములు తెలిపారు. గురువారం మండలంలోని పెరవలి, సీ బండమీదపల్లి గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఓ ఓబన్న, ఆర్‌డబ్ల్యూఎస్ జెఈ శ్రీలత, ఏపీఎం నీలామణి పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్ సక్రమంగా చేయండి : మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో ఈ-క్రాప్‌బుకింగ్ సక్రమంగా చేయాలని తహసీల్దార్ నాగేంద్ర తెలిపారు. గురువారం నుంచి గ్రామరెవెన్యూ అధికారులు, ఐకేపీ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటల్లో ఈ-క్రాప్ బుకింగ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీడీఎస్‌ల సమ్మె

యల్లనూరు : తపాలా ఉద్యోగుల సమ్మె రెండోరోజుకు చేరింది. తమ డిమాండ్ల సాధన కోసం గురువారం పోస్టాఫీసు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించేవరకు సమ్మెను కొనసాగిస్తామని ఉద్యోగులు శంకర్, కేశవులు తెలిపారు.

మట్కా బీటరు అరెస్టు

యల్లనూరు : మండలంలోని చింతకాయమంద గ్రామానికి చెందిన నాగసుబ్బన్న అనే మట్కాబీటరును అరెస్టుచేసి రూ.66,140 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఇతన్ని కోర్టుకు హాజరుపరిచామని ఎస్ఐ తెలిపారు.

కొండాపురం వద్ద వాష్ అండ్ గో

పుట్లూరు : మండలంలోని ఏ కొండాపురం వద్ద గురువారం ఎస్ఐ సురేష్‌బాబు సిబ్బందితో కలిసి వాష్ అండ్ గో కార్యక్రమం చేపట్టారు. లారీడ్రైవర్లకు నిద్రమత్తు వదిలించేందుకు వారికి నీళ్లతో ముఖాలు కడిగించారు. నిద్రమత్తులో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాయని, జాగ్రత్తగా ఉండాలని లారీడ్రైవర్లకు సూచించారు.

రేపు దుర్గాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

శింగనమల: నాలుగో శ్రావణ శనివారం సందర్భంగా శింగనమల చెరువుకట్టమీద వెలసిన దుర్గాంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం స్వామివారికి అభిషేకం, ఆకుపూజలతోపాటూ అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకోవాలని కోరారు.

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

నార్పల: ఎస్సీ, ఎస్టీ వర్గాలను అవమానించేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి బర్తరఫ్ చేయాలని వైసీపీ నాయకుడు మిద్దె కుళ్లాయప్ప డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ దళితులంటే చులకనగా చూస్తూ ఎస్సీల ఆత్మగౌరవాన్ని కాలరాస్తూ మంత్రి మాట్లాడటం భాదాకరమన్నారు. వెంటనే ఆయనను బర్తరఫ్ చేయకపోతే దళితులంతా ఏకమై ఉద్యమాలు చేస్తామన్నారు.

నేడు టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం

నార్పల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయచంద్రారెడ్డి తెలిపారు. సమావేశంలో ఉపాధి హామీ పనులు, బిల్లులు, ఫారంపాండ్ల నిర్మాణాలు తదితర వాటిపై చర్చిస్తామన్నారు.

నేడు దంత వైద్య శిబిరం

చెన్నేకొత్తపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్డీ టీ ఆధ్వర్యంలో శుక్రవారం దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సీ ఓ మంజునాథ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు శిబిరం ప్రారం భమవుతుందన్నారు. దంత సమస్యలు ఉన్న వారు రూ.10 ప్రవేశ రుసుం చెల్లించి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కరువు రైతుకు ఊరట!

- అనప సాగుతో లాభాలు
- 150 ఎకరాల్లో వేసిన పంట
- క్వింటా రూ.23 వేలు

నార్పల: సకాలంలో వర్షాలు రాక నష్టాలు చవి చూస్తున్న రైతులకు అనప సాగుతో కాస్త ఉపశమనం లభిస్తోంది. మండలంలోని నార్పల, కురగానిపల్లి, బొందలవాడ, దిగుమర్రి, కేశేపల్లి, వెంకటంపల్లి, గడ్డంనాగేపల్లి, రంగాపురం, పప్పూరు, బండ్లపల్లి తదితర గ్రామాల్లో 150 ఎకరాలకు పైగా అనప పంట సాగుచేశారు. అనప పంటకు విత్తనాలు, ఎరువులు కలిసి ఎకరాకు 16 వేలు రూపాయలు పెట్టుబడి వస్తోందని రైతులు తెలిపారు. తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ ఆదాయం లభిస్తోందని అన్నారు. ప్రస్తుతం అనప టన్ను రూ.23 వేలు పలుకుతోందన్నారు. ప్రస్తుతం అనపకాయలు అనంతపురం, బెంగుళూరు, చెన్నై తదితర మార్కెట్‌లకు తరలిస్తున్నారన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధిస్తున్నామని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



రైతు సాగుచేసిన అనప పంట

వేరుశనగ సాగుతో నష్టపోయాం - చిలమకూరి దేవా



వేరుశనగ పంట సాగు చేసి తీవ్రంగా నష్టపోయాం. వర్షాలు రాక అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో అనప పంట సాగు చేసి కొద్దిమేర అప్పులను తీర్చాం. అతి తక్కువ పెట్టుబడితోనే లాభాలు ఆర్జించాం.

దళారీలతో మోసపోతున్నాం - చిన్న కుళ్లాయప్ప



అనప కొనుగోలుచేయడానికి వచ్చిన దళారీలు మార్కెట్‌లో మంచి రేటు ఉన్నా కూడా టన్నుమీద రూ.3 వేలు తక్కువ చెప్పి మోసం చేస్తున్నారు. ఇతర మార్కెట్లకు తరలించలేక వారికే తక్కువ ధరలకు అమ్మాల్సి వస్తోంది. అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలి

పుట్లూరు : రేషన్‌షాపు డీలర్లు నిత్యావసరాలు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ పుల్లన్న సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసీల్దార్ స్టోర్‌డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రతినెలా రేషన్‌ను సక్రమంగా పంపిణీచేయకపోతే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ అధికారి నాగేంద్ర పాల్గొన్నారు.

రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి

గార్లదిన్నె: రైతుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు సేవలో రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గోపాల్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని యర్రగుంట్ల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ భూముల వివరాలు ఆన్‌లైన్‌లో లేకపోవడంతో రైతుల భూముల వివరాలను నమోదు చేసుకునేందుకు కార్యాలయం చుట్టూ తిరగనవసరం లేదన్నారు. రైతుల నుంచి ఐదు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ కిరణ్మయి, వీఆర్‌ఓ రామకృష్ణ, సర్వేయర్ పాల్గొన్నారు.

ఆకులేడు (శింగనమల)లో : గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు ఉంటే గ్రామసభలో పరిష్కరించుకోవాలని తహసీల్దార్ నాగేంద్ర కోరారు. గురువారం మండలంలోని ఆకులేడు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలో గురువారం నిర్వహించిన రైతు సదస్సులో మూడు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. మల్లాగుండ్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అడంగళ్ మార్పు కోసం అర్జీలు అందాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ చిరంజీవి, కార్యదర్శులు అంకన్న పాల్గొన్నారు.

నార్పలలో : రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బొందలవాడ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో భూపంపకాలు, కొలతలు, పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పొప్పులపై 28 అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జున, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

అతివేగం అనర్థదాయకం : ఎస్ఐ

బుక్కరాయసముద్రం : అతివేగం అనర్థదాయకమని ఎస్ఐ సుధాకర్ యాదవ్ యువతకు సూచించారు. గురువారం మండల పరిధిలోని రోటరీపురం గ్రామం వద్దనున్న ఎస్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువ శాతం 30 సంవత్సరాల లోపు వారే మృత్యువాత పడుతున్నారన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పలు వీడియోల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సీఈఓ జగన్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ : అనంతపురం-తాడిపత్రి రహదారిలో గురువారం ఎస్ఐ సుధాకర్ యాదవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాల తనిఖీల్లో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నవారికి జరిమానా విధించారు. 6 ఆటోలు సీజ్ సేచినట్లుతెలిపారు. అనంతరం వాహనదారులను స్టేషన్‌కు పిలిపించి రోడ్డు ప్రమాదాపై కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్, వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ, వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న దృశ్యం

విద్యార్థి దశనుంచే సామాజిక దృక్పథం అవసరం



మొక్కకు నీరుపోస్తున్న ఎస్ఐ

తరిమెల (శింగనమల) : విద్యార్థి దశనుంచే సమాజిక దృక్పథం అలవర్చుకోవాలని ఎస్ఐ హమీద్‌ఖాన్ సూచించారు. గురువారం తరిమెల జిల్లాపరిషత్‌లో 450 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హెచ్ఎం శేషప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉద్యోగాలు

హంపాపురం(రాప్తాడు): ఉద్యోగమేళాలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్లేస్‌మెంట్ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. గురు వారం హంపాపురం సమీపాన ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో బైనరీ టైటాన్స్ మైక్రోసాఫ్ట్ కంపెనీ ప్రతినిధులు బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థినులకు జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ అధికారి మాట్లాడుతూ మొదటి రోజు 180 మంది విద్యార్థులకు రాత పరీక్ష నిర్వహించామన్నారు. ఎంపికైన విద్యార్థులకు గ్రూప్ డిస్కర్షన్, ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హులైన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో పిన్సిపాల్ సూర్యశేఖర్‌రెడ్డి, హెచ్‌ఆర్‌లు అరుణ్, నరహరి, అనిత, సీఈఓ అశ్విని, వేణుగోపాల్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గాలి మిషన్ పేలి ఒకరికి గాయాలు

అనంతపురం సప్తగిరి సర్కిల్: అనంతపురం రూ రల్ మండ లం పాపంపేట సమీ పంలో గురువా రం తెల్లవారుజామున గాలిమి ష న్ పేలింది. ఈ ప్రమాదంలో శ్రీని వాసులు గాయప డ్డాడు. వికలాం గుడు మల్లికార్జున గత కొన్నేళ్లుగా సైకిల్ షాపు నిర్వహిస్తున్నాడు. తండ్రి శ్రీనివాసులు షాపును తీసి గాలిమిషన్ ఆన్ చేశాడు. కొద్దిసేపటికి దాన్ని ఆప్ చేయడానికి వెళ్లగా ఉన్న ఫళంగా మిషన్ పేలిపోయింది. ప్రమాదంలో షాపు ధ్వంసం కాగా శ్రీనివాసులుకు కాలువిరిగింది. దాదాపు రూ.లక్ష వరకూ ఆస్తినష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
4
తాడిపత్రి
శుక్రవారం 18, ఆగస్టు 2017
● తాడిపత్రి ● తాడిపత్రి రూరల్ ● యాడికి ● పెద్దపప్పూరు ● పెద్దవడుగూరు

రైతుసేవలో రెవెన్యూశాఖ

తాడిపత్రిరూరల్ : మండలంలోని బోడాయిపల్లి, వెలమకూరు, ఆలూరు గ్రామాల్లో తహసీల్దార్ యల్లమ్మ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతుల వద్ద నుంచి బోడాయిపల్లిలో 5అర్జీలు, వెలమకూరులో 6అర్జీలు, ఆలూరులో 5అర్జీలు 16అర్జీలు రాగా వాటిని అక్కడే పరిష్కరించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.



రైతుల అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్




కంకర తేలిన పిన్నేపల్లి రహదారి, గుంతలు పడ్డ రోడ్డు

గ్రామీణ రహదారులు అధ్వానం

● ఇబ్బందులు పడుతున్న ప్రజలు ● వర్షాకాలంలో తరచూ ప్రమాదాలు ● పట్టించుకోని పంచాయతీ అధికారులు

యాడికి : మండలంలోని పలు రహదారులు గుంతలు ఏర్పడి అధ్వానంగా మారాయి. దీనివల్ల వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని పిన్నేపల్లి, చందన, లక్షుంపల్లి, గుడిపాడు, వేములపాడు, నగరూరు తదితర గ్రామాల రోడ్లు కంకర పైకి తేలాయి. దీనివల్ల వాహనదారులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. పల్లెటూళ్లు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పాలకులు ప్రసంగాలు చేస్తున్నారే తప్ప రహదారులను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్థులు ఏ చిన్న అవసరమొచ్చినా మండల కేంద్రానికి రావాల్సి ఉంటుంది. ఈ రహదారుల వెంట ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నామని వాపోతున్నారు. గ్రామాల రహదారులే కాకుండా జాతీయ రహదారులు కూడా గుంతలమయంగా మారాయి. రాయలచెరువు నుంచి వీ పెండేకల్లు గ్రామం వరకు రోడ్డుపై ఎక్కువగా గుంతలు పడ్డాయి. వర్షాకాలం కావడంతో వర్షం వచ్చినపుడు గుంతల్లో నీళ్లు నిలబడి, రాత్రిపూట ఎదురుగా వస్తున్న వాహనాలు వెలుతురులో గుంతలు గమనించక అనేకమంది ద్విచక్రవాహనదారులు కింద పడి గాయపడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అనవసరమన చోట్ల కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్డు వేస్తున్నారని, గ్రామీణ రహదారులకు మాత్రం లక్షలు ఖర్చు చేసి వేయలేకపోతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గుంతలమయమైన గ్రామీణ రహదారుల్లో రోడ్లు వేయించి ప్రజల ఇబ్బందులను తీర్చాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు గుంతలమయమైంది
- బలరామిరెడ్డి, పిన్నేపల్లి

యాడికి నుంచి పిన్నేపల్లికి వెళ్లే రోడ్డు గుంతలమయమైంది. కంకర పైకి తేలింది. దీనివల్ల అనేకసార్లు వాహనదారులు కిందపడి గాయపడ్డారు. గతంలో రోడ్డు వేసినవారు నాసిరకంగా వేయడం వల్లే దెబ్బతిన్నాయి. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదు. మళ్లీ రోడ్డు వేసి ఇబ్బందులు తీర్చాలి.

ప్రయాణం చేయలేకున్నాం
- వెంకటరామిరెడ్డి, పిన్నేపల్లి

గుంతలు పడిన రోడ్లలో ప్రయాణం చేయలేకపోతున్నాం. ఇప్పుడు వర్షాకాలం కావడంతో గుంతల్లో నీరు చేరి మరీ ఇబ్బందిగా ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులకు రహదారులు మరమ్మతులు చేపట్టాలని విన్నవించినా స్పందించడం లేదు. మండల కేంద్రానికి వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నాం.

ప్రతిపాదనలు పంపాం
- ఏఈ యల్లమనాయుడు

చందన, పిన్నేపల్లి, గుడిపాడు గ్రామాల రహదారులు అధ్వానంగా ఉన్నాయని, నూతనంగా రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు పంపాం. నిధుల లేమి కారణంగా ఇంకా మంజూరు కాలేదు. నిధులు రాగానే మరమ్మతులు చేపడతాం.

సీజనల్ వ్యాధులపై అవగాహన



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

పెద్దపప్పూరు : మండలంలోని తబ్జుల గ్రామంలో గురువారం వైద్యాధికారి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో గ్రామస్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆయన ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులపై వివరించారు. వర్షాలు వస్తుండడంతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ లాంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వీటిపట్ల జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. ఇంటి ముందు నీటికుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే సాయంత్రం 6 దాటిన తర్వాత దోమలమందు ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆదినారాయణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

రక్షణలేని బోరు బావులను పూడ్చివేయండి

పెద్దవడుగూరు : మండల పరిధిలోని గ్రామాల్లో నిరుపయోగంగా ఉండి రక్షణలేని బోరుబావులను పూడ్చివేయాలని డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులకు సూచించారు. రెండురోజుల్లో వాటిని గుర్తించి తనకు నివేదికలు ఇవ్వాలన్నారు. వీటిని పూడ్చివేయడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ


యాడికి : మండలంలోని బోయరెడ్డిపల్లి, నిట్టూరు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పెన్నాసిమెంట్ యాజమాన్యం వారు విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు పుస్తకాలను పంపిణీ చేసినట్లు పెన్నాసిమెంట్స్ యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు శివారెడ్డి, లక్ష్మినారాయణ, సీతారామాంజినేయులు, ఫరిదా, భారతీదేవి పాల్గొన్నారు.



నోటు పుస్తకాలు అందజేస్తున్న పెన్నా సిమెంట్ ఉద్యోగులు

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

తాడిపత్రిటౌన్ : స్థానిక శివాలయం రోడ్డులో ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అభిషేకం, అర్చన, మహామంగళహారతి తదితర ప్రత్యేకపూజలు నిర్వహించారు. భక్తాదులు పెద్దఎత్తున హాజరై టెంకాయలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే చింతల వెంకటరమణస్వామి దేవాలయం సమీపంలో ఉన్న సత్యసాయి మందిరంలో బాబా వారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.




ప్రత్యేక అలంకరణలో షిర్డిసాయి, సత్యసాయిబాబాలు

లోకల్ గైడ్
localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-40, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడు కాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : డీజే (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : జయ జానకి నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: లై (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: గౌతమ్ నందా (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం
(సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.140, స్కిన్‌లెస్ చికెన్ : 160, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 345 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ప్రజలకు అందుబాటులో ఉండరు.

జిల్లా క్రికెట్ జట్టుకు ముగ్గురి ఎంపిక



జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

తాడిపత్రిటౌన్ : జిల్లా క్రికెట్ జట్టుకు స్థానిక ఆర్డీటీ క్యాంపునకు చెందిన మహీంద్రారెడ్డి, వినయ్‌కుమార్, లక్ష్మణ్‌కుమార్ ఎంపికయ్యారని కోచ్ సాదిక్‌వలి తెలిపారు. 19వ తేదీ నుంచి నరసారావుపేటలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-16 క్రికెట్ పోటీల్లో వీరు పా ల్గొంటారన్నారు. వీరి ఎంపిక పట్ల ఆర్డీటీ ఏటీఎల్ రఘురాం, సెక్రెటరీ షాబుద్దీన్ హర్షం వ్యక్తంచేశారు.

ఎస్ఐ ఆంజనేయులుకు సన్మానం



ఎస్ఐను సన్మానిస్తున్న వివిధ పార్టీ నాయకులు

తాడిపత్రిటౌన్ : ప్రతిభా అవార్డు అందుకున్న పట్టణ ఎస్ఐ ఆంజనేయులుకు గురువారం బీజేపీ, సీపీఐ, ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించారు. వారు మాట్లాడుతూ జూదం, మట్కా, దొంగతనాలపై ఆయన చేసిన కృషికి ఫలితంగా తగిన గుర్తింపు లభించిందన్నారు. ఎస్ఐకు ఉత్తమ ప్రతిభా అవార్డు లభించడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆంజనేయులు, రజాక్, చంద్ర, బాబు, సీపీఐ నాయకులు చిరంజీవి, గంగరాజు, రామ్మోహన్, ఎమ్మార్పీయస్ నాయకులు పెద్దిరాజు, గురుశంకర్, నారాయణ, శివ, శివుడు, అంకాలప్ప, నల్లమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీడీఎస్‌ల సమ్మె

తాడిపత్రిటౌన్ : తమ డిమాండ్లు పరిష్కరించాలని తపాలా జీడీఎస్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం రెండోరోజుకు చేరింది. మెయిన్ పోస్టాఫీసు ఎదుట ఉద్యోగులు బైఠాయించి నిరసన తెలిపారు. తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె ఆపమని తెలిపారు. సమ్మెలో రాజగోపాల్, పద్మనాభరెడ్డి, సునిత, సలాంబి, గీత, పుష్పలత, ఓబులేసు, జయరాం, కేశవరావు, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

యాడికిలో : జీడీఎస్ ఉద్యోగులు పలు డిమాండ్లపై చేస్తున్న సమ్మె రెండో రోజూ కొనసాగింది. గురువారం వారు పోస్టాఫీసుకు తాళాలు వేసి విధులు బహిష్కరించారు. కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కుల్లాయప్ప, రాజు, రమణ, ఏసు, శివకుమార్ పాల్గొన్నారు.

15 మంది బైండోవర్

పెద్దవడుగూరు : మండలంలోని అప్పేచర్ల గ్రామానికి చెందిన 15 మందిని అదుపులోకి తీసుకొని డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మి ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనల దృష్ట్యా ముందస్తు చర్యగా వీరిని బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. రూ.లక్ష సొంతపూచీకత్తుపై విడుదల చేశామని తెలిపారు.

తెలంగాణకు తరలుతున్న గొర్రెలు



తరలించడానికి సిద్ధంగా ఉన్న గొర్రెలు

యల్లనూరు : తెలంగాణ ప్రభుత్వం కురువ, గొల్ల సామాజికవర్గానికి గొర్రెల పెంపకానికి ప్రత్యేకయూనిట్లు మంజూరు చేస్తుండటంతో మండలంలోని గొర్రెల కాపర్లు ఆ ప్రాంతానికి గొర్రెలను తరలిస్తున్నారు. ప్రతి కుటుంబానికి 20గొర్రెలతో పాటు ఒక పొట్టేలును యూనిట్‌గా అందిస్తున్నారు. దీంతో నాలుగైదు రోజుల నుంచి తెలంగాణ ప్రాంతానికి చెందినవారు మండలంలో గొర్రెల మంద వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఒక యూనిట్ రూ.లక్ష నుంచి రూ.1.2లక్షల వరకు కొనుగోలు చేసి వాటికి అక్కడి అధికారుల చేత ట్యాగ్‌లు వేయిస్తున్నారు. కొనుగోలు చేసిన గొర్రెలను లారీల ద్వారా తరలించుకుపోతున్నారు. యల్లనూరు, కూచివారిపల్లి, గడ్డంవారిపల్లి, బుక్కాపురం, వెనకయ్యకాలువ ప్రాంతాల నుంచి ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. వర్షాలు తక్కువ పడడంతో గొర్రెలకు మేత ఉండదనే ఉద్దేశంతో గొర్రెల కాపర్లు వీటిని అమ్మేస్తున్నారు. 500కు పైగా ఉన్న గొర్రెల మందల్లో వంద నుంచి 200 ఉంచుకొని మిగతా వాటిని అమ్మివేస్తున్నారు. గతంలో గొర్రెల అమ్మకం చేయాలంటే వ్యాపారులకు నెలనుంచి రెండు నెలల వరకు అప్పు ఇవ్వవలసిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం కొనుగోలు చేసిన వెంటనే వారి బ్యాంకు ఖాతాలకు గొర్రెలను తీసుకెళ్లడానికి ముందే డబ్బు జమ అవుతోంది. దీంతో చాలామంది గొర్రెల యజమానులు అమ్మేందుకు మొగ్గుచూపుతున్నారు.

వచ్చే నెలారంభంలోపు అన్న క్యాంటీన్ ప్రారంభించండి

- అధికారులను ఆదేశించిన కమిషనర్ మూర్తి

అనంతపురం కార్పొరేషన్ : వచ్చే నెలారంభంలోపు నగరంలో అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ మూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఎస్ఈ ఇషాక్, ఇతర అధికారులతో కలసి నగరంలో క్యాంటీన్ ఏర్పాటుకు అనువైన స్థలం కోసం పలు ప్రాంతాలను పరిశీలించారు. బళ్లారి బైపాస్ వద్ద జాతీయ రహదారి కింది ప్రాంత ం, మార్కెట్ యార్డ్, కస్తూర్బాగాంధీ స్కూల్, వాల్మీకి స్కూల్, రైల్వే స్టేషన్, క్రిసెంట్ స్కూల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మూర్తి మాట్లాడుతూ...12/14 అడుగుల విస్తీర్ణంలో స్టాల్ ఏర్పాటుకు తగిన ప్లాన్స్ ఇవ్వాలని ఎస్ఈని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్న క్యాంటీన్ ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన సూచించారు. ఇందులో జాప్యం కూడదని, క్యాంటీన్ త్వరగా ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైల్వే స్టేషన్ వద్ద మాదవీ హాస్పెటల్ ముందు కాలువ నిండి రోడ్డుపై మురుగు వస్తుండటంతో ఆయన స్పందించారు. వెంటనే మురుగు తొలగించి, ప్రవాహం ముందుకు సాగేలా చూడాలని ఆయన శానిటేషన్ అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత 31వ డివిజన్‌లోని పలు సమస్యలను కార్పొరేటర్ బల్లా పల్లవి కమిషనర్ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో టీపీఎస్ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







ఆటో డ్రైవర్లకు సూచనలిస్తున్న ఎస్ఐ, వాహన రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం, పెద్దవడుగూరులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రమణారెడ్డి

ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని పుట్లూరు రోడ్డు, అశోక్‌పిల్లర్, నందలపాడు తదితర చోట్ల గురువారం ఎస్ఐ శివప్ప వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్లు నడిపేవారు తప్పనిసరిగా సీటుబెల్టు పెట్టుకోవాలన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు పరిమిత వేగంతో నడపాలని, ట్రాక్టర్లకు ముందు వెనుక భాగాన రేడియం అతికించుకోవాలని తెలిపారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను, స్కూల్‌పిల్లలను ఎక్కించుకోరాదన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్సులు, రికార్డులు తప్పనిసరిగా కలిగిఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గురువారం సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ ఆంజనేయులు రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. శ్రీనివాసపురం, నందలపాడుకు చెందిన పలువురితో వారు మాట్లాడుతూ ఘర్షణలకు పాల్పడినా, సమస్యలు సృష్టించినా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యలుంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయాలేగానీ, గొడవలకు దిగకూడదని సూచించారు.

యాడికిలో : మండలంలోని రాయలచెరువు గ్రామం వద్ద గురువారం ఎస్ఐ కత్తిశ్రీనివాసులు వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్లు ధరించని ద్విచక్రవాహనదారులకు, రికార్డులు సక్రమంగా లేని లారీ డ్రైవర్లకు దాదాపు రూ.5వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐతో పాటు సిబ్బంది రామయ్య, రామాంజనేయులు, బాషా పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో : ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ రమణారెడ్డి విద్యార్థులకు సూచించారు. మండలంలోని గేట్స్, ఎస్‌జేజీ ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు గురువారం ఎస్ఐ రమణారెడ్డి ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించారు. వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడరాదన్నారు. ద్విచక్రవాహనం కలిగిన విద్యార్థి హెల్మెట్ ఉంటేనే పాఠశాలలోకి అనుమతించేలా ఆయా పాఠశాలల యాజమాన్యాలకు సూచించామన్నారు. రోడ్డ పక్కనే కళాశాలలు ఉన్నందువల్ల రోడ్డు దాటే క్రమంలో వాహనాలు వస్తున్నాయో లేదో చూసిన తర్వాత దాటాలన్నారు. రహదారి మధ్యలో ఉన్న ఇనుప దిమ్మెలపై కొందరు విద్యార్థులు తరచూ కూర్చుంటున్నారని, అలా చేయకూడదన్నారు.

20న తాడిపత్రిలో అన్నమయ్య గీతాలాపన

తాడిపత్రిటౌన్ : స్థానిక షిరిడి సాయిబాబా మందిరంలో 20వ తేదీన సాయంత్రం 501మంది గాయకులతో అన్నమయ్య పంచశత గీత గళార్చన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గంగాధర్, మహేష్‌స్వామి, చెన్నప్ప, ప్రసాద్ తెలిపారు. గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్నేహభారతి సంగీత శిక్షణాలయం, అన్నమయ్య సంకీర్తన సేవాసమితి పంచమ వార్షికోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమానికి కళాతపస్వి, సినీ దర్శకుడు కే విశ్వనాథ్ హాజరవుతారని తెలిపారు. అంతకంటే ముందు ఉదయం మెయిన్ బజార్‌లోని ఓగేటి రంగన్న ఫంక్షన్ హాల్‌లో కే విశ్వనాథ్‌తో ముఖాముఖి కార్యక్రమం ఉంటుందన్నారు. ఔత్సాహికులు కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకులు

మట్కా బీటరు అరెస్ట్

యాడికి: మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి కాలనీకి చెందిన శివ అనే మట్కా బీటర్‌ను గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఆంజనేయస్వామి కాలనీలో మట్కా రాస్తున్నారన్న సమాచారం రావడంతో పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించి బీటర్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి మట్కా చీటీలను, రూ.5150 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధుల కష్టసుఖాలు తెలుసుకున్న జడ్జి

తాడిపత్రిరూరల్ : మండలంలోని అక్కన్నపల్లి రూరల్ వృద్ధాశ్రమం, కడప రోడ్డులోని వాసవీ వృద్ధాశ్రమాల్లో గురువారం జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్ప ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. అక్కడి వృద్ధుల స్థితిగతులు, కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. వారికి కల్పిస్తున్న ఏర్పాట్లు, భోజన వసతి, నిర్వహణ గురించి ఆశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు ఏ లోటూ రాకుండా చూసుకోవాలని సూచించారు. మీ బిడ్డల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే తమ దృష్టికి తేవాలని సూచించారు. తమకు పింఛన్లు రావడంలేదని చెప్పడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని జడ్జి హామీఇచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభుకుమార్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, విష్ణు, శేషారెడ్డి, క్రిష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి బుజ్జప్ప

సినిమాగ్రెడ్

ఉరవకొండ

మల్లేశ్వరి	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
బాలాజీ	: నేనే రాజు నేనే మంత్రి

మురుగు కాలువల్లో స్ప్రేయింగ్

వజ్రకరూరు: మండల కేంద్రంలోని 7వ వార్డులో ఆరోగ్య కార్యకర్త సుకన్య, పంచాయతీ కార్యదర్శి శ్యామల ఆధ్వర్యంలో మురుగు కాలువల్లో స్ప్రేయింగ్ చేయించారు. పారిశుధ్య పనులు చేపట్టి మురుగు కాలువల్లోని చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచు హేమలత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాగింగ్‌ను తరిమికొట్టండి



సదస్సులో మాట్లాడుతున్న ఎంఈఓ

వజ్రకరూరు: సమాజంలో ర్యాగింగ్ బూతాన్ని తరిమికొట్టాలని వెనుకబడిన విద్యార్థుల సంఘం జిల్లా కార్యదర్శి మోహన్ నాయక్ గురువారం పేర్కొన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఏఎస్ఐ కుళ్లాయిస్వామి, ఎంఈఓ ఎర్రిస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ మాయలో పడి భవిషత్తును నాశనం చేసుకోవద్దన్నా రు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, ఉపాధ్యాయులు, పోలీసులు రఘు, షఫి పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న ఎమ్మార్ వాక్సినేషన్

కూడేరు: మండలంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ అందించారు. దాదాపు 20 రోజులుపాటూ సాగిన ఈ కార్యక్రమం మండలంలో 90 శాతం పూర్తైందని డాక్టర్ తిప్పయ్య తెలిపారు. గురువారం మండలంలోని పి నాగిరెడ్డిపల్లి, కళగళ్ళ, మరుట్ల 1,2,3 కాలనీలు, ఇప్పేరు, గొట్టుకూరు, అరవకూరు గ్రామాల్లో చిన్నారులకు వాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పయ్య మాట్లాడుతూ మండలంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలు 7,500 మంది ఉన్నారని ఇందులో 6,840 మందికి వ్యాక్సిన్ వేసినట్లు చెప్పారు. మిగిలిన వారికి సెప్టెంబర్ నెలలో వ్యాక్సిన్ అందిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు నాగేంద్ర ప్రసాద్, సరోజమ్మ, శాంతకుమారి, ఏఎన్ఎంలు సువర్ణ, అనుమక్క, పద్మావతి, తిరుమలేశ్వరి, నాగేంద్రమ్మ, కవిత, కరుణమ్మ, సులోచన, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండలంలోని ఛాయపురం, గూళ్యపాళ్యం, కమలపా డు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆరోగ్య సిబ్బంది గురువారం ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ శ్రీరాము లు, వెంకటేశులు, హెల్త్‌ఎడ్యుకేటర్‌చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు సువర్ణమ్మ, రామయ్య, యోగానంద, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని ఉండబండ గ్రామంలో కొట్టాలపల్లి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ నాగశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించడం వల్ల మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నివారించవచ్చునన్నారు. అనంతరం 200 మంది విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

లాభాల టమోట

టమోటా సాగుతో అధిక ఆదాయం

కూరగాయల సాగుతో లాభాలు ఆర్జిస్తున్న రైతులు



విరగ్గాసిన టమోటా

ఉరవకొండ: మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన రైతులు టమోటా, కాకర, బెండకాయ తదితర కూరగాయల పంటలు సాగు చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. మండలంలోని మోపిడి, చిన్న ముష్టూరు, కోనాపురం, షేక్షానుపల్లి గ్రామాల్లో 50 ఎకరాల్లో టమోటాను సాగు చేస్తున్నారు. మంచి దిగుబడితో పాటు మార్కెట్‌లో ధర నిలకడగా ఉండటంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పంట సాగు చేసి రెండు నెలలవుతోందని రైతు రమణ తెలిపారు. రూ. 15 వేలు ఖర్చు చేసి 55 వేల మొ క్కలను తెప్పించి నాటామన్నారు. డ్రిప్ ద్వారా మందు పిచికారి కోసం రూ. 30 వేలు, కలుపు తీయడానికి కూలీలకు రూ. 10 వేలు మొ త్తంగా ఎకరాకు రూ. 80 వేల దాకా పె ట్టుబడి పెట్టామని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ మందులు పిచికారి చేస్తున్నామ న్నారు. ఇదే ధర మార్కెట్‌లో నిలకడగా ఉంటే మంచి లాభాలు వస్తాయని రైతు రమణ తెలిపారు. ప్రస్తుతం రోజుకు 50 బాక్సుల దాకా అనంతపురం మార్కెట్‌కు పంపుతున్నామని తెలిపారు. బాక్సు రూ.400 నుంచి రూ. 500 వరకు అమ్ముడవుతోందన్నారు. దిగుబడి ప్రారంభమై పది రోజులైందని, ఇంకా 20 రోజులపాటు దిగుబడి వచ్చే అవకాశముందన్నారు. మొత్తంగా ఎకరాకు రూ. 2 లక్షల దాకా ఆదాయం వచ్చే అవకాశముందని రైతు తెలిపాడు. కాకర పంట కూడా ఆశాజనకంగా ఉందని రైతు రమేశ్ తెలిపాడు.

స్థానికంగా మార్కెట్ సౌకర్యం లేక పోవడం వల్ల దూర ప్రాంతాలకు వెళ్లి అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. తనకున్న ఎకరా భూమిలోనే బోరుబావి కింద కాకర, బెండకాయ సాగు చేసినట్టు వివరించాడు.

రైతుసేవలో రెవెన్యూశాఖను సద్వినియోగం చేసుకోండి



పి నారాయణపురం గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు



శ్రీరంగాపురంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభ

కూడేరు: భూ సమస్యలున్న రైతులు రై తు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వసంతలత సూచించారు. గురువారం మండలంలోని పి నారాయణపురం గ్రామంలో రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వసంతలత మాట్లాడుతూ ప్రస్తుతం భూముల రికార్డులను కంప్యూటరీకరిస్తున్నామని రైతులు తమ పొలాలు ఆన్‌లైన్ లో లేకపోతే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. 1-బి, ఆడంగల్‌లో తమ భూములు సక్రమంగా ఉన్నాయోలేదో పరిశీలించుకోవాలని ఎలాంటి తప్పులైనా ఉంటే తమ దృష్టికి తీసువస్తే సవరణ చేస్తా మని ఆమె తెలిపారు. భూమి సమస్యలకు సంబంధించి పలువురు రైతులు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ మురళీధర్‌గౌడ్, ఆర్ఐలు మురళీధర్, అండ్లకూరప్ప, వీఆర్ఓ రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.

బెళుగుప్ప : భూ సమస్యలను క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించేందుకే ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీలార్ వెంకటాచలపతి తెలిపారు. మండలంలోని శ్రీరంగాపురంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ భూ సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామస్థుల నుంచి నాలుగు దరఖాస్తులు వచ్చాయన్నారు. ఆర్ఐ భాగ్యమ్మ, వీఆర్ఓ రమేష్‌బాబు, టీడీపీ నాయకులు తిప్పేస్వామి, వన్నూర్‌సాబ్, శివ పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సన్మానం

బెళుగుప్ప: మండలంలోని గంగవరం ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామస్థులు గురువారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు త మ ఊరి పిల్లల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. బదిలీ అయిన ఉ పాధ్యాయులు ఫాల్గుణప్రసాద్, స్వామిదాస్, లక్ష్మీనారాయణ, మంజునాథ, రవీంద్ర, ఉ మాశంకర్, తిమ్మరాజు, ఓబులేసులకు దు శ్శాలువాలు కప్పి, పూలమాలలు వేసి స న్మానించారు. గ్రామ సర్పంచ్ జయమ్మ, ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సిరాజుద్దీన్, ఉపాధ్యాయులు గ్రామస్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

విడపనకల్లు: మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలపై విడపనకల్లు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐలు ఎర్రిస్వామి, మహమ్మద్ రఫి రోడ్డు భద్రతా చర్యలు వివరించారు. హెడ్‌కానిస్టేబుల్ మోహన్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దగ్ధమైన దుకాణాలను పరిశీలించిన తహసీల్దార్

ఉరవకొండ: స్థానిక టవర్‌క్లాక్ వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన దుకాణా లను తహసీల్దారు అనిల్‌కుమార్ గురువా రం పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. దుకాణాల్లోని వస్తువులన్నీ కాలి బూడిదైపోయాయని రూ. 3 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు పెద్ద న్న, శ్రీనివాసులు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. తమకు ఆదుకోవాలని విన్నవించా రు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన వారి లో ఆర్ఐ నగేశ్‌బాబు, వీఆర్వో రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

షాదీఖానాకు స్థలాన్ని కేటాయించాలి

ఉరవకొండ: షాదీఖానాకు స్థలాన్ని కేటాయించాలని ముస్లిం మత పెద్ద ఖతీఫ్ సాబ్ కోరారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గురువారం సాయంత్రం తహసీల్దారు అనిల్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణ శివారులోని సర్వే నెంబరు 579లో 45 సెంట్ల భూమి ఉందని ఈ స్థలానికి ముస్లిం కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడానికి మంజూరు చేయాలన్నారు. కమ్యూనిటీ భవనానికి రూ. 50 లక్షలు మంజూరయ్యాయన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మహమ్మద్ రఫి, షేక్షావలి, నూర్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



ఎన్‌సీసీ విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

కూడేరు: మండలంలోని ఎన్‌సీసీ నగర్‌లో 6 ఆంధ్ర బాలికల బెటాలియన్ క్యాంప్‌లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కెప్టెన్ రమణానాయుడు విద్యా ర్థులకు పిలుపునిచ్చారు. గురువారం ఎన్‌సీసీ క్యాంప్‌లో నిర్వహించిన సమావేశంలో ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, డ్రిల్ తదితర వాటిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎన్‌సీసీ అధికారులు అభినందించారు.

రైతులకు జిప్సం పంపిణీ



జిప్సంను రైతులకు అందజేస్తున్న ఏఓ

వజ్రకరూరు: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గురువారం వ్యవసాయాధికారులు రైతులకు జిప్సంను పంపిణీ చేశారు. 30 టన్నులు జిప్సంను దిగుమతి చేసుకున్నామని ఏఓ మధుకర్ తెలిపారు. జిప్సం కావాల్సిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకానికి రెండు బ్యాగుల చొప్పున ఉచితంగా అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భరత్, ఎంపీటీసీ నాగన్న, రైతులు పాల్గొన్నారు.

ఆర్డీటీ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర కల్యాణమంటపంలో గురువారం ఆర్డీటీ ఆధ్వర్యంలో దంతవైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్య పరీక్షలు చేయించుకునేందుకు పెద్దఎత్తున వైద్య శిబిరానికి తరలిరాగా, స్పెయిన్‌కు చెందిన దంత వైద్య నిపుణులు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో ఆర్డీటీ సిబ్బందితో పాటు కేజీబీవీ ఎస్ఓ నాగరత్నాబాయి, ఆర్డీటీ సంఘాల సభ్యులు ముత్తు, నారాయణ పాల్గొన్నారు.